ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
15-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 136 పేజీలు: 12 వెల: 6.50

నేతలంతా ఓవైపు.. బైడెన్ మరో వైపు
మహారాష్ట్ర మిత్రుల మధ్య పెరుగుతున్న అంతరాలు
5లో



శుక్రవారం ఇటలీలోని అపులియాలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయిన ప్రధని మోడీ

## రక్షణలో మరింత పరస్పర సహకారం

### జి-7 దేశాల కూటమిలో దేశాధినేతలతో మోడీ భేటీ


### స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ఉన్నతస్థాయి బృందం

**బోర్గోఎగ్నాజియా(ఇటలీ), జూన్ 14:** జీ7 కూటమి దేశాల సదస్సుకు హాజరయిన ప్రధానిమోడీ పలువురు దేశాధినేతలతో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ >>2

# డిప్యూటీ పవన్, హోం అనిత

## రాష్ట్ర మంత్రుల శాఖలు ప్రకటించిన సిఎం చంద్రబాబు

పవన్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ
అనిత: హోంశాఖ, విపత్తుల నిర్వహణ
అచ్చెన్నాయుడు: వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పాడిపరిశ్రమ
ఆనం రామనారాయణ రెడ్డి: దేవాదాయశాఖ
పి.నారాయణ: మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి
పయ్యావుల: ఆర్థికం, శాసనసభా వ్యవహారాలు



సిఎం చంద్రబాబుతో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెబినెట్ మినిష్టర్లుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రిత్వశాఖలను కేటాయించారు.శుక్రవారం తీవ్ర కసరత్తు అనంతరం మంత్రిత్వశాఖలను ఆయన కేటాయించారు.తాను కాక 24మందితో కూడిన మంత్రి వర్గంలోని మంత్రులు ఎవ్వరెవ్వరు ఏ శాఖను చేపడతారో వెల్లడించారు.సీఎం చంద్రబాబు ప్రకటించిన జాబితాను అనుసరించి పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్. గ్రామీణాభివృద్ది శాఖలతో పాటు అటవీ,సైన్స్, అండ్ టెక్నాలాజీ శాఖలను కేటాయించారు.ఆయనకు ఉపముఖ్యమంత్రి హోదాను కల్పించారు.కీలకమైన జీఏడీ,లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్,శాఖలను సీఎం చంద్రబాబు నిర్వహిస్తారు.ఆర్థిక శాఖ,ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్స్, శాసనసభా వ్యవహారాలను పయ్యావుల కేశవ్‌కు కేటాయించారు.మానవ పనులు అభివృద్ది,ఐటి కమ్యూనికేషన్ల శాఖలను నారా లోకేష్‌కు కేటాయించారు. కింజరపు అచ్చెన్నాయుడికి వ్యవసాయం. సహకార శాఖ, మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ,డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలను కేటాయించారు. కొల్లు రవీంద్రకు గనులు, ఎక్సైజ్‌శాఖ, నాదెండ్ల మనోహర్‌కు పౌరసర ఫరాల శాఖ, పొంగూరు నారాయణకు మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, వంగలపూడి అనితకు హోం శాఖ,విపత్తుల నిర్వహణ.సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం,మెడికల్ ఎడ్యుకేషన్, నిమ్మల రామానాయుడికి జలవనరులు అభివృద్ధిశాఖ, ఎన్ఎండీ ఫరూక్‌కు న్యాయ, మైనార్టీసంక్షేమం, దేవాదాయ >>2



వంగలపూడి అనిత



పయ్యావుల కేశవ్



ఆనం రామనారాయణరెడ్డి



పొంగునూరు నారాయణ

# అన్ని పెన్షన్ల పెంపు

## జారీ అయిన ఉత్తర్వులు, ఎన్టీఆర్ భరోసాగా పేర్లు మార్పు

**విజయవాడ,జూన్14.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పింఛన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పథకం పేరును ఎన్టీఆర్ భరోసాగా మార్పు చేసింది.వైఎస్సార్ పేరును తొలిగించింది.గురువారం సీఎంగా నారా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే దీనికి సంబంధించిన ఫైల్‌పై మూడో సంతకం చేసారు.ఆ వెంటనే నేడు పింఛను సంబంధించిన ఉత్తర్వులు సర్క్యులేషన్‌లోకి వచ్చాయి.ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్ ఒకేసారి రూ.4వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పింఛను పథకానికి పెట్టిన 'ఎన్టీఆర్ భరోసా" పేరునే ఇప్పుడు కుడా కొనసాగించనున్నారు. వృద్దులు,వితంతువు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులు,మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు,హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు.వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు.జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు.

దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు.పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన వారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, దయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్టు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం చంద్రబాబు పెన్షన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి 4వేలకు పెంచుతామని వాగ్దానం చేసారు.అది కుడా పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఏప్రిల్ నుంచి వర్తింప చేస్తామన్నారు.

సామాజిక పెన్షన్లను ఇంటివద్దకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నూతన ప్రభుత్వం యధావిధిగా అమ లు చేసే అవకాశం ఎక్కువగా ఉంది.అయితే వీటి పేర్లలో మార్పు ఉండవచ్చును.

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లు, సరఫరాదారులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఆడబిడ్డల భద్రతకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ విషయంలో మహిళా సంఘాల సూచనలు కుడా తీసుకుంటామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యం చేయాలంటేనే భయపడేలా చర్యలుంటాయనాన్నరు. పోలీసు అధికారులపై కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు.తప్పు చేసిన వారిని గాడిలో పెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు.పోలీసులు ప్రజల కోసం చట్ట ప్రకారమే పనిచేయాలని సూచించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వేతనాలు,బకాయిల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ పోలీసుల సమస్యలన్నింటి పరిష్కరిస్తామన్నారు.శాంతిభద్రతల అంశంలో ఇబ్బందులు కలిగించే అరాచకశక్తులను వదిలిపెట్టేది లేదన్నారు.సీఎం చంద్రబాబు అన్నట్లుగానే బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు,అన్నా క్యాంటీన్లు పునరుద్దరణ,పెన్షనులు,సిల్క్ సర్వీసుల బిల్లులపై సంతకం చేసారన్నారు.గత ప్రభుత్వం మహిళలపై అరాచకంగా దాడులు జరిగాయన్నారు.తమ ప్రభుత్వ హాయంలో అటువంటి ఉండవన్నారు. ఏ రాజకీయ పార్టీ నేతలైన హద్దులు మీరి మాట్లాడటం సరికా దన్నారు. హోంమంత్రిత్వ శాఖకు మంచి గుర్తింపును ఇస్తానన్నారు. తనకు ఈ మంత్రి పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# టిటిడి ఇఒగా శ్యామలరావు నియామకం



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) కార్యని ర్వహణాధికారిగా(ఈవో)గా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావు నియమితులయ్యారు. ఇటీవల వరకు ఈవోగా ఉన్న ధర్మారెడ్డి పలు అవకతవ కలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆయన తిరుమల శ్రీవారి దర్శనం నుంచి అనేక అంశాల్లో తీసుకుని వచ్చిన మార్పులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయనే ఆరోపణలున్నాయి, తిరుమల ఆదాయం నుంచి తిరుపతి >>2



### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,జూన్14,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యముంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. ప్రస్తుత రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కిన నేపధ్యంలో గాజువాక నియోజకవర్గ నివాసితుడైన, బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును తేదేపాఅధినేత నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర చీఫ్‌గా నియమించారు. 2014 ఎన్నికలలో గాజువాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావు, 2019ఎన్నికలలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన,బిజేపి,తేదేపా కూటమి గాజువాక అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందారు. గాజువాక వైసీపి అభ్యర్థి, రాష్ట్ర ఐటీ,భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై సుమారు 95వేల235 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలు పొందిన ఎమ్మెల్యేగా పల్లా చరిత్ర సృష్టించారు. గాజువాక ఎమ్మెల్యేగా అనేక >>2

## ఘోర ప్రమాదం

### కృత్తివెన్నులో లారీ, కంటైనర్లు ఢీ

# ఆరుగురు దుర్మరణం



రోడ్డు ప్రమాద దృశ్యం

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు.శుక్రవారం తెల్లవారు జామున ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటన పట్ల ఎపీ సీఎం చంద్రబాబునాయుడు తీవ్రవిచారాన్ని వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలకు సహాయక చర్యలకు ఆదేశించారు.ఘటన పట్ల దిగ్భ్రాంతికి గురైన మంత్రి కొల్లు రవీంద్ర మృతుల కుటాంబాలొక్కింటి రూ.అయిద లక్షల నష్టపరిహారం ప్రకటించారు.నేటి ఉదయపు జాములో సుమారు అయిదుగంటల ప్రాంతంలో కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ,కంటైనర్లు ఢీకొన్నాయి.జిల్లాలోరి బంటుమిల్లి వైపు నుంచి, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవచం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు.మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లుతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనా స్థలంలోనే ఐదుగురు చనిపోయారు.ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రపూడి గ్రామానికి చెందిన గండి దర్మవరపు ప్రసాద్(27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34),కాట్రేనికోనకు చెందిన చింతా లోపరాజు (32), మాగపు సోమ రాజు(30),ఎస్,యనాంకు చెందిన రేవు నాగ భూషణం(26),తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవరు అయ్యప్పన్(42)గా >>2

## ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త :** దేశ ఆర్ధికరాజధాని ముంబాయి నుండి రాష్ట్రరాజధాని అమరావతికి విమానసర్వీసు శనివారం నుండి ప్రారంభం కానుంది. గన్నవరం -ముంబాయి మధ్య ఎయిరిండియా 180 సీట్ల సామర్థ్యం కల విమానసర్వీసును నడపేందుకు సిద్దం >>2




15-6pg2exHMNWJQE.qxd:15-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:45 AM Page 1





ఉత్తర సిక్కిం ప్రాంతంలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో బురదలో కూరుకుపోయిన వాహనాలు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

>> సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, అనేక దీర్ఘకాలకి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి గాజువాక ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ కమిటీ చేసిన ఉద్యమానికి సంఘీభావం తెలిపుతూ వారం రోజులుపాటు నిరాహారదీక్షను చేపట్టి ఉక్కు కార్మికులు, నిర్వాసితులకు ఒక భరోసాని కల్పించారు. దీంతో సరైన నాయకుడు పల్లా అంటూ పల్లాపై నమ్మకాన్ని ప్రదర్శించి, ఎన్నికలలో భారీ మెజార్టీని అందించారు. విశాఖలో పార్టీ కష్టకాలంలో అండగా ఉండడంతో ఆయనకు ఈ విజయందక్కిందని పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పల్లాను ఆర్థికంగా, ఆస్తిపాస్తులపై ఇబ్బందులకు గురి చేయడంతోపాటు, గాజువాక ప్రధాన కూడలి వద్ద నిర్మిస్తున్న భవనాన్ని అధికార మదంతో, రాజకీయ కక్షతో నేలమట్టం చేసిన, ఎటువంటి జంకుబెంకు లేకుండా పార్టీకే కట్టుబడి ఉన్నారు. ఒక దశలో విశాఖ మేయర్ పదవిని ఎరచూపి పల్లాను లోబర్చు కోవాలనే వైకాపా ప్రభుత్వ ఎత్తుగడకు పల్లా బ్రేకులు వేయడంతోపాటు నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో నడవడంతో పార్టీలో మరింత మంచి గుర్తింపు తెచ్చుకు న్నారు. అంతేకాకుండా గతంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పల్లాకు అత్యున్నతమైన స్థానం కల్పిస్తామని పల్లాకు మాట ఇవ్వడం, అదే మాటగా ఆయనకు ఈ పదవి రావటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. బిసివర్గం యాదవ కులానికి చెందిన పల్లా ఎన్నిక పట్ల రాష్ట్రంలోని యాదవ సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తుంది. కాగా తేదేపా రాష్ట్ర అధ్యక్షుడుగా పల్లాకు కీలక పదవి వరించడంతో సి.యం చంద్రబాబు, నారా లోకేష్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులకు కృతజ్ఞతలను చెబుతూ పల్లా శ్రీనివాసరావు ట్వీట్ చేసారు.

## టిటిడి ఇఒగా శ్యామలరావు నియామకం

>> నగర పాలక సంస్థకు నిధులను కేటాయించారనే అభియోగాలు ఎదుర్కొన్నారు. చివరి న్యాయస్థానం జోక్యంతో ఆయన నిర్ణయాలు వెనక్కి తీసు కున్నారు. మీడియా పట్ల ఆయన అనుచిత ప్రవర్తనపై విమర్శలున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ఆయనను పదవినుంచి తొలిగించింది. దీంతో ఆయన సెలవుపై వెళ్ళిపోయారు, ఆయన స్థానంలో సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రస్తుతం విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్యామల రావును ప్రభుత్వం నియమించింది. శ్యామలరావు గతంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధానకార్యదర్శిగా వ్యవహరించారు. హైకోర్టు ప్రభుత్వంపై దాఖలైన పలు కేసుల్లో ఆయన కోర్టులో ప్రభుత్వ ప్రధానిగా వ్యవహరించారు.

## ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

>> అయ్యింది. శనివారం నుండి ప్రతిరోజూ సాయంత్రం 3.55 గంటలకు ముంబాయిలో బయలుదేరే ఏవన్ 598 నెంబర్ సర్వీసు 5.45గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని తిరిగి ఇక్కడి నుండి 7.10 గంటలకు బయలుదేరి 9గంటలకు ముంబాయి చేరుకుంటుంది. శని వారం సాయంత్రం గన్నవరం విమానాశ్ర యంలో ఈసర్వీసును బందరు యంపి బలశౌరి ప్రారంభిస్తారని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 041342
2nd Prize Rs.7000/- 27667
3rd Prize Rs.3500/-
07372 23938 26275 31370 37941
50028 84295 90703 91290 95865
4th Prize Rs.200/-
0041 1285 1924 5008 6198 7110 7917
8193 8822 9680
5th Prize Rs.100/-
0068 0472 1494 1895 1968 2285 2870
4797 5797 9659
6th Prize Rs.50/-
0044 1650 3379 4495 6081 7406 8931
0309 1913 3621 4897 6122 7409 8992
0393 2005 3632 5091 6222 7547 9005
0422 2419 3725 5114 6261 7611 9026
0701 2547 3797 5170 6262 7786 9074
0967 2610 3806 5241 6283 7873 9328
0991 2680 3829 5352 6724 8009 9361
1003 2740 3856 5364 6916 8093 9448
1014 2749 3933 5412 6937 8225 9526
1166 2936 4014 5451 7052 8445 9657
1201 2999 4048 5470 7154 8451
1449 3005 4051 5735 7222 8578
1508 3105 4250 6015 7250 8607
1509 3244 4303 6056 7319 8835
1533 3258 4430 6058 7321 8927

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 267512
2nd Prize Rs.7000/- 66462
3rd Prize Rs.3500/-
06440 09125 21765 39741 50455
61036 65162 76649 79955 96121
4th Prize Rs.200/-
0864 1012 1104 1184 2531 4154 4196
4508 6285 8104
5th Prize Rs.100/-
1099 1150 2911 3359 3686 4503 4895
5111 8741 9711
6th Prize Rs.50/-
0016 1913 3279 4666 6089 7672 9022
0058 2049 3333 4804 6267 7775 9086
0070 2050 3484 4849 6306 7802 9098
0205 2137 3674 4893 6498 7808 9195
0218 2230 3727 4906 6572 7832 9229
0580 2263 3803 5103 6751 7976 9300
1151 2317 3813 5136 6899 8106 9472
1202 2409 3983 5242 6943 8158 9679
1249 2682 4263 5286 6960 8170 9729
1669 2761 4289 5516 6979 8673 9852
1741 2773 4414 5589 7075 8716
1751 2860 4438 5781 7115 8784
1865 3129 4552 5795 7467 8805
1886 3170 4639 5827 7654 8894
1898 3229 4645 6022 7664 8953

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 676176
2nd Prize Rs.7000/- 70514
3rd Prize Rs.3500/-
11949 30007 42400 51499 67855
70748 73759 80037 82206 92229
4th Prize Rs.200/-
0212 1800 2947 3548 3674 4890 6039
8226 8499 9954
5th Prize Rs.100/-
0033 0255 1553 6756 6862 7190 7216
8844 8853 9998
6th Prize Rs.50/-
0135 2010 3776 5137 6608 8010 9556
0241 2044 3914 5235 6636 8062 9628
0549 2065 3960 5246 6673 8119 9650
0562 2100 4356 5332 6887 8234 9746
0877 2180 4374 5407 6927 8268 9899
0894 2284 4620 5440 6950 8411 9903
0902 2477 4636 5832 6979 8522 9914
1081 2612 4651 5904 7058 8698 9926
1176 2667 4714 5958 7319 8810 9931
1253 2698 4805 6037 7322 8842 9976
1314 2791 4823 6210 7413 8931
1587 2978 4952 6384 7567 8986
1662 3003 4955 6391 7655 9060
1695 3547 4980 6576 7668 9488
1871 3677 5110 6578 7764 9507

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 738879
2nd Prize Rs.7000/- 99245
3rd Prize Rs.3500/-
30245 31116 38689 42376 59635
61418 68265 76468 76620 96220
4th Prize Rs.200/-
0442 0740 1027 2839 4154 4279 4732
5056 7095 7940
5th Prize Rs.100/-
1060 1852 2423 2544 3744 3868 5685
7301 7688 8281
6th Prize Rs.50/-
0024 1843 3191 4397 6385 7980 9287
0047 1870 3193 4653 6495 8064 9327
0288 2039 3246 5010 6671 8078 9338
0417 2053 3262 5242 6739 8283 9416
0477 2060 3400 5265 6820 8323 9586
0541 2336 3604 5489 6904 8409 9640
0631 2375 3626 5575 7091 8754 9785
0635 2499 3650 5688 7139 8799 9852
0907 2535 3683 5902 7415 8868 9876
1023 2556 3900 5958 7445 8885 9932
1066 2638 4081 5990 7450 8934
1155 2696 4192 5999 7726 8996
1232 2742 4202 6124 7885 9015
1727 2990 4243 6255 7932 9094
1787 3076 4371 6289 7935 9112

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 389738
2nd Prize Rs.7000/- 65946
3rd Prize Rs.3500/-
04903 13091 29292 37600 46897
53360 70738 77362 86501 89561
4th Prize Rs.200/-
0339 0462 1285 1552 2223 3005 3074
6131 8822 9541
5th Prize Rs.100/-
1447 2385 3203 3629 5312 5828 7609
8972 9194 9464
6th Prize Rs.50/-
0070 1597 3287 4324 5738 6760 8492
0173 1702 3364 4337 5771 6766 8748
0210 1828 3403 4593 5798 6980 9104
0266 1851 3466 4612 5802 7246 9129
0330 1866 3497 4616 5952 7254 9345
0406 1872 3548 4626 6097 7452 9412
0604 2105 3593 4724 6198 7474 9488
0660 2132 3632 4915 6214 7838 9662
0933 2733 3723 5170 6217 7934 9703
0970 2787 3866 5190 6369 8006 9736
1251 2891 3946 5206 6419 8033
1404 2930 4003 5350 6571 8120
1420 3082 4016 5371 6608 8153
1520 3222 4128 5394 6638 8350
1554 3231 4200 5578 6649 8403

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 948164
2nd Prize Rs.7000/- 93979
3rd Prize Rs.3500/-
11971 13408 17525 28365 45551
47834 54523 60486 61708 72785
4th Prize Rs.200/-
2398 3860 6311 6700 7411 7588 7981
8174 8872 9707
5th Prize Rs.100/-
0352 3176 3309 3897 5156 8137 9134
9385 9903 9945
6th Prize Rs.50/-
0049 1317 3516 4795 6031 7270 8385
0059 1800 3622 4897 6088 7285 8817
0103 1854 3824 4980 6233 7322 8820
0323 1936 3829 5076 6247 7383 8948
0398 2118 3856 5321 6421 7393 9106
0436 2148 4087 5430 6455 7644 9231
0543 2273 4135 5437 6459 7654 9439
0630 2411 4195 5547 6479 7656 9496
0759 2413 4313 5586 6489 7931 9686
0930 2440 4344 5617 6586 8042 9871
0975 2529 4404 5642 6786 8140
0998 2774 4581 5655 6992 8153
1217 2806 4649 5816 7006 8165
1272 2825 4765 5870 7129 8237
1300 3110 4774 5988 7133 8301

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 259600
2nd Prize Rs.7000/- 33978
3rd Prize Rs.3500/-
00110 17544 32983 34979 47472
61398 68626 79221 83118 93767
4th Prize Rs.200/-
0113 1844 3773 3872 4988 5747 6586
8503 8523 9646
5th Prize Rs.100/-
1140 1776 1914 2647 3276 4006 5601
5700 8351 8623
6th Prize Rs.50/-
0044 1204 2580 4356 5053 7446 9513
0107 1275 2835 4406 5125 7524 9602
0228 1372 2901 4411 5206 7799 9611
0251 1425 2919 4528 5386 7888 9654
0427 1514 3047 4529 5469 7896 9698
0550 1623 3094 4687 5587 8100 9707
0706 1700 3133 4702 5652 8277 9725
0790 1797 3213 4704 5917 8518 9758
0817 2041 3430 4707 6012 8558 9870
0890 2067 3477 4728 6326 8646 9972
0904 2076 3487 4853 6516 8783
0917 2183 3535 4884 6643 8898
0965 2267 3674 4905 6781 9094
1073 2462 3969 4981 6879 9096
1177 2570 4223 5006 7435 9135

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 315326
2nd Prize Rs.7000/- 89158
3rd Prize Rs.3500/-
02170 07334 38185 42242 53711
57714 75735 76110 85870 90805
4th Prize Rs.200/-
0839 1169 2816 2833 3158 5359 6167
7332 8570 9442
5th Prize Rs.100/-
1122 1865 3483 3576 3628 5310 5751
9048 9103 9462
6th Prize Rs.50/-
0097 1800 3100 4871 6389 7533 8869
0116 2038 3303 5071 6560 7679 8922
0253 2095 3572 5093 6562 7707 9003
0350 2181 3627 5191 6628 8034 9084
0454 2275 3652 5248 6832 8168 9406
0500 2340 3717 5525 6875 8169 9437
0724 2414 3799 5683 6999 8195 9605
0858 2418 3914 5692 7057 8271 9696
0927 2633 3955 5844 7156 8286 9769
0942 2740 4106 5853 7169 8323 9821
1270 2842 4299 5953 7227 8398
1449 2865 4555 5968 7351 8433
1468 2869 4672 6037 7430 8569
1530 2937 4804 6292 7467 8636
1762 2963 4870 6307 7530 8642

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 926303
2nd Prize Rs.7000/- 74561
3rd Prize Rs.3500/-
06670 11577 18915 38773 61688
76831 80925 89477 92843 96751
4th Prize Rs.200/-
0980 0982 1065 3404 4056 5000 5131
6088 9402 9553
5th Prize Rs.100/-
1125 1153 1608 1831 2012 5336 6896
7189 8024 8414
6th Prize Rs.50/-
0038 2241 3135 4877 6142 7365 9068
0367 2307 3193 4941 6187 7491 9134
0646 2341 3339 5070 6408 7533 9157
0744 2393 3412 5161 6621 7566 9164
0936 2476 3805 5189 6806 7714 9273
1203 2565 3822 5203 6824 7871 9457
1325 2580 3901 5337 6849 7957 9470
1439 2703 4099 5380 6931 7987 9501
1706 2766 4316 5437 6953 8327 9680
1709 2771 4333 5514 7246 8344 9840
1807 2796 4374 5556 7252 8426
1865 2815 4479 5834 7275 8448
1871 2992 4578 5893 7280 8726
1920 3007 4590 5934 7284 8939
1943 3081 4737 5997 7361 8966

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 452415
2nd Prize Rs.7000/- 37976
3rd Prize Rs.3500/-
03640 05667 14932 43849 45400
53671 56713 61121 65595 65893
4th Prize Rs.200/-
1358 2230 3104 3184 4460 4843 5498
5690 7424 8083
5th Prize Rs.100/-
0277 0584 0659 1115 2925 3416 4962
7253 8339 8721
6th Prize Rs.50/-
0111 1574 3454 4593 6123 7674 9012
0240 1606 3471 4707 6229 7695 9033
0253 1731 3547 4737 6298 7840 9132
0582 1814 3607 4762 6429 7862 9387
0776 1926 3644 5112 6637 7986 9516
0791 2210 3734 5211 6649 8031 9520
0941 2723 3798 5243 6677 8145 9585
0994 2804 3985 5268 6925 8222 9617
1052 3241 4036 5292 6932 8633 9749
1270 3265 4046 5358 7023 8683 9771
1362 3278 4229 5512 7028 8828
1390 3291 4383 5617 7171 8876
1447 3306 4493 5636 7226 8878
1470 3315 4516 5747 7410 8902
1512 3333 4544 5796 7602 8961

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 173343
2nd Prize Rs.7000/- 27274
3rd Prize Rs.3500/-
16659 27901 38714 49626 51354
62261 73488 84204 95402 95789
4th Prize Rs.200/-
0815 4225 5166 5662 5912 7813 9049
9603 9628 9998
5th Prize Rs.100/-
0109 0559 1526 2121 2431 2773 5151
5611 5816 9298
6th Prize Rs.50/-
0128 2063 2983 4376 5491 7519 9285
0202 2159 3074 4466 5564 7651 9559
0408 2164 3134 4535 5914 7731 9581
0473 2199 3256 4691 6221 7849 9602
0558 2206 3468 4745 6328 7951 9634
0658 2245 3480 4794 6400 7997 9716
0896 2284 3830 4863 6513 8011 9772
0943 2424 3871 4906 6516 8145 9896
1097 2456 3938 5124 6726 8213 9916
1165 2559 4034 5125 6891 8372 9968
1407 2676 4049 5209 7048 8428
1884 2688 4137 5303 7137 8474
1892 2763 4160 5375 7223 8545
1980 2810 4241 5409 7259 8985
2002 2971 4295 5425 7273 9199

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 948139
2nd Prize Rs.7000/- 59849
3rd Prize Rs.3500/-
15413 26559 37542 37864 48527
59136 61537 72491 83171 94375
4th Prize Rs.200/-
0057 1297 1579 2767 2929 3844 5483
6914 7055 7779
5th Prize Rs.100/-
0136 1304 3732 4542 5308 5792 6141
8114 8555 8859
6th Prize Rs.50/-
0093 1478 3057 4512 6190 7646 9265
0118 1581 3083 4598 6275 7690 9310
0161 1647 3116 4647 6338 7778 9373
0272 1742 3137 4946 6516 7905 9454
0485 1851 3159 4967 6602 8213 9487
0503 1865 3459 5438 6651 8265 9537
0626 2044 3524 5469 6723 8306 9552
0661 2051 3560 5490 6891 8462 9596
0690 2264 3706 5571 7057 8578 9842
0784 2445 3830 5660 7232 8627 9894
0847 2502 3925 5765 7278 8683
1021 2678 3938 5799 7514 8827
1201 2809 4030 5945 7528 9040
1206 2815 4249 6098 7568 9205
1425 2956 4362 6136 7571 9251

# డిప్యూటీ పవన్, అనిత హోం

>> శాఖను ఆనం రామనారాయణరెడ్డికి, అనగాని సత్యప్రసాద్‌కు రెవన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, కొలుసు పార్థసారధికి గృహనిర్మాణ, సమాచార శాఖలను, డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామికి సాంఘిక సంక్షేమం, గ్రామ సచివాలయం. గ్రామ వాలంటీర్ల శాఖను కేటాయించారు. ఇంధన శాఖను మంత్రి గొట్టిపాటి రవికి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలను కందుల దుర్గేష్‌కు కేటాయించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖను గుమ్మడి సంధ్యారాణికి, రోడ్లు, భవనాల శాఖలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పెట్టు బడుల శాఖల మంత్రిగా బిసి జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్‌కు పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖలను కేటాయించారు. బిసి సంక్షేమం, వెనుకబడిన తరగతల సంక్షేమం, హాండ్యూలమ్స్, టెక్స్‌టైల్స్ శాఖలను ఎస్, సవితలకు, వీసంశెట్టి సుభాష్‌కు కార్మిక సంక్షేమం, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్ ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపోర్‌యెంట్, రిలేషన్స్‌లను కొండపల్లి శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్టు, యువజన, క్రీడల శాఖలను మందిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి కేటాయించారు. మంత్రి పదవుల కేటాయింపు సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు వారికికీలకాదేశాలు జారీ చేసారు. ప్రతి మంత్రి తన మంత్రిత్వశాఖపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మంత్రులు అధి కారులతో పూర్తి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం సఫలమయ్యే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు, మంత్రులందరికి సీఎం చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

## రాష్ట్ర మంత్రులు వారి శాఖల వివరాలు

1. చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి: జీఏడీ, లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ మంత్రిత్వ శాఖలు
2. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు
3. పయ్యావుల కేశవ్ : ఆర్థిక శాఖ, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్స్, శాసనసభా వ్యవహారాలు
4. నారా లోకేష్: మానవ వనులు అభివృద్ధి, ఐటి కమ్యూనికేషన్ల శాఖలు
5. కింజరపు అచ్చెన్నాయుడు: వ్యవసాయం. సహకార శాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖలు
6. కొల్లు రవీంద్ర : గనులు, ఎక్సైజ్‌శాఖ,
7. నాదెండ్ల మనోహార్: పౌరసరఫరాల శాఖ,
8. పొంగూరు నారాయణ: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, శాఖ,
9. వంగలపూడి అనిత: హోంశాఖ, విపత్తుల నిర్వహణ
10. సత్యకుమార్ యాదవ్: ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎడ్యుకేషన్
11. నిమ్మల రామానాయుడి: జలవనరులు అభివృద్ధిశాఖ,
12. ఎన్ఎండీ ఫరూక్: న్యాయ, మైనార్టీ సంక్షేమం
13 ఆనం రామనారాయణరెడ్డి: దేవాదాయశాఖ
14, అనగాని సత్యప్రసాద్: రెవన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు
15. కొలుసు పార్థసారధి: గృహనిర్మాణ, సమాచార శాఖ
16. డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి: సాంఘిక సంక్షేమం, గ్రామ సచివాలయం. గ్రామ వాలంటీర్ల శాఖ
17. మంత్రి గొట్టిపాటి రవి: ఇంధన శాఖ
18. కందుల దుర్గేష్: పర్యాటక, సాంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖలు
19. గుమ్మడి సంధ్యారాణి : స్త్రీ శిశు సంక్షేమ శాఖ
20. బిసి జనార్దన్‌రెడ్డి: రోడ్లు, భవనాల శాఖలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పెట్టుబడుల శాఖలు
21. టీజీ భరత్‌కు పరిశ్రమలు: వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖలు
22 ఎస్. సవిత: బిసి సంక్షేమం, వెనుకబడిన తరగతల సంక్షేమం, హాండ్యూలమ్స్, టెక్స్‌టైల్స్ శాఖలు
23 వాసంశెట్టి సుభాష్: కార్మిక సంక్షేమం, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, ఆరోగ్యబీమా శాఖలు
24. కొండపల్లి శ్రీనివాస్: కార్మిక సంక్షేమం, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్‌ఎంఇ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపోర్‌యెంట్, రిలేషన్స్‌శాఖలు
25. మందిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి: యువజన, క్రీడల శాఖ

## గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అన్నిపథకాలను పునరుద్ధరిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: నాపై నమ్మకంతో అత్యంత కీలకమైన వ్యవసాయశాఖ మంత్రిగా నన్ను నియమించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు అని రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు సేవచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అని అన్నారు. చంద్రబాబు తనకు అప్పగించిన బాధ్యతను అంత:కరణ శుద్ధితో నిర్వహించి ప్రతిక్షణం రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గత 5ఏళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం వ్యవసాయశాఖను భ్రష్టుపట్టించిందన్నారు. రానున్న 5 ఏళ్లలో రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి పాటుపడతామని, విత్తనం నుంచి విక్రయం వరకు రైతన్నలకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. రైతుల ఆదాయం పెంపొందించటానికి కృషిచేస్తానని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సబ్సిడీ యంత్రాలు, యంత్ర పరికాలు, మైక్రో ఇరిగేషన్ వంటి అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని తెలిపారు.



శుక్రవారం ఇటలీలోని అపులియాలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# పరస్పర సహకారం

>> జెలెన్‌స్కీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, పోప్‌ఫ్రాన్సిస్‌లతో సమావేశం అయ్యారు. ఈనేతలందరితోనూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రధానిమోడీ, పోప్ ఫ్రాన్సిస్‌లు ఇరువురూ పరస్పరం ఆలింగనంచేసుకోవడం అత్యంత అరుదైన సన్నివేశంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పటిష్టంచేసుకోవాలని భారత్ కృషిచేస్తోందని ఈసందర్భంగా మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి స్పష్టంచేసారు. మానవతాదృక్పథంతో వ్యవహరించి శాంతి చర్చల ద్వారాను, దౌత్యమార్గంలోనే రెండుదేశాలమధ్య శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని భారత్ ఇప్పటికీ విశ్వసిస్తోందని జెలెన్‌స్కీకి చెప్పారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో రక్షణరంగం, అణురంగం, అంతరిక్షం, విద్యారంగం, వాతావరణ కార్యాచరణ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా, సంక్లిష్ట టెక్నాలజీల్లో పరస్పరం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అనేక అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపైనా వీరిద్దరిమధ్య చర్చకు వచ్చినట్లు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అలాగే మొదటిరోజు సమావేశంలోనే ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్లరుణాన్ని ఇవ్వాలని అమెరికాప్రతిపాదించింది. ఈ మొత్తం రష్యాను స్తంభింపచేసిన ఆస్తులనుంచే ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రారంభ సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ దక్షిణ ఇటలీని ఎంచుకోవడానికి ప్రధాన కారణం గ్లోబల్ సౌత్‌వైపు తమ లక్ష్యం ఉందని తెలియజెప్పడానికేనని అన్నారు. అపూలియాలో సదస్సు నిర్వహించడానికి ప్రత్యేక అంశం ఏదీలేదని, అపూలియా దక్షిణ ఇటలీ ప్రాంత నగరం అని అందువల్లనే ప్రపంచం చూపు దక్షిణాదివైపు అన్న లక్ష్యంతో జి7 కూటమి సదస్సును ఇక్కడే నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. భారత్ ఇటలీమధ్య ద్వైపాక్షిక బంధం పటిష్టంగా ఉంది. యూరోపియన్ యూనియన్‌లో రెండు దేశాలమధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం 15 బిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. అలాగే బ్రిటన్, భారత్‌లమధ్య జరిగే స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో ఒక కొలిక్కి వస్తుందని ఇరువురునేతలు అంగీకరించారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌ప్రధానిమోడీలమధ్య వాణిజ్యం, రక్షణబంధం, పెట్టుబడుల పరంగా పూర్తిస్థాయిలో చర్చలు జరిగాయి.

# నీట్‌పై విచారణ : కేంద్రం, ఎన్టీయేకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ, జూన్ 14: నీట్‌పరీక్షలునిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. ఈ పరీక్షల లీకేజి కేసుకు సంబంధించి సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై స్పందించిన సుప్రీం కేంద్రం, ఎన్టీఏలకు నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలనికోరింది. పేపర్ లీకేజితోపాటు నీట్ అండర్‌గ్రాడ్యుయేట్ 2024 పరీక్షల్లో అనేకఅవకతవకలు జరిగాయని పిటిషనర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై కేంద్రం, ఎన్టీయే వివరణ లేకుండా ఏకపక్షంగా సిబిఐ దర్యాప్తునకు ఉత్తర్వులు జారీచేయలేమని వెల్లడించింది. జస్టిస్ సందీప్ మెహతా అధ్యక్షతన ఉన్న బెంచ్ విచారణలో ఎన్టీయే తన జవాబును దాఖలుచేస్తుందని, తాజాగా దాఖలయిన సిబిఐ, సిట్ దర్యాప్తులపైనా ఎన్టీయే స్పందిస్తుందని, రెండువారాల్లోపు స్పష్టమైన వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసినట్లు న్యాయమూర్తులు తెలిపారు. పిటిషన్‌ను పరిశీలిస్తామని, ఎక్స్‌పార్టీ ఉత్తర్వులుఇవ్వలేమని సిబిఐ దర్యాప్తుచేయాలని ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు ఇవ్వాలా అదేనా మీ భావన అని వెకేషన్ బెంచ్ జస్టిస్ విక్రమ్‌నాథ్ పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించారు. అంతేకాకుండా బీహార్‌పోలీసులు ఈ కేసులో దర్యాప్తుప్రగతికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరిన పిటిషన్‌ను కూడా సుప్రీం కొట్టివేసింది. మీ పిటిషన్లలో అన్ని ఆరోపణలు మీరే చేసారు. వారికి వివరణకోసం రెండు వారాలు గడువు ఇచ్చామని, వారి స్పందన తర్వాత విచారణజరుగుతుందని అన్నారు. పరీక్ష రద్దుచేయాలని, సిబిఐ, సిట్ దర్యాప్తుచేయాలని దాఖలయిన అన్ని పిటిషన్లను జులై 8వ తేదీ తర్వాత విచారణచేస్తామని బెంచ్ న్యాయమూర్తులుప్రకటించారు. గతంలోకూడా సుప్రీంకోర్టు పరీక్షలను రద్దుచేయాలని, కౌన్సెలింగ్‌ప్రక్రియను నిలిపివేయాలన్న పిటిషన్లను కొట్టివేసింది. 1563 మంది అభ్యర్థుల స్కోర్‌కార్డులను సుప్రీంకు సమర్పించిన తర్వాత నీట్ అండర్‌గ్రాడ్యుయేట్‌పరీక్షను రద్దుచేయాలేమని ప్రకటించింది. ఈ అభ్యర్థులు మళ్లీపరీక్షకు హాజుకావాల్సి ఉంటుందని, ఈనెల 23వ తేదీ నిర్వహిస్తామని ఎన్టీయే సుప్రీంకు పిటిషన్ దాఖలుచేసింది. జూన్30వ తేదీ ఈ రీపరీక్ష ఫలితాలు వెల్లడి అయ్యేంతవరకూ కౌన్సెలింగ్‌ను కొనసాగించాలని సుప్రీంను ఎన్టీయే కోరింది.

## వారం - వర్జ్యం

తేది : 15-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా. 2.33,
ఉత్తర ఉ. 8.13,
వర్జ్యం సా. 5.40-7.28,
దు. ఉ. 5.41-7.22,
శుభ సమయం : ఉ. 7.30-8.20,
సా. 7.40-8.15
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమపడ్డా ఆశించిన ఫలితం కష్టమే. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** బంధువులు నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ఋణాలు తీరతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. గృహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు కొంతర వరకు తీరుతాయి.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా వత్తిడులు పెరిగినా అధిగమిస్తారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** నూతన వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరుంధతీరాయ్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం



న్యూఢిల్లీ, జూన్ 14: ప్రముఖ రచయిత్రి హక్కుల కార్యకర్త అరుంధతీరాయ్‌నుప్రాసిక్యూట్‌చేసేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా అనుతులు మంజూరుచేసారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఆమెపై నమోదయిన కేసులో విచారణచేసేందుకు ఢిల్లీ ఎల్జీ సక్సేనా ఆదేశాలిచ్చారు. కాశ్మీర్‌లో విభిన్న గ్రూపులను రెచ్చగొట్టేవిధంగా కాశ్మీర్‌ను భారత్‌నుంచి వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ చేసినప్రసంగాలపై 2010లోనే ఆమెపై కేసులునమోదుచేసారు. అదేవిధంగా కాశ్మీర్ సెంట్రల్‌యూనివర్సిటీలో అంతర్జాతీయ న్యాయశాస్త్రంప్రొఫెసర్‌గా ఉన్న షేక్‌షౌకత్ హుస్సేన్‌పైనా కేసులు నమోదుచేసారు. న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కోర్టు ఉత్తర్వులమేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలుచేసారు. సుశీల్‌పండిట్ అనే కాశ్మీర్ కార్యకర్త 2010 అక్టోబరు 28వ తేదీ ఈ ఫిర్యాదుచేసారు. అరుంధతీరాయ్, షౌకత్‌హుస్సేన్ ఇద్దరూ కూడా ఆజాది ఒక్కటే మార్గం అన్న థీమ్‌తో 2010 అక్టోబరు 21వ తేదీ ఎల్టీజీ ఆడిటోరియంలో సదస్సునిర్వహించారు. ఆ సదస్సులో వీరిద్దరూ కూడా రెచ్చగొట్టే ప్రసంగాలుచేసారని, భారత్ నుంచి కాశ్మీర్‌ను వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ ప్రసంగాలుచేసారని పండిట్ ఫిర్యాదుచేశారు. ఈసదస్సులతో వీరిద్దరితోపాటు కాశ్మీరీ వేర్పాటువాది సయ్యద్ ఆలిషా గిలానీ, ఢిల్లీ వర్సిటీ మాజీ అధ్యాపకుడు ఎస్ఎఆర్ గిలాని, హక్కుల కార్యకర్త వరవరరావులు కూడాప్రసంగించారు. అయితే ఈముగ్గరూ కూడా చనిపోయారు. వీరి ప్రసంగాలు దేశంలో వేర్పాటువాదాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉన్నాయని సుశీల్‌పండిట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని 2010 నవంబరులో ఆదేశాలిచ్చింది. 2023 అక్టోబరులో రాజ్‌భవన్ వీరిని ప్రాసిక్యూట్‌చేయవచ్చని అనుమతినిచ్చింది. సిఆర్‌పిసి 196, ఐపిసి 153ఎ, 153బి సెక్షన్లకింద వీరిని విచారించవచ్చని అనుమతులిచ్చింది.

# ఆరుగురు దుర్మరణం

>> గుర్తించారు. ప్రమాద పమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవ రుతో పాటు 10మంది ప్రయాణికులున్నారు. కంటైనర్ డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికు దున్నారు. కర్రలలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమా చారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడిం చారు. ఈ ఘటనపై కృత్తివెన్ను పోలీసులు కేసు నమోదు చేసారు. మృతుల శవాలను పోస్టు మార్టమ్ నిమిత్తం మచిలీపట్టణం బోధనాస్పత్రికి తరలించారు. ఘోర దుర్ఘటన పట్ల మాజీ సీఎం జగన్ తీవ్ర సంతాపం ప్రకటించారు. పార్టీ తర పున వారిని ఆదుకుంటామన్నారు. ఘటనలో మత్స్యవృత్తికారుల మరణంకలిచివేసిందని, వా రికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ ఘటన పట్ల ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర విచారం వ్యక్తం చేసారు.



# బీభత్సం సృష్టించిన వర్షం

## వాహనాలపై కూలిన చెట్లు

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) జూన్ 14 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో శు క్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత ్సం సృష్టించింది. ఈదురు గాలులు, భారీ వర్షంతో ఎక్కడికక్కడే చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కొద్ది సేపు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న చెట్లు, వాటి కొమ్మలు వర్షం కారణంగా ఒక్కసారిగా పడిపోయాయి. ఆ చెట్ల కింద వాటి ఉన్న పలు ద్విచక్ర వాహనాలకు నష్టం కలిగింది. అంతేకాకుండా టౌన్ పోలీస్టేషన్ ఆవరణలో చెట్లు కూలిపోవడమే కాకుండా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కలగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అలాగే పలు ప్రాంతాల రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

# ఏ పదవి అయినా స్వీకరిస్తా

- ఆంధ్రప్రదేశ్‌కు మంచిరోజులు
- ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ళ తరువాత ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వచ్చాయని, కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచిపనులు చేస్తుందని ఉండి టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. తనకు స్పీకర్ పదవి అయినా,ఏ పదవి అయినా బాధ్యతతో స్వీకరించి సేవ చేస్తానన్నారు. తనకు పదవి రాకపోయినా ఉన్న బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై రెండు రోజుల్లో ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందని, లేకున్నా తదుపరి ఎలా ముందుకు వెళ్ళాలనేది ఆలోచన చేస్తానన్నారు. ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన రఘు రామకృష్ణంరాజు తొలిసారిగా శుక్రవారం తిరుమలకు వచ్చారు. వేకువజామున వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆక్రమణల తొలగింపుతో పేదలకు న్యాయం

## వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమీక్ష

**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఐదేళ్ళ పాటు వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. పాలకుల ఆదాయాలు,అక్రమణలు,దౌర్జాన్యాలు తప్ప ప్రజలు కోరుకునే పాలన అందలేదని ఇక్కడ సుపరిపాలనకుఅ వసరమైన చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ అతిధి గృహంలో మున్సిపాలిటి, రెవెన్యూ, విద్యుత్, పోలీసు శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో పలు అంశాలను చర్చించినట్లు సమావేశం తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.

**నేటి నుంచి అక్రమ ఆక్రమణల తొలగింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు.వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు,వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు,కట్టడాలను శనివారం నుంచే తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించామన్నారు.ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడటంలో ఎవరి వత్తిడులకు లోను కాకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో టెండర్ల ముసుగులో ఆస్తులు పరాధీనం చేయటానికి పూనుకున్నట్లు తనకు సమాచారం అందిందని అయితే గత టెండర్లన్నీ రద్దు చేయాలని కొత్తగా



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పక్కన ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్

టెండర్లు పిలవాలని ఆదేశించినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు.ఇక ఎక్కడెక్కడ మున్సిపల్ స్థలాలు ఉన్నాయో గుర్తించి 'బోర్డులు ఏర్పాటు చేయాలని' అక్రమణలను అరికట్టాలని సూచించారు.ఇక పన్నుల వసూళ్ళలో మున్సిపల్ సిబ్బంది రాజీ పడవద్దన్నారు. మున్సిపల్ ఆదాయాలకు గండిపడే ఏ ప్రతిపాదన వత్తిడి తాను అంగీకరించనన్నారు.

**శాఖలు సమన్వయంతో పని చేయాలి:** శ్రీకాళహస్తి టెంపుల్ టౌన్. ఇక్కడకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వ శాఖలపై ఉందన్నారు. కాబట్టి దేవస్థానం, మున్సిపాలిటి,రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్ఏ సూచించారు. నాలుగుమాడావీధుల్లో ఎక్కడా రాజకీయ నాయకుల బ్యానర్లు కానీ ఫ్లెక్సీలు కాని కనబడకూడదన్నారు. వచ్చిన భక్తులు శివయ్యనుధ్యానించాలి తప్ప రాజకీయ నాయకుల ముఖాలు చూస్తూ ఈసడించుకోరాదని అలాంటి వాతా వరణం కల్పించాలని సూచించారు. వచ్చే 1వ తేది నుంచి ఏ ఒక్క బ్యానర్ తనకు కనబడకూడదన్నారు. ఇక కొన్ని ఏజెన్సీలు టెండర్లు పాడుకున్నారని కానీ వారు సొమ్ములు చెల్లించలేదని తన దృష్టికి వచ్చిందనా అలాంటి టెండర్లును రద్దు చేసి మళ్ళీ అనుమతించరాదని ఎంఎల్ఏ సూచించారు. తిరుపతి నుంచి వచ్చే టప్పుడు ఎసిసీడ్స్ సర్కిల్ వద్ద గల దేవస్థానం ఆర్చిపక్కన తన ఫోటో లతో రెండు ఫ్లెక్సీలు కనబడ్డాయని వాటిని తొలగించుటకు తమ కార్యకర్తలకు సూచించామన్నారు.

పట్టణంలో రోడ్లు బాగుండా లని అలాగే వీధి లైట్లు వెలగాలని, మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన చేయాలని కాలువల మీద ఆక్రమణలను నిర్ధాక్షిణ్యంగా తొలగించాలన్నారు.

ఇక మంచి నీటి సరఫరా చక్కగా ఉండాలని సూచించారు. పట్టణా నికి సమీపంలోని తుఫాన్ సెంటర్‌లో మంచినీటి సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, తిరుపతి తెదేపా పార్టీ కోశాధికారి కంటారమేష్, పార్టీ నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

## - ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**మంగళగిరి,జూన్ 14,ప్రభాతవార్త :** విద్యార్థులు,యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గుంటూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శుక్రవారం "మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్"ను నిర్వహించింది. శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ విద్యార్థులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమే నని ప్రతి



ఒక్కరూ గుర్తెరగాలన్నారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యంకాదన్న విషయాన్ని గుర్తించి ఆపదలో ఉన్నవారిని ఆదుకునే లక్ష్యంతో యువకులు రక్తదానం చేయాలన్నారు.ఈ సందర్భంగా సేవాదృక్పదంతో శిబిరాన్ని నిర్వహించి రక్తాని ్న గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యాన్ని,స్టూడెంట్స్ అఫైయిర్స్ విభాగాన్ని కలెక్టర్ అభినందించారు.జిల్లా పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్నప్పటికీ శిబిర ప్రారంభానికి విచ్చేసిన కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి వర్సిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు.అనంతరం రిజిస్ట్రార్ కలెక్టర్‌కు జ్ఞాపికను బహుకరించి సత్కరించారు.కార్యక్రమంలో గుంటూరు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్,యూనివర్సిటీ డైరెక్టర్లు రేవతి బాలక్రిష్ణన్,డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠి,అనూప్ సింగ్ సూర్యవంశీ,ఎస్ఆర్ఎం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

**- 180మంది రక్తదానం** :ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరంలో 180మంది విద్యార్థులు,ఉద్యోగులు రక్తదానం చేశారు.గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు.రక్తదానం చేసిన విద్యార్థులు,ఉద్యోగులకు వర్సిటీ అధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న ఆది దంపతులు

# శివయ్య సేవలో పూజలు జరుపుకున్న సాయికుమార్ కుటుంబం

**శ్రీకాళహస్తి,జూన్ 14 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు అతిధుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రముఖ నటుడు సాయికుమార్, ఆయన తనయుడు సినీ నటుడు ఆది కటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చారు. దాంతోఆలయంలో సందడి చోటు చేసుకుంది. ఆది కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో ఎఇఒ సతీష్‌మాలిక్ వెంటనే ఏర్పాట్లు చేసారు.సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకుని ఆశీర్వచనం పొందారు.

# నేడు ఎఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 14,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరిలో భర్తీ చేయనున్న డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులకు నిర్వహిస్తున్న ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ నేడు (శనివారం) నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలుగా ఏఎన్యూలోని స్టాటిస్టిక్స్ విభాగం, విజయవాడలోని నలంద డిగ్రీ కళాశాల, విశాఖపట్నంలోని ఎమ్ఎస్ఆర్ఎస్ సిద్ధార్థ కళాశాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బిటెక్ ప్లస్ ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ విధానంలో అడ్మిషన్లు కోసం ఈ పరీక్ష నిర్వహిస్తుండగా పరీక్షకు సకాలంలో దరఖాస్తు చేసుకోలేని వారు నేరుగా తమ ఆధార్‌కార్డు,ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ను ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్ళి సంబంధిత అధికారి అనుమతి తీసుకొని పరీక్షకు హాజరు కావచ్చని డాక్టర్ అనిత సూచించారు. కాగా డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరి ంగ్-120, ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనికేషన్ ఇంజనీరింగ్ -120, మెకానికల్ ఇంజనీరింగ్,సివిల్ ఇంజనీరింగ్, త్రిపుల్ ఈ 30, డాటా సైన్స్ 60, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అండ్ మిషన్‌లెర్నింగ్ 60, సైబర్ సెక్యూరిటీ 60, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ 40,బ్యాచిలర్ ప్లానింగ్ 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతం వేగంగా అభివృద్ది చెందుతున్న రంగాలను పరిగణనలోనికి తీసుకొని గడిచిన ఏడాది నుంచి ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,మిషన్ లెర్నింగ్,సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉండడంతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# మంత్రి వీరాంజనేయులుకు గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల వినతులు

**విజయవాడ, జూన్ 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్ర సచివాలయం మరియు వాలంటీర్ శాఖ మంత్రి డోల వీరాంజనేయులును శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. నోష్నల్ ఇంక్రిమెంట్లు, నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులను మొదటి ప్రమోషన్ ద్వారా కనీసం సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌కు తగ్గకుండా మార్పు చేయాలని, అరియర్స్ విషయం, అన్ని కేటగిరిల వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, సచివాలయ ఉద్యోగులపై జాబ్ చార్ట్‌కు సంబంధం లేని పనులు తొలగించి పనిఒత్తిడి తగ్గించాలని, సచివాలయం యూనిట్‌గా ఒకే అదికారి ద్వారా సింగిల్ మానిటరింగ్ పద్ధతి అనుసరించాలని, మరణించిన సచివాలయ ఉద్యోగులకు మట్టిఖర్చులు మరియు వారి కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు ల్యాండ్‌టైటిలింగ్‌యాక్ట్ తొలగించినందున గ్రామ సర్వేయర్ల పద్ధతి అయోమయంగా మారిందని కోరగా మంత్రి దానికి బదులిస్తూ ఆందోళన అవసరం లేదని రాష్ట్రంలో వారు చేయాల్సిన పనులు ఇంకా మరెన్నో వున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి డోల బాల వీరాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు గునిపె రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్‌కుమార్, కోశాధికారి పాండురంగ, స్టేట్‌వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల రాజేష్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరుద్రకు అండగా నిలిచిన సిఎం చంద్రబాబు

## ఆమె కుమార్తెకు నెలకు రూ.10వేలు పెన్షన్, వైద్యానికి రూ.5లక్షల సాయం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ రూరల్ మండలం రాయుడు పాలెంకు చెందిన గత కొంతకాలం నుంచి వెన్నుమూక సమస్యతో బాధపడుతున్న సాయిలక్ష్మికి ఏపీ సీఎం చంద్రబాబు నెలకు రూ.10వేల ఫించను మంజూరు చేస్తామని, వైద్యసాయం కోసం రూ. 5లక్షలు సాయం చేస్తామని ప్రకటించారు.సాయిలక్ష్మి తల్లి ఆరుద్ర ఆమెను తీసుకుని సీఎం చంద్రబాబు వద్దకు వెళ్ళారు.గత ప్రభుత్వ హయంలో ఆమె తమ కుమార్తె వైద్యం కోసం సొంత ఇంటిని అమ్మేప్రయత్నం చేసారు.అయితే అప్పటి అధికార పార్టీ నేతలు ఆ ప్రయత్నాలు అడ్డుకున్నారు.దాంతో ఆమె



సిఎం చంద్రబాబుతో ఆరుద్ర,ఆమె కుమార్తె సాయిలక్ష్మి

అప్పటి సీఎంకు సమస్య చెప్పేందుకు వచ్చారు.అక్కడి సెక్యూరిటీ సిబ్బంది ఆమెను సీఎంను కలిసేందుకు అవకాశం కల్పించలేదు.దాంతో ఆమె తమకు న్యాయం జరుగడం లేదంటూ ఆత్మహత్యకు ప్రయత్నించారు.దాంతో అక్కడి వారు అప్రమత్తమై ఆమెను పోలీసు సెక్యూరిటీతో పంపించివేసారు.చంద్రబాబుకు ఈ విషయాన్ని ఆరుద్ర వివరించి తనకు కుమార్తెకు న్యాయం చేయమన్నారు.కూటమి అదికారంలోకి వచ్చాక ఆదుకుంటామని ఆమెకు వాగ్దానం చేసారు.నేడు ఆరుద్రను,ఆమె కుమార్తెను చంద్రబాబు తన కార్యాలయానికి పిలిపించి,రూ.5లక్షలు వైద్యఖర్చులకు, నెలకు రూ.10వేలు ఫించను అందిస్తామని తెలిపారు.సంబంధిత ఆదేశాల పత్రాలు అందజేసారు.

# యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పనే లక్ష్యం

- నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చా
- కెజి నుంచి పిజి వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు : మంత్రి లోకేష్



**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించిన సిఎం చంద్ర బాబుకు ధన్యవాదాలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పేర్కొన్నారు. నాడు పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చానని అన్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించానని అన్నారు. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇపుడు మరింత సమర్ధవంతంగా పనిచేస్తానని లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొసాన్తనని హామీఇచ్చానని, స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నానని తెలిపారు.

# తిరుమల సమాచారం

## గోవిందరాజస్వామికి పుష్పయాగం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆద్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సువాసనల పవిత్ర పుష్పాలతో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల పాదాలను వేద మంత్రాలతో స్పృశింపజేశారు. 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, 3టన్నులతో స్వామి వారిని అర్చించారు. ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత స్వామివారికి పుష్పయాగం.

జరిపించడం పరిపాటి. అనం తరం స్వామిఅమ్మవార్లు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ జనార్ధన్‌రెడ్డి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పాలనలో భారత్ అగ్రగామి

### - తిరుపతిలో బిజెపి నేతలు పూజలు



**తిరుమల, జూన్ 14ప్రభాత వార్తప్రతి నిధి:** భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడవసారి పదవి చేపట్టి భారత్‌ను అగ్రగామి దేశంగా నిలుపుతారని తిరుపతి జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ఆకాంక్షించారు. ప్రధానిగా మూడవసారి పదవిచేపట్టిన సందర్భంగా శుక్ర వారం ఉదయం తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మకు వేయికళ్ళదుత్తలతో మొక్కులు చెల్లించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.చంద్రారెడ్డి, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గుండాల గోపీనాథరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మురళి, సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు, జనార్ధన్‌రెడ్డి తదితరులు కలసి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

మోదీకి మరింత పాలన అందించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం

### - తిరుమలలో 14మంది రక్తదానం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అత్యవసర సమయంలో రోగులకు రక్తం అవసరమైనపుడు అందించేందుకు వీలుగా దాతలు తరచూ రక్తదానం చేయాలని టిటిడి తిరుమల అశ్వనీ ఆస్పత్రి సివిల్‌సర్జన్ డాక్టర్ కుసుమకుమారి తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 14మంది యాత్రికులు స్వచ్ఛందంగా తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. వీరందరికీ సర్టిఫికెట్‌లతో బాటు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు.

ఆరోగ్యవంతులైన దాతలు రక్తదానం చేసి రోగులకు అవసరమైన ప్రాణదానం చేయాలని కోరారు.

## తెలుగు ప్రజలకు శుభాలు కలగాలి

### - మోడీ నాయకత్వంలో మరింత సంక్షేమం :ఎంపి సిఎం రమేష్



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు శుభాలు కలగాలని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో ప్రజలకు మరింత సంక్షేమం అందుతుందని ఎంపి సిఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని వర్గాలకు మంచి చేస్తుందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపిగా గెలిచిన అనంతరం సిఎం రమేశ్ తొలిసారిగా కుటుంబసభుయలతో కలసి శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి అభిషేకసేవలో మహారాష్ట్రగవర్నర్ బైసే



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైసే దర్శించుకున్నారు.ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### టిడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపిలో కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తాయ్యాన్నారు. శుక్రవారం విఐపి బ్రేక్‌లో తెలంగాణా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, టిడిపి ఎమ్మెల్యే కూనర కుటుంబ సభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదార్లు మరియు భవనముల శాఖ
నెం. 01/ఇఇ/ర.భ/2024-25 టెండరు / వేలం నోటీసు తేది: 12.06.2024
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను, విజయనగరం పరిధిలో గల వినియోగించని పాత జీపు 'బొలెరో' వాహనం అమ్ముటకు వేలం మరియు టెండర్లు పిలువబడినది. పని విలువ : రూ.35,000/-. వేలం నిర్వహించు తేది:22.06.2024, మ.3.00గం. టెండర్ల స్వీకరణ కొరకు ఆఖరు తేది: 22.06.2024 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం.
DIPR.No. 13539/CL/Advt/1/1/2022-23 తేది: 14.06.2024

వార్త

వజ్రాలు ఇచ్చి వంకాయలు కొనుక్కున్నట్లు
ఆయుష్షు, ఆరోగ్యం ఇచ్చి ఆశలు తీర్చుకుంటున్నాం.

-జాన్ సావంత్

# వైట్‌కాలర్ నేరాలు

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగోలేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తుంది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాన్ని కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలో కంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంతపెరిగినా లక్ష్యానికి దూరంగానే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిజాయితీగా దర్యాప్తు చేస్తున్న అధికారుల్లో నిరుత్సాహం, నిస్పృహలను పెంచుతున్నాయి. మొత్తంమీద అధికశాతం కేసులు సకాలంలో శిక్షలు వేయించకపోవడం మరికొన్ని కేసులు వీగిపోవడంతో ఈనేరాలు చేసేవారిలో భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. అందుకే మళ్లీమళ్లీ అదే నేరాలకుపాల్పడుతున్నారు. దీంతోపాటు ఎప్పుడో బ్రిటిష్‌కాలంలో ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు తీసుకువచ్చింది. ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలు, చట్టాలుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలావ్యవహరిస్తారో తెలియంది కాదు. దేశంలో బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారిపోతున్నదేతప్ప నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకున్న సందర్భాలు తక్కువనే చెప్పొచ్చు. కొందరు బాధితులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఎన్నోజరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసినా గత పదేళ్లలో దాదాపు ఇరవై నుంచి ముప్పైవేల కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్, చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకుంటున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసు దృష్టికి వస్తున్నాయి. రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలనుంచి కోట్లాది రూపాయలవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులు ఎందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో మోసంచేసిన పెద్దలెందరో ఉన్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈవిషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయంసంగతి ఎలాఉన్నా కేసులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా దగ్గరకు వచ్చేవాడివా అంటూ సవాలక్ష ప్రశ్నలు కురిపించి మళ్లీపోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని న్యాయస్థానానికి వెళ్లి వసూలు చేసుకోవాలని సలహాలు ఇస్తున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులోనే ఎక్కువసమయం గడిచిపోతున్నది. ఆయా ప్రాంతాల్లో దోపిడీ జరుగుతున్నా అరాచకశక్తులు విజృంభించడంతో పాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతో ప్రజా సమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. దీంతో వైట్ కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. నిరుద్యోగులను మోసం చేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలుచేసుకుంటూ పరారు అవుతున్న దగాకోరులు పెరిగిపోతున్నారు. దీంతోపాటు సైబర్ నేరాలకు అదుపు లేకుండాపోతున్నది. దేశవ్యాప్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్‌వరకు దాదాపుఏడులక్షల నలభైవేల కేసులు నమోదైతే, పదిహేడువందల కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాల్లో శిక్షలుపడినవారు కూడా బయటకు వచ్చి తిరిగి అదే మోసాలకు తెగబడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ నేరాల నియంత్రణలో ప్రత్యేకమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



విద్య వల్ల వినయం, వినయం వల్ల వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వల్ల ధనం, ధనం వల్ల ధర్మం, ధర్మం వల్ల సుఖం వరుసగా లభిస్తాయి.

మహాత్మాగాంధీ



సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.

సిసి.కాల్టన్

# ప్రజావాక్కు



### ఇల్లలకగానే పండుగ కాదు

**తమకు** ఓట్లువేసి అధికారం అందించిన ప్రజలకోసం ముఖ్యమంత్రి ప్రభుత్వాధినేతగా ఎంతో కష్టపడుతుంటారు. వారికోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటారు. నిన్న మొన్నటివరకు జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉండి ప్రజల కోసం పని చేసారు. వారికోసం లెక్కలేనన్ని సంక్షేమపథకాలు అమలుచేశారు. అయినా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. చివరికి అధికారాన్ని కూడా కోల్పోయారు. క ఇప్పుడు చంద్రబాబు వంతు. ఆయన కూడా బాగా కష్టపడతారు. ప్రజల కోసమే పనిచేస్తారు. గతంలో 14సంవత్సరాలముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుకూడా చంద్రబాబు బాగాపనిచేశారు. పని రాక్షసుడిగా పేరు తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశారు. ఎంత బాగా పనిచేసినా 2019 ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయారు. ఐదు సంవత్సరాలకు ఎన్నికల జరగడం పార్టీల మధ్య జయాపజయాలుదోబూచులాడటం ముఖ్యమంత్రులు మారు తుండడం జరుగుతుంటుంది. ఈ ప్రక్రియను ఎవరూ ఆపలేరు.

-మిథునం, హైదరాబాద్

### మితిమీరిన అభివృద్ధే కాలుష్యానికి కారణం

మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం, క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి 2022 వరకు ఈ మూడేళ్లలో దాదాపు 60 లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అందుబాటులో ఉంచాలి

ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతగా యేటా 58 వేల మంది వరకు భారతీయులు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకు మూడింతలకు పైగా సంఖ్యలో శరీరభాగాలు చచ్చుపడి, శాశ్వత అంగవైకల్యానికిలోనై జీవచ్ఛవాల్లా మిగులుతున్నారు. వీటిని నివారించాలంటే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీవీనమ్ అందుబాటులో ఉంచాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### తొలి సంతకం సంబరం

ఎపిలో కొత్తగా కొలువుతీరిన కూటమిసర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తొలిరోజు నుంచి శ్రీకారం చుట్టింది. తొలి సంతకం మెగా డిఎస్సిపైనే అంటూ ఎన్నికల ప్రచారాల్లో చెప్పిన చంద్రబాబు సిఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. యువత భవితను తిరగరాసే డిఎస్సికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులభర్తీపై తొలిసంతకం చేయడంతో డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులుఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, పేదింటి బిడ్డలు ఇంటర్, డిగ్రీ పూర్తికాగానే డిఎడ్, బిఎడ్‌కోర్సుల్లో చేరేందుకు ఆసక్తికరపరుస్తారు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేందుకు ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడేవి. కొన్ని యేళ్లుగా డిఎస్సి నోటిఫికేషన్ లేకపోవడంతో పలు పాఠశాలల్లో టీచర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగ పట్టభద్రులు

నిరుద్యోగ పట్టభద్రులు క్రమంగా పెరుగుతున్నారు. వ్యాపారం ప్రారంభించడానికి అనుభవం, పెట్టుబడి సమస్యగా ఉంటోంది. కొన్ని శాఖల్లో డిజిటల్ వ్యవస్థ పూర్తిగా రావడం వల్ల పోస్టులు బాగా తగ్గుతున్నాయి. వ్యవసాయం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈస్థాయిలో నిరుద్యోగులు తగిన భృతి లేక తల్లి దండ్రులకు భారంగా ఉంటూ కొందరు తప్పుడు విధానాలను అనుసరిస్తున్నారు. ఇది అభివృద్ధి చెందిన సమాజంలో జరగరానిది. పిల్లలపోషణచదువులు భారంగాఅసంతృప్తితో ఉన్నారు. కావున కొత్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హత, వయస్సు, విద్యార్హత ప్రకారం కొంత భృతి ఇవ్వడం ఎంతో అవసరం. ప్రభుత్వం దానిని చేయగలదని ఆశిద్దాం.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి

గ్రంథాలయాలను ఆదివారం తెరిచి ఉంచాలి. ఆరోజు ఉద్యోగులు, విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది. ప్రస్తుతం పోటీ పరీక్షల కొరకు చాలా మంది సిద్ధం అవుతున్నారు. కాబట్టి అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేర సెలవులు తగ్గించి గ్రంథాలయాలను తెరచి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆదివారం కూడా గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి.

-బి. లక్ష్మీనారాయణ, ససనూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ‘ధరణి’ తిప్పలు తప్పేదెన్నడు?

**గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు వళ్ల కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్నవారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటివల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జఠిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు.**

**దామెర్ల సాయిబాబా**

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది పరిష్కరించేవైపు అడుగులు వేస్తామని పాలక పెద్దలు హామీ ఇచ్చి, ఒక కమిటీని కూడా నియమించారు. అయినా అవి నేటికీ కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో వస్తున్న దరఖాస్తుల్లో అధికశాతం ధరణికి సంబం ధించినవే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి దాదా పు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మొన్నటి మార్చినెలలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌తో ఒకటిన్నర లక్షకుపైగా దరఖాస్తులకు పరిష్కారం చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. కానీ మళ్లీ కొత్తగా మరో లక్షకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి అందినట్లు చెపుతున్నారు. ఇలా నెలల తరబడి భూసమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాదినుంచి లక్షలాది రూపాయల లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోయింది. గతంలోనే ఆనాటి ప్రభుత్వం దృష్టికి కూడా ఈ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు ఆనాటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వంలో కీలక బాధ్యత వహిస్తున్న ఉన్నతాధికారి ఒకరు మోకాలొడ్డడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్నట్లుగా తయారైంది. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు తేవాలి. అంతేకాదు ఈ నూతన చట్టాల వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరిస్తారా? తదితర కోణాల్లోకూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చే ముందు రాబోయే సమస్యలగూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడేకాదు గతపాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936నుండి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కులరికార్డు

## ఒక్క మాట

నిర్వహణ కోసం భూమిహక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీలో రూపొందించారు. ఆ తర్వాత హైద రాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు. ఇలాఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కులు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణకు గురైనా ఏమీ చేయలేని నిస్సహాయక స్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈవిషయం చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూ కామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి, ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచణా ధోరణి మారినప్పుడల్లా చట్టంలో మార్పులు చేసుకుంటూపో తూనే ఉన్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉన్నది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనిచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్టంలా రగులుతూనే ఉన్నది. వాటి పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు పాలకపెద్దలు చెప్తున్నాఅవి ఆచరణకు నోచుకోవడంలేదు. ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ భూ వివాదాలకు మూలం పట్వారీ వ్యవస్థ అనే ఆరోపణతో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఆ వ్యవస్థను రద్దు చేసినా ఆజాడ్యం ఇప్పటికీ ఆగలేదని చెప్పొచ్చు. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసు పుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం భూపరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకురావడం వాస్తవమే కావొచ్చు. ఏకగవాక్ష ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఆధార్‌కార్డులో ఒక నెంబర్ పొరపాటు పడినా, పేరులో ఒక అక్షరం పొరపాటున వచ్చినా నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులున్నాయి. కొందరు ఉద్యోగులు చేసిన పొరపాట్లకు అమాయక రైతులు భారీమూల్యం చెల్లించుకొంటున్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకువచ్చారు. గతంలో వందల్లో అయిపోయేపని ఇప్పుడు ఏకంగా వేలేకాదు, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఫలితంగా అవినీతి ఏ మాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న బాగోతం పరిశీలించినా అక్కడ దళారులు ఏ రూపంలో ఉన్నారనే విషయం ఆప్రాంత ప్రజలందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తమ చుట్టూ ఉన్న భజనపరులతో కాకుండా ఇతర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి. గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు ఒళ్లు కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్న వారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజయం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటి వల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జటిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు. •

# పవన విద్యుత్ తయారీలో మన చోటెక్కడ?


**దుంగ జయరామ్**

ప్రపంచ పవన దినోత్సవం అనేది పవన శక్తి ప్రాముఖ్యత, ప్రపంచ ఇంధన అవసరాలను పరిష్కరించడంలో వాతావరణ మార్పులను తగ్గించడంలో దాని సామర్థ్యం గురించి అవగాహన పెంచడానికి జూన్ 15న జరుపుకునే వార్షిక కార్యక్రమం. పవన శక్తిని శుభ్రమైన పునరుత్పాదక, స్థిరమైన శక్తివనరుగా ప్రోత్సహించడం ఈ రోజులక్ష్యం. పవనశక్తి ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియపరచడం ఈనేపథ్యం. విండ్ టర్బైన్ అనునది విద్యుత్తుని తయారుచేసే యంత్రం. దీని వలన చాలా లాభాలున్నాయి. పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. గాలి ద్వారా మాత్రమే పనిచేస్తుంది. గాలి దీని రెక్కల మీదుగా ప్రవహించడం వల్ల జనరేటర్ తిరగడం వలన వచ్చే విద్యుత్ బ్యాటరీలో స్టోర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఆంప్లిపై చేసి గ్రిడ్‌కి తరలిస్తారు. ఇలా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పవన విద్యుత్ అంటారు. ఆఫ్‌షోర్ విండ్ టర్బైన్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి కదిలే గాలి శక్తిని ఉపయోగిస్తాయి. భారతదేశంలో పవన విద్యుత్ అభివృద్ధి డిసెంబరు1952లో ప్రారంభమైంది. విశిష్టపవర్ ఇంజినీర్ అయిన మానెక్లాల్ సంకల్‌చంద్ ఠాకర్ దేశంలో పవన శక్తిని వినియోగించే అవకాశాలను అన్వేషించడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌తో కలిసి ఒక ప్రాజెక్టు ప్రారంభంతోమొదలైంది. భారతదేశంలో పవన శక్తి ఒక ముఖ్యమైన పునరుత్పాదక ఇంధన వనరుగా అభివృద్ధి చెందుతోంది. పవన క్షేత్రాలలో ఏర్పాటు చేయబడిన విండ్ టర్బైన్ల ద్వారా పవనశక్తి ఉత్పత్తి అవుతుంది. మనదేశంలో విద్యుత్ తయారీకి అవసరమైన ఇంధనాలకు డిమాండ్ పెరుగుతోంది. పునరుత్పాదకశక్తి వనరులు క్షీణిస్తున్నాయి. మనదేశంలో విద్యుత్, ఉత్పత్తి, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయ అనువర్తనాలు, పారిశ్రామిక, వాణిజ్య వినియోగం, ఉద్యోగ కల్పన, ఆర్థికవృద్ధి వంటి అనేక ఉపయోగాలు పవనశక్తి వలన కలుగుతున్నాయి. పవన శక్తిని వినియోగించుకోవడానికి భారతదేశానికి మంచి సామర్థ్యం ఉంది. నిరంతరం పెరుగుతున్న విద్యుత్‌ధరలకు శాశ్వత కవచం లాంటిది. అన్నిసాంప్రదాయక విద్యుత్ ప్రాజెక్టులలో పవన విద్యుత్ తయారీకి తక్కువ వ్యయం అవుతుంది. విద్యుత్ శక్తి చౌకైన




మూలం. నిర్వహణ, కార్యాచరణ ఖర్చులు తక్కువ. భారతదేశంలో పవన శక్తిని ఉత్పత్తి చేయడానికి 800 కంటే ఎక్కువ పవన విద్యుత్ ప్లాంట్లు స్థాపించబడ్డాయి. భారతదేశంలో పవన శక్తి సామర్థ్యం చాలాపెద్దది. గ్లోబల్ విండ్‌ఎనర్జీ కౌన్సిల్ ప్రకారం మనదేశంలో పవనశక్తి ఉత్పత్తిఖర్చు ఇతర సాంప్రదాయక విద్యుత్ వనరులతో పోలిస్తే 40శాతం తక్కువగా ఉంది. ఇటీవలి అంచనాప్రకారం స్థూల పవనశక్తి సామర్థ్యం 100 మీటర్ల ఎత్తులో 302 గిగావాట్ నేల మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 695.50 గిగావాట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చైనా, యునైటెడ్ స్టేట్స్ తరువాత మూడవ అతిపెద్ద పునరుత్పాదకఇంధన దేశంగా మనదేశం అవతరించింది. దేశంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పవన శక్తి ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్ పరిమాణం 71,814 మిలియన్ యూనిట్లు. 30 జూన్ 2023 నాటికి దేశం వ్యవస్థాపక పవనశక్తి ఉత్పత్తి సామర్థ్యం 43,773 మెగావాట్లు ఉంటే 31 మార్చి 2024 నాటికి మొత్తం వ్యవస్థాపించిన పవన విద్యుత్ సామర్థ్యం 45.887గిగావాట్లుగా ఉంది. 2029-30 నాటికి 99.9 గిగావాట్లకు పెరిగే అవకాశంఉంది. 2022-23 సంవత్సరానికిగాను ప్రధాన పవనశక్తిని ఉత్పత్తిచేసే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలున్నాయి. కాప్26లో ప్రధానమంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా 2030 నాటికి శిలాజరహిత వనరుల నుంచి 500గిగావాట్లు స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడానికి కేంద్ర నూతన, పునరుత్పాదక విద్యుత్‌శక్తి మంత్రిత్వశాఖ కృషి చేస్తోంది. ఇందులో పవన విద్యుత్ సామర్థ్యం కూడా కలిసి ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన 'రిపోర్ట్ ఆన్ ఆప్టిమల్ జనరేషన్ కెపాసిటీ మిక్స్ ఫర్ 2029-30 వెర్షన్ 2.0ప్రకారం 2029-30 చివరి నాటికి పవనవిద్యుత్ స్థాపిత సామర్థ్యం 99,895గిగావాట్లుగా అంచనా వేశారు. ఇది పర్యావరణ అనుకూలమైనది. పవన విద్యుత్ ఎటువంటి కర్బనఉద్గారాలను ఉత్పత్తిచేయదు. దీంతో గ్రీన్హౌస్ ప్రభావానికి దోహదం చేయదు. మారుమూల ప్రాంతాలు లేదా బలహీనమైన గ్రిడ్‌ఉన్నప్రాంతాల్లో పవనశక్తిని బ్యాటరీలను ఛార్జ్‌చేయడానికి ఉపయోగించవచ్చు. బలమైన ఆధార పడదగిన గాలులు ఎక్కువ సమయంలో అందుబాటులో ఉండే చోటమాత్రమే పవనయంత్రాలు బాగా పనిచేస్తాయి. •

# ప్రభుత్వంలో అన్నీ కుటుంబ పార్టీలేనా?



జి. ఇందిర

ఈ సంవత్సరం అంటే 2024న జరిగిన పార్లమెంట్ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. వీటి ప్రత్యేకత ఏంటి? ఇదివరకు కూడా జరిగాయి కదా అనుకోవచ్చు. కానీ కారణాలు వేరు. మొదట్లో అంటే భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశంలో ఎన్నికలు లౌకిక రాజకీయ సిద్ధాంతపరంగా జరగేవి. రానురాను ఆ లౌకిక రాజకీయ తప్పు దారులు తొక్కటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వంలోని అవినీతి కుంభకోణాల వల్ల 2014 ఎన్నికలలోప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం వచ్చింది. అది హిందూత్వ సిద్ధాంతాన్ని ముందుకు తేవటంలో సఫలీకృతం అయింది. 2019 ఎన్నికలు జాతీయ వాదాన్ని పునరుద్ధరించాయి. లౌకికవాదులు హిందూత్వ సిద్ధాంతం దేశంలోని మెజారిటీ హిందూపరంగా నడుస్తుందనీ మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని వాదిస్తారు. మైనార్టీలు చిన్న చూపుకు, వివక్షకు లోనవుతున్నారు అనేది వారి వాదనలోని ముఖ్యాంశం. ఈసారి పట్టుబట్టి బిజెపి సిద్ధాంతానికి విరుద్ధంగా, మోడీకి విరుద్ధంగా ఏకమై గట్టిపోటీ ఇచ్చారు. బిజెపి తమను తాము ఎక్కువగానే ఊహించి, ఈసారి ఎలాగైనా 545 సీట్లు ఉన్న పార్లమెంటులో నాలుగు వందలకుపైగా తెచ్చుకోవాలి అని టార్గెట్ పెట్టుకుంది. అన్నిసీట్లు ఒకపార్టీకి వస్తే అది రాజ్యాంగంలో ఎన్ని మార్పులైన తేవచ్చు. ఎన్ని బిల్లులైనా ప్రతిపక్షాల ప్రమేయం లేకుండా పాస్‌చేయవచ్చు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రతిపక్షం, పాలక పక్షం. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యమే ఉండదు. అలాంటప్పుడు ప్రతిపక్షం అంటూ అడుగంటిపోతే పాలకపక్షం నిరంకుశంగా ప్రవర్తించడానికితావుంది. అందుకేనేమో ఈ 2024 ఎన్నికలలో ప్రజలు దగ్గరదగ్గరగా పాలకపక్షం అయిన బిజెపికి, ప్రతిపక్షం అయిన ఇండియా కూటమికి ఇంచుమించుగా ఒకే స్థాయిలో వారి ఓటుతో గెలిపించారు. అందుకే ఈసారి ఎన్నికల్లో 'ప్రజాస్వామ్యం గెలిచింది' అని అందరూ ముక్త కంఠంతో అంటున్నారు. ఈసారి ఎన్నికలలో ప్రధాని మోడీ రెండు అంశాలను తెరపైకి తెచ్చారు. వాటిలో ఒకటి అవినీతి, రెండవది కుటుంబ రాజకీయాలు. మనదేశంలో చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రాలన్నింటిలోనూ వారసత్వ కుటుంబ రాజకీయాలే. కుటుంబ రాజకీయాలు అంటే ఒక కుటుంబంలో వారే ప్రముఖంగా ఉండి, పగ్గాలు వారి చేతులలోనే ఉంచుకుని పార్టీని నడిపి



స్తారు. ఇది ఒక రకంగా అప్రజాస్వామికం. ఎందుకంటే రాజకీయ పార్టీలు అనేవి, కుటుంబాలకు అతీతంగా, ఉన్నత ఆశయాలతో రాజకీయాలలో ఉండాలనే వ్యక్తులతో స్థాపించబడాలి. నడపబడాలి. మీరే ఆలోచించండి. స్వాతంత్ర్యం రాకపూర్వం, కాంగ్రెస్‌పార్టీ కొంతమంది ఆలోచనాపరమైన వ్యక్తులతో స్థాపించబడింది. అది ఒక సంస్థగా ఉండేది. అది అప్పటిలో రాజకీయాలు చేసిన బ్రిటిష్‌వారితో పోరాడి, నిస్వార్థంతో, సమైక్య దృక్పథంతో ఉండేది. మరి ఇప్పటి కాంగ్రెస్ అలావుందా? అప్పటిలో కాంగ్రెస్ సంస్థాగతమైనది. ఇప్పుడు అది ఒక రాజకీయ పార్టీ. అన్ని రాజకీయ పార్టీలలో ఉండే లొసుగులే దానిలోనూ ఉన్నాయి. మన దేశంలో కుటుంబపార్టీలలో జాతీయ కాంగ్రెస్‌తో మొదలుకుని ఇంచుమించూ అన్ని రాష్ట్రాలలోనూ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్. ఆర్‌సిపి, టిడిపి, తమిళనాట డిఎంకె, కర్ణాటక జెడియస్, మహారాష్ట్రలోని శివసేన, యన్‌సిపి, ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీ, బిఎస్‌పి, సిజెపి, ఆర్‌సిడి బీహార్‌లోని ఆర్‌జెడి, బెంగాల్‌లోని టియమ్‌సి, వగైరా చాలా పార్టీలు రాజకీయ కుటుంబాలు నడిపేవే. అవినీతి, కుటుంబ పాలన అనే అస్త్రాలను ప్రధాని మోడీ వాడినప్పటికీ వాటి ప్రభావం ఈ ఎన్నికలలో తక్కువే. చివరికి మోడీ ఈ విషయాన్ని గ్రహించి హిందూత్వ సిద్ధాంతాన్ని తెరపైకితెచ్చారు. కానీ మీరే ఆలోచించండి. ఈ కుటుంబ రాజకీయాలు ఎంత మన రాజకీయ వ్యవస్థలో కూరుకుపోయి ఉన్నాయి. అంటే చివరికి ఇప్పుడు ఏర్పడిన మోడీసర్కార్ (3.0)లో కుటుంబ పార్టీల బలం చాలా ఉంది. తెలుగుదేశం పార్టీ, చిరాగ్ పాశ్వాన్ పార్టీ అయిన యల్‌జెపి, జయంత్ చౌదరి (చౌదరీ చరన్‌సింగ్ మనవడు) పార్టీఅయిన ఆర్.ఎల్.డి అన్నీకుటుంబ రాజకీయ పార్టీలే. వాటి మద్దతుతోనే మోడీ మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇదే విడ్డూరం. అంతే కాదు, అవినీతిలో కూరుకున్న అనేకులను బిజెపి తమ పార్టీలోకి ఆహ్వానించింది. వారిని అక్కున చేర్చుకోవడంతో అవినీతిపై ఉక్కుపాదం మోపుతుంది మా ప్రభుత్వం అనటం కొంతవరకు హాస్యాస్పదమైనది. ఈ ఎన్నికలలో విపక్షాలు అనేక కష్టాలను అంటే అంగ, అర్థబలాలు లేక ఎదుర్కొన్నప్పటికీ పాలకపక్షం వారిని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ, ప్రజల మన్ననలను ఒకింత గెలుచుకున్నాయి. మేముకూడా పాలక పక్షానికి దీటుగా విజయం సాధించాము అనేలాగా సీట్లు తెచ్చుకున్నాయి. ఆ దర్జా వారికి ప్రజలు కల్పించారు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యం సమతుల్యమైన ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఏదిఏమైనా ప్రధాని మోడీ పరిపాలనలో దిట్ట. రామమందిరం అయోధ్యలో కట్టించడం కానీ, ఆర్టికల్ 370ని రద్దు చేయడం కానీ ప్రధాని మోడీ వల్లే జరిగాయి. ఇకపై మోడీప్రభుత్వం అన్ని రాజకీయపార్టీలను సంప్రదించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతుందని ఆశిద్దాం. •

# మహారాష్ట్ర మిత్రులమధ్య పెరుగుతున్న అంతరాలు

## ఆర్ఎస్ఎస్ పత్రిక కథనంపై ఎన్సీపీ ఆగ్రహావేశాలు



**ముంబయి, జూన్ 14:** మహారాష్ట్రలో బిజెపి మిత్ర పక్షాల మధ్య మాటలయుద్ధం చెలరేగింది. ఆర్ఎస్ఎస్ పరిధిలోని ఆర్గనైజర్ పత్రికలో వచ్చిన కథనంపై ఎన్సీపీ అజిత్‌వర్గం మండిపడింది. బిజెపి ఎన్నికల్లో అజిత్‌ఫవార్‌ఎన్సీపీతో కలిసి వెళ్లకపోతే మంచి జరిగి ఉండేదని వెల్లడించింది. ఇండియా బ్లాక్ 30 స్థానాలను ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో గెలుచుకుంది. బిజెపి మిత్రపక్షాలు కేవలం 17 స్థానాలకే పరిమితం అయితే ఎన్సీపీ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. మహారాష్ట్ర వాస్తవానికి లోక్‌సభలో 48 స్థానాలను కలిగి ఉంది. ఉత్తరప్రదేశ్ 80 సీట్ల తర్వాత రెండోస్థానాలో మహారాష్ట్ర ఉంటుంది. బిజెపి ఇటీవలే ఒక సర్వేను అంతర్గతంగా నిర్వహించింది. ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తేనే మరిన్ని స్థానాలు గెలుచుకోగలమని భావిస్తోంది. సీనియర్ ఆర్ఎస్ఎస్ నాయకుడు బిజెపి అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీతో కలిసి వెళ్లడం అనేది తప్పుడు సలహా ఇచ్చినట్లవుతుందని విశ్లేషించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ తప్పుడు సలహాతోనే బిజెపి పోటీ చేసిందని, అందువల్లనే బిజెపి మద్దతుదారులు ఎంతోమంది నిరాశకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏళ్లతరబడి పోరాటంచేసిన మనం మళ్లీ అదే పంథాకు వెళ్లడమేమిటని, ఆర్ఎస్ఎస్ రతన్ శార్దా తన వ్యాసంలో విశ్లేషిస్తూ బిజెపి తన బ్రాండ్ వాల్యూను తనే తగ్గించుకుందన్నారు. అయితే ఎన్సీపీ నేత ప్రఫుల్‌పటేల్ మాట్లాడుతూ ఈ వ్యాసం వల్ల మిత్రులిద్దరిలోను పొరపొచ్చాలున్నాయని భావించలేమన్నారు. బిజెపి వైఖరిని ఒక వార పత్రిక కథనం ప్రతిబింబించదన్నారు. అయినా ఆ వ్యాసకర్తకూడా ఆ రీతిలో వ్యాసాన్ని మలచకూడదన్నారు. ఎన్సీపీ యువజన నేత సూరజ్ చవాన్ మాట్లాడుతూ బిజెపి మంచిగా పనిచేస్తే ఆ క్రెడిట్ ఆర్ఎస్ఎస్‌కు ఇస్తారని, ఓటమి వస్తే అజిత్‌పవార్‌ను ఎద్దేవాచేస్తారన్నారు. బిజెపినేత ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనందరికీ తండ్రి స్థానంలో ఉన్న సంస్థ అని ఆర్ఎస్ఎస్‌పై వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. ఆ సంస్థపై సూరజ్ అలా మాట్లాడకూడదన్నారు. ఎన్సీపీపై బిజెపి ఎప్పుడూ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో సహాయ మంత్రిపదవిని ఎన్సీపీ నిరాకరించిన తర్వాత రెండుపార్టీలమధ్య వాగ్వాదాలు తారస్థాయికి చేరుతున్నాయి. కేబినెట్ బెర్త్ మాత్రమే కావాలంటూ ఎన్సీపీ ప్రఫుల్ పటేల్, అజిత్‌పవార్ ఇద్దరూ కూడా పట్టుబట్టారు. ఎన్సీపీ పరంగా పటేల్ కేంద్ర మాజీ కేబినెట్‌మంత్రి అని సీనియర్‌నేత అని ఇపుడు జూనియర్ మంత్రిపదవి అంటే ఎలా తీసుకుంటామని అజయ్ ప్రకటించారు. అయితే కొంతసమయం వేచి ఉంటామన్నారు. పటేల్ కూడా మాట్లాడుతూ తాను గతంలో కేబినెట్ మంత్రిగా పనిచేసానని ఇపుడు సహాయ మంత్రిగాచేయడం పదవి హోదాను తగ్గించడమేనన్నారు. ఇపుడు తాజాగా అక్టోబరులో జరిగే సర్వేలు రెండుపార్టీలమధ్య అగాధాన్ని పెంచుతున్నాయి. ఈలోగా వెళితేనే కనీస మెజార్టీ లభిస్తుందని చెపుతున్నారు. ఏక్‌నాథ్ షిండే శివసేనతో మాత్రమే వెళ్లితే ఎలా ఉంటుందన్న సర్వేలు కూడా చేసారు. ఇపుడు ఎన్సీపీతో టైఅప్ కొనసాగించాలా వద్దా అన్న అంశంపై బిజెపి సమగ్ర సర్వేచేస్తోంది.

## సిఎం, డిప్యూటి సిఎంలు ముచ్చటపడిన రేమాండ్స్ రోల్స్‌రాయిస్ ఔట్‌డేటెడ్ లగ్జరీ కారు



**ముంబయి, జూన్ 14:** ముంబయి కోస్టల్‌రోడ్ రెండోదశ ప్రాజెక్టుప్రారంభోత్సవం సందర్భంగా రేమండ్‌ఛైర్మన్ గౌతమ్ వి సింఘానియా వద్ద ఉన్న వింటేజ్‌కారులో ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం, డిప్యూటి సిఎంలు కారు నంబరు ప్లేటులో తప్పులు ఉండటం గమనించలేదు. సీఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు 94 ఏళ్లనాటి వింటేజ్ రోల్స్ రాయిస్‌లో ఎంసిఆర్ రూటులో కొద్దిదూరం ప్రయాణించారు. ఈ సమాచారం తెలుసుకున్న థాణె సోషల్ వర్కర్ బిను వర్గీస్ రోల్స్ రాయిస్ 20/25 సేకరించి ఆర్టీఓ అధికారులకు సహకరించారు. ఓపెన్‌టాప్ కారు అక్రమంగా రోడ్లపై నడుస్తోందని ఆర్టీఓకు సమాచారం ఇచ్చారు. రోల్స్ రాయిస్ ఫిట్‌నెస్ వాలిడిటీ కూడా 2024 జనవరితోనే ముగిసింది. పన్నులు కూడా 2022 ఏప్రిల్‌వరకే చెల్లించారు. బీమా 2023 జనవరితోనే ముగిసింది. 2022 సెప్టెంబరు తర్వాత ఎలాంటి పియుసి కూడా లేదని తేలింది. ఈ రోల్స్ రాయిస్ పత్రాలను రెండేళ్లు గడిచినా మహారాష్ట్రనుంచి తెలంగాణకు బదిలీకాలేదు. అలాగే రెండేళ్లయినా ఎన్ఓసి తీసుకోలేదని నంబర్‌ప్లేట్‌పైనా ఎంహెచ్ 04జెయు 4733గా మాత్రమే ఉంది. ఈ నంబరు ఒక ట్రక్కుకు సంబంధించిందని తేలింది. దీన్నిబట్టిచూస్తే రోల్స్ రాయిస్ అక్రమంగా రోడ్లపై తిరుగుతున్నట్లు ధృవీకరించారు. టాప్ లెవెల్ వివిఐపిలను తీసుకువెళ్లినా ఎలాంటి చట్టపరమైన నిబంధనలు భర్తీచేయకుండా ఒక లావారిస్‌గానే తిరుగుతోందని సోషల్ వర్కర్ వర్గీస్, ఆర్టీఓ అధికారులు పేర్కొన్నారు. రేమాండ్‌గ్రూప్ అధికారులు కూడా ఈ సమాచారం రేమాండ్స్ అధినేత ప్రస్తుతం యూరోప్‌లో ఉన్న సింఘానియాకు చేరవేసారు. అలాగే ఆయన కూడా వెంటనే ఆర్టీయే అధికారులతో క్రాస్ చెక్ చేయాలని కోరారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ఐఎ విస్తృత సోదాలు

**న్యూఢిల్లీ, జూన్ 14:** ఛత్తీస్‌ఘర్‌లోని నిషేధిత సిపిఐ మావోయిస్టుసంస్థ ఓవర్‌గ్రౌండ్ వర్కర్లు పనిచేస్తున్నారన్న సమాచారంతో ఎన్ఐఎ రాష్ట్రంలో పలుచోట్ల దాడులునిర్వహించింది. ఈ దాడుల్లో అనేక మొబైల్‌ఫోన్లు 2.98 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ అనుమానితుల ఆవరణలన్నింటిపైనా దాడులు చేసారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు మెయిన్‌పూర్, నౌపడా డివిజన్ యూనిట్‌పరిధిలోనే ఈ వర్కర్లుపనిచేస్తున్నట్లు సమాచారం. ఎన్ఐఎ బృందాలు ఆరుగురు అనుమానితుల ఇళ్లల్లో విస్తృత సోదాలునిర్వహించారు. బడేగోబ్రా గ్రామంలో ఈ తనిఖీలు జరిగాయి. గరియ బంద్ జిల్లాలోని మణిపూర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈగ్రామం ఉంది. 2023 ఎన్నికల సమయంలో ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ 615 బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్ ఈ నిషేధిత సంస్థ జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడ్డాడు. 2024 ఫిబ్రవరిలో ఎన్ఐఎ ఈ కేసు దర్యాప్తుచేపట్టింది. నిషేధిత సిపిఐ మావోయిస్టు కార్యకర్తలే ఈ ఘాతుకానికిపాల్పడినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది.

# బందీల విడుదలకు ఇజ్రాయెల్ అండర్‌కవర్ ఆపరేషన్



**గాజా, జూన్ 14:** గాజాలో హమాస్ బందీలుగా ఉన్న ఇజ్రాయిలీలను గుర్తించేందుకు ఇజ్రాయెల్ వేగులు అండర్‌కవర్ ఆపరేషన్‌చేసారు. గాజాకు వెళ్లి బందీలను గుర్తించేందుకు ప్రాణాలకు తెగించారు. న్యూసీరత్‌లో బందీలు ఉన్నట్లు తెలుసుకున్న ఇజ్రాయిల్ శక్తులు వారిని రక్షించేందుకు ముందు ఆప్రాంతంలోని భవనాలన్నింటిపైనా రిహార్సల్స్ నిర్వహించారు. న్యూసీరాత్ శరణార్థి శిబిరం గాజాస్ట్రిప్ మధ్యలో ఉంది. అది పాలస్తీనా ప్రాదేశిక పరిధిలో ఉంది. ఈ శిబిరం చుట్టు అనేక మార్కెట్లు ఉంటాయి. అక్కడే హమాస్ ఇజ్రాయిలీ మహిళ నోవా అర్గామణిని బందీగా ఉంచారు. ఆమెతోపాటు మరో ముగ్గురు బందీలు ఆ ప్రాంతంలో ఉన్నారు. ఇజ్రాయిల్‌కమాండోలు ఈ శిబిరంపై మెరుపుదాడిచేసి అందరినీ రక్షించారు. ఉదయం 11 గంటలకు రక్షణ చర్యలుప్రారంభించారు. ఇజ్రాయిల్ సైనికులు అపార్టుమెంట్‌లోకి చొరబడ్డారు. అర్గామణిని చేరి మిమ్మల్ని రక్షిస్తున్నామని చెప్పారు. అలాగే అల్మాగ్ మీర్‌జాన్ ఆండ్రే కోజ్‌లోవ్, ష్లోమీ జివ్ ముగ్గురినీ కూడా రక్షించారు. ఈఆపరేషన్‌లో వేలాదిగా బలగాలు, అధునాతన సాంకేతికపరిజ్ఞానం డిజిటల్ డేటా, డ్రోన్ ఫుటేజి, కమ్యూనికేషన్లలోకి చొరబడి మొత్తం సమాచారం సేకరించి బందీల ప్రాంతాన్ని గుర్తించారు. 1976లో ఉగాండాలో నిర్వహించిన కౌంటర్ టెర్రిరిజమ్ ఆపరేషన్ తరహాలోనే నిర్వహాఇంచారు. ఆనాడు ఎయిర్‌ఫ్రాన్స్ విమానాన్ని టెల్ అవీవ్‌నుంచి పారిస్‌కు వెళ్లే విమానం హైజాక్‌చేసారు. ఆనాడే ఉగాండాలో ఈ యాంటీ టెర్రర్ ఆపరేషన్ ఇజ్రాయిల్ విజయవంతంగా నిర్వహించింది. ఇజ్రాయిల్ ఆర్మీచీఫ్ ఐడిఎఫ్ చీఫ్ హెర్జీ హాలేవి ఇతర ఉన్నతస్థాయి అధికారులు కమాండ్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఒక పౌర వాణిజ్య వాహనం తరహాలో ట్రక్కులో అండర్‌కవర్ కాప్స్ వెళ్లారు. మరోపక్క తెల్లటి మెర్సిడిస్‌ను ఫర్నిచర్‌తో నింపారు. టార్గెట్‌ప్రాంతానికి తరలివెళ్లాయి. హటాత్తుగా గన్‌ఫైర్ కనిపించింది. హమాస్ మిలిటెంట్లతో ఇజ్రాయిల్ అండకవర్ కాప్స్ తెగబడి పోరాడారు. ఈ ఆపరేషన్‌లో 270 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఇరువైపులా జరిగిన కాల్పులవల్లనే పౌరులు చనిపోయినట్లు తేలింది. బందీలను సురక్షితంగా తరలించారు. 251 మందిని హమాస్ బందీలుగా పట్టుకున్నారు. ఏడుగురిని ఇజ్రాయిలీ సైనికులు సురక్షితంగా విడుదలచేసారు. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ హమాస్ దక్షిణ ఇజ్రాయిల్‌లో జరిపిన దాడులవల్లనే 1189 మంది ఇజ్రాయిలీపౌరులు మరణించారు. 252 మందిని బందీలుగా పట్టుకున్నారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ నిరంతర దాడులకు తెగబడింది. గాజా ఆరోగ్యశాఖప్రకారం ఇప్పటివరకూ 37,232 మంది చనిపోయారని, ఎక్కువశాతం పాలస్తీనా పౌరులేనని వెల్లడించింది.



## 2.61%కి పెరిగిన టోకుధరల సూచీ

**న్యూఢిల్లీ,జూన్ 14:** టోకుధరలసూచీ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడోనెలలో కూడా పెరిగింది. మేనెలలో 2.61 శాతంగా ఉంది. ఆహార ధరల్లో పెరుగుదలే ఇందుకు కారణమని స్పష్టం అయింది. ప్రత్యేకించి కూరగాయలు, తయారీరంగ ఉత్పత్తుల్లోధరలు పెరిగాయి. అంతకుముందునెలలో ద్రవోనయల్బణం 1.26శాతంగా నెలకొంది. గత ఏడాది మేనెలలో మైనస్ 3.61గా నమోదయింది. అదే ఈఏడాది మేనెలలోచూస్తే ఆహార ఉత్పత్తులు, ముడి చమురు, సహజవాయువు, ఖనిజనూనెలు, ఇతర తయారీరంగ ఉత్పత్తులు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణంపెరిగిందని కేంద్ర వాణిజ్యశాఖ వెల్లడించింది. ఆహార ఉత్పత్తులపరంగా 9.82శాతంపెరిగింది. అదే ముందునెలలో 7.74శాతంగా ఉంది. కూరగాయలధరలు 32.42 శాతంగా ఉన్నాయి. ముందునెలలో 23.60శాతంనుంచి గణనీయంగాపెరిగాయి. అలాగే ఉల్లి ధరలు కూడా 58.05శాతంపెరిగితే ఆలుగడ్డలు 64.05శాతంపెరిగినట్లు తేలింది. ఇక పప్పుదినుసుల ద్రవ్యోల్బణం 21.95 శాతంగా మేనెలలో నమోదయింది. ఇక ఇంధనం, విద్యుత్‌పరంగా ద్రవ్యోల్బణం 1.35 శాతంగా ఉంది. ఏప్రిల్‌లో 1.38శాతం కంటే స్వల్పంగా తగ్గింది. తయారీరంగ ఉత్పత్తుల పరంగా ద్రవ్యోల్బణం 0.78శాతంగా ఉంది. ఏప్రిల్ నెలకంటే స్వల్పంగా పెరిగింది. రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలకు విరుద్ధంగా టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఉన్నట్లు తేలింది. రిజర్వు బ్యాంకు రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలనే మానిటరీ పాలసీ అధ్యయనంలో ప్రామాణికంగా తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఏడాది కనిష్టానికి అంటే 4.75శాతంగా మేనెలలో నమోదయింది. అందువల్లనే ఆర్బీఐ రెపోరేట్లను ఈసారి కూడా స్థిరంగానే కొనసాగించింది.

# కుటుంబ నియంత్రణపై యోగి సర్కార్ అవగాహన జాతా

## సాస్, బేటి, బహూ సమ్మేళన్‌లతో జనంలోకి...



**లక్నో,జూన్ 14:** జనాభా స్థిరీకరణ కార్యాచరణను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ప్రారంభిస్తోంది. సామూహిక కుటుంబ నియంత్రణ కార్యక్రమం కిందనే వీటిని నిర్వహిస్తోంది. ఈనెల 27వ తేదీనుంచి జులై 10వ తేదీవరకూ విధిగా కొనసాగించాలని యోగి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సారథి వాహన్, సాస్ బేటా బహు సమ్మేళన్ వంటి కార్యక్రమాలుచేపట్టి ప్రజల్లో అవగాహన పెంచేందుకు చైతన్య జాతాలు నిర్వహిస్తోంది. ఆ తర్వాత మూడోదశ కార్యక్రరమం కింద జులై 11వ తేదీనుంచి 24వ తేదీవరకూ నిర్వహిస్తారని తేలింది. ఈ పక్షోత్సవాల్లో కుటుంబ నియంత్రణకు అందుబాటులో ఉన్న అన్ని పద్ధతులపట్ల అవగాహన కల్పిస్తారు. అర్హులైన, కుటుంబ నియంత్రణకు ముందుకువచ్చే వారికి వారికి నచ్చిన పద్ధతిలో కుటుంబ నియంత్రణ చేయించుకునే అవకాశం కల్పిస్తారు. ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ జనాభా స్థిరీకరణ చేపడుతోంది. జులై 11వ తేదీ ప్రపంచ జనాభా దినంగా పరిగణిస్తారు. అప్పటివరకూ ఈ ప్రచారజాతాలను నిర్వహించి జనాభా స్థిరీకరణపై ప్రజల్లో అవగాహన పెంచాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. వైద్యఆరోగ్యశాఖప్రిన్సిపల్ కార్యదర్శి పార్థసారథి సేన్ శర్మ ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, చీఫ్ మెడికల్ అధికారులకు లేఖలు రాసారు. సాలీనా ఈ కార్యక్రమం విధిగా నిర్వహిస్తామని, అధికారులు, ఆరోగ్యకార్యకర్తలు, జనాభా కూడా విస్తృత భాగస్వామ్యంతో ఈజాతా నిర్వహిస్తామని మిషన్ డైరెక్టర్ డా.పింకీ జోవెల్ తెలిపారు. యుపిలో మొత్తం ఫలదీకరణ రేట్ 2.7 శాతంనుంచి 2.4కు తగ్గింది. ఈ జననాలరేటును కూడా తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలవుతోంది. ఈసారి జనభా పక్షోత్సవానికి వికసిత్‌భారత్‌కి నయా పెహచాన్, పరివార్ నియోజన్ హార్ దంపతికి షాన్ అన్న థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గర్భధారణ గడువు పెంచుకోవడం వల్ల తల్లి పిల్లలకు కూడా క్షేమంగా ఉంటుందన్న అవగాహన చేపట్టనున్నారు.

తాత్కాలిక కుటుంబని యంత్రణ పథకాలు అంతారా, వారంరోజుల పాటు వేసుకునే ఛాయా, పిపిఐయుసిడి, పోస్ట్ అబార్షన్ కాంట్రసెప్టివ్స్, కాపర్‌టి, మాలా ఎన్, అత్యవసర కాంట్రసెప్టివ్ పిల్స్, కండోమ్‌లు వంటివాటిపై అవగాహన పెంచే కార్యక్రమాలు ఈపక్షం రోజుల్లో చేపట్టనున్నారు.

# నేతలంతా ఓవైపు.. బైడెన్ మరోవైపు: అధ్యక్షుడి వ్యవహారశైలి వైరల్!



**రోమ్, జూన్ 14:** ఇటలీలోని అపూలియా ప్రాంతంలో జి-7 సదస్సు జరుగుతోంది. ఈ గ్రూపు సభ్యదేశాల అధినేతలతో పాటు పలు ఆహ్వానిత దేశాల నాయకులు దీనికి హాజరయ్యారు. మన ప్రధాని నరేంద్రమోడీ గురువారం రాత్రే ఇటలీలో అడుగుపెట్టారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తన వ్యవహారశైలితో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? జి-7 సదస్సుకు వచ్చిన నేతలంతా గ్రూప్ ఫొటోకు పోజు ఇచ్చారు. ఆ సమయంలో బైడెన్ మాత్రం నేతలు ఉన్నవైపు కాకుండా మరోవైపు తిరిగి, ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా ముందుకువెళ్లారు. అలాగే ఎవరితోనూ మాట్లాడుతూ కనిపించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఆ నిల్చున్న వైపు ఎవరూ లేరు. ఎంతసేపటికీ ఆయన గ్రూపు ఫొటో దిగేందుకు రాకపోవడంతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని వెళ్లి ఆయనను తీసుకువచ్చారు. దీంతో 81యేళ్ల బైడెన్ నేతలతో కలిసి ఫొటో దిగారు. ఈ ఘటనను వీక్షించిన నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

కొన్నాళ్ల క్రితం వైట్‌హౌస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడి ప్రవర్తన ఇలాగే ఉంది. ఆయన చుట్టూ ఉన్నవారంతా అక్కడ వినిపిస్తున్న సంగీతానికి తగ్గట్టుగా కాలుకదుపుతుంటే.. బైడెన్ మాత్రం కొంతసేపు అలాగే నిల్చుండిపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ఇలాంటి దృశ్యాలు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో లోపాలను గుర్తించినట్లు గతంలో ఒక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా 'మసక'గా 'మబ్బు'గా ఉందని నివేదిక పేర్కొంది.

# అయోధ్య రామమందిరాన్ని పేల్చేస్తాం: జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరిక



**లక్నో, జూన్ 14:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరానికి ఉగ్రముప్పు పొంచి ఉంది. తాజాగా ఈ ప్రసిద్ధ ఆలయానికి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ నుంచి బెదిరింపులు వచ్చాయి. అయోధ్య రామ మందిరాన్ని కూల్చేస్తామంటూ పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరించినట్లు ఓ ఆడియో సందేశం లీక్ అయ్యింది. రామ మందిరంపై బాంబులతో దాడి చేస్తామంటూ ఆ ఆడియోలో ఉన్నట్లు జాతీయ మీడియా తాజాగా వెల్లడించింది. జైషే సంస్థ హెచ్చరికలతో అయోధ్య పోలీసులు అప్రమత్తం అయ్యారు. రామాలయం పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు రామ మందిరానికి ఇలా బెదిరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. 2023 లోనూ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ నుంచా బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే ఆ తర్వాత ఆ బెదిరింపులు బూటకమని తేలింది. అంతకుముందు 2005లో రామమందిరంపై జైషే మహ్మద్ సంస్థ దాడికి పాల్పడింది. పేలుడు పదార్థాలు నింపిన జీపుతో మందిరం వద్ద విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనతో అప్పట్లో దేశ రక్షణపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా జైషే మహ్మద్ ఆడియో హెచ్చరికను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేశారు.



# ఉక్రెయిన్‌కు రూ.4.17లక్షల కోట్ల రుణం!

**బోర్గో ఇగ్నాజియా,జూన్ 14 :** రష్యాతో యుద్ధంలో భీకరంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కు మరింత అండగా నిలిచేందుకు జీ7 దేశాలు ముందుకొచ్చాయి. ఆ దేశానికి రూ.4.17 లక్షల కోట్ల రుణం ప్యాకేటజీ అందించాలని నిర్ణయించారు. వివిధ దేశాల్లో స్తంభింపజేసి రష్యా ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం నుంచి వచ్చే ఆదాయం, వడ్డీ నుంచి ఈ నిధులను సమకూర్చాలని తీర్మానించాయి. ఇటలీలో జీ7 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైన వేళ ఈ మేరకు కీలక పరిణామం చోటు చేసుకుంది. రష్యాపై ఆంక్షల కారణంగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో దాదాపు 21.72 లక్షల కోట్ల విలువైన ఆ దేశ ఆస్తులు స్తంభింపజేసి ఉన్నాయి. వాటిలో అత్యధికం ఐరోపా దేశాల్లోనివే. సాంకేతికంగా చట్ట పరంగా సమస్యలు తలెత్తకుండా ఆ ఆస్తుల నుంచి నిధులు ఎలా సమకూర్చాలన్నదానిపై జీ 7 దేశాలు విస్తృతంగా సమాలోచనలు జరపనున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగి భారీ విధ్వంస సృష్టించినందుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభింపజేసిన ఆ దేశ ఆస్తులపై ఆకాంక్షలను తొల గంచకూడదని అమెరికా, ఐరోపా దేశాలు నిర్ణయించాయి. తాజా రుణప్యాకేజీలో భాగంగా తొలి విడత నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు పైయుద్ధానికి దిగి భారీ విధ్వంసం సృష్టించినం దుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభిం పజేసిన ఆ దేశ ఆస్తులపై ఆంక్షలను తొలగిం చకూడదనీ అమెరికా ఐరోపా దేశాలు నిర్ణయించాయి. తాజా రుణ ప్యాకేజీలో భాగంగా తొలి విడద నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు అందనున్నాయి. శుక్రవారం దీనిపై సంయుక్త ప్రకటన వెలువడనుంది.'జీ7లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, ఆమె రికా సభ్యదేశాలు. ఉక్రెయిన్‌కు సైనికేతర సా యం కింద తాము సొంతంగా 31 కోట్ల డాలర్లు అందజేయనున్నట్లు బ్రిటన్ ప్రధాని ప్రకటించారు.

## స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ప్రతినిధి బృందం

### ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడి ధన్యవాదాలు

**రోమ్,జూన్ 14:** స్విట్జర్లాండ్‌లో ఉక్రెయిన్‌పై జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు భారత్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని పంపించాలని ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ విజ్ఞప్తిచేసారు. గ్రూప్7 సదస్సు సందర్భంగా కలుసుకున్న నేతలంతా కూడా ఈ సదస్సుకోసం జరుగుతున్న ఏర్పాట్లపైనా సమీక్షచేసారు.

ఈ సదస్సుకు సుమారు 100కుపైగా దేశాలు హాజరు అవుతాయని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. అలాగే భారత్‌కూడా ఈ సదస్సుకు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాన్ని పంపించేందుకు ప్రధాని మోడీ సుముఖత వ్యక్తం చేయడంపట్ల జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్ రష్యా దండయాత్రను వెంటనే నిలిపివేసి శాంతిచర్చలను షురూ చేయాలని ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఐక్యరాజ్యసమితితో సహా అన్ని దేశాలు కోరుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే స్విట్జర్లాండ్‌లో అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు.

# కేరళ చేరుకున్న 45 మంది భారతీయుల మృతదేహాలు!



## కువైట్ అగ్నిప్రమాదం

**కొచ్చి, జూన్ 14 :** కువైట్ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భారతీయు మృతదేహాలు ఈ ఉదయం కేరళకు చేరుకున్నాయి. వాయుసేన విమానంలో వాటిని తరలించారు. కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుదన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఈ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సరేష్‌గోపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కే. సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన విమానం నిన్ననే కువైట్ చేరుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు.

ఎపికి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలినవారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.

# మధ్యప్రదేశ్‌లో భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్‌ట్రాలీ బోల్తా

## నలుగురు మృతి, 20 మందికి గాయాలు



**భోపాల్, జూన్ 14:** భక్తులను ఆలయానికి తీసుకెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలతోసహా నలుగురు మరణించారు. పిల్లలతో సహా 20 మంది గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని దాతియా జిల్లాలో ఈ ప్రమాద ఘటన జరిగింది. కొందరు భక్తులు రతన్‌గఢ్ మాతా మందిరానికి ట్రాక్టర్ ట్రాలీలో వెళ్తున్నారు. శుక్రవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో మైథానపాలి ప్రాంతం సమీపంలో ఆ ట్రాక్టర్ అదుపు తప్పింది. 15 అడుగుల కల్వర్టులోకి దూసుకెళ్లింది. దీంతో ట్రాక్టర్‌తోపాటు ట్రాలీ బోల్తా కొట్టాయి. ఆ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలు మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పిల్లలతోసహా 20 మందిని పలు ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇటలీపార్లమెంటులో ఎంపిల ముష్టిఘాతాలు

**రోమ్, జూన్ 14:** అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన జి7 సదస్సు జరుగుతున్న వేళ ఇటలీ పార్లమెంటులో ఎంపిలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులకు పాల్పడటం, ఒకరినొకరు తోసు కోవడంవంటి సంఘటలు ఇటలీ పార్లమెంటు ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఛాంబర్ ఆఫ్ డిప్యూటీస్ పరంగా ఓటింగ్ జరిగే ప్రక్రియలోనే ఈ వాగ్వాదం పెరిగింది. ఇటలీలోని పలు ప్రాంతాలకుగ్రేటర్ స్వయంప్రతిపత్తి కల్పించే బిల్లుపైనే ఎంపిలమధ్య వాగ్వాదం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు లినయోనార్డో డోన్నో ఇటాలియన్ పతాకాన్ని మంత్రి రోబర్టో కాల్డెరోలికి ఇచ్చేందుకుప్రయత్నించారు. డోన్నో మంత్రివద్దకు వెళ్లి పతాకం ఇస్తుండగా మంత్రి కాల్డెరోలి తిరస్కరించారు. కొద్దిసెకన్లలోనే ఇతర సభ్యులు దిగువసభలో ఈ ఘర్షణలోకి చొచ్చుకుని వచ్చారు. ఎంపిలు ఒకరినొకరు తోసుకోవడం, ఒకరిపై ఒకరు దాడిచేసుకున్న విడియో వైరల్ కావడంతో విదేశాంగ మంత్రి ఆంటోనియో తాజాని విచారం వ్యక్తంచేసారు. తనకు మాటలు రావడంలేదని అన్నారు. రాజకీయ సమస్యలను పిడిగుద్దులతో పరిష్కరించుకోలేమని ఈసందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.

తాను ఇటలీ పతాకాన్ని ఇచ్చేందుకే మంత్రి వద్దకు వెళ్లానని అంతకుమించి మరేమీ జరగలేదన్నారు. తనపై అనేకసార్లు పిడిగుద్దులు కురిపించారని, ఛాతిపై బలంగా దెబ్బతగిలిందని, ఒకదశలో తనకు ఊపిరా డలేదని డోన్నో అన్నారు. ఈసంఘటన తనను భయభ్రాంతులకు గురిచేసిందని, ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం...

**నిలువ ఉంచిన తినుబండారాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సమోసా, జిలేబి దుకాణదారులు -కుళ్లిపోయిన బంగాళదుంపలతో సమోసాల తయారీ, నాసిరకం నూనెతో తినుబండారాలు తయారీ -ఇవేమీ తెలియక వాటిని తిని అనారోగ్య పాలవుతున్న ప్రజలు -ఫుడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలు నడుపుతున్న సమోసా, జిలేబి దుకాణదారులు, -ఇవేవీ పట్టనట్టు నిద్రవస్థలో ఉన్న ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు -కమర్షియల్ సిలిండర్లకు బదులు గృహాలకు వినియోగించే సిలిండర్లను వాడుతున్న వ్యాపారులు**



ముంచంగిపుట్టు, జూన్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల హర్యానా, రాజస్థాన్, బీహార్ ప్రాంతాల నుంచి వచ్చి మండల కేంద్రంలో సమోసాలు జిలేబీలు పకోడాలు వంటి తినుబండారాల వ్యాపారం చేస్తూ నాసిరకమైన పాసిపోయిన తినుబండారాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిపోయిన బంగాళదుంపలతో సమోసాలు తయారు చేస్తూ అదే విధంగా నాసిరకం నూనెతో తినుబండారాలు తయారు చేస్తూ వీరు ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు ఇదేమీ తెలియని అమాయక ప్రజలు వాటిని తిని అనారోగ్య పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా వీటిని అరికట్టవలసిన ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు మన్యంలో గల వ్యాపార దుకాణాలపై కన్నెత్తైన చూడడం లేదు దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నారు. సమోసా, జిలేబి, పకోడా, తదితర అల్పాహార తినుబండరాలు నిలువ ఉంచి జోరుగా విక్రయిస్తున్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్ర వాసులు పి.రమణ, చెట్టి అనంతరావు, తదితరులు సమోసాలు కొని ఇంటికి తీసుకువెళ్లి చూడగా అవి పాచిపోయి ఉండటంతో ఇదేమిటని షాపు యజమానిని అడగగా దురుసుగా ప్రవర్తించాడు. దీంతో వారు శుక్రవారం స్థానిక పంచాయితీ సెక్రెటరీ గోపికు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేర సెక్రెటరీ గోపి, స్థానిక వీఆర్ఏ గసన్న దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, సమోసా తయారు చేసేందుకు నిలువ ఉంచిన పాచిపోయి బంగాళదుంపలను గుర్తించి దుకాణాన్ని తాత్కాలికంగా ముగించారు. మరో దుకాణంలో అల్పాహారంగా సిద్ధం చేసిన సమోసాలు పాచి కంపుకొడుతూ, పులుపు వాసనతో కూడిన సమోసాలను గుర్తించి సమోసా దుకాణానికి సైతం తాత్కాలికంగా మూయించారు. మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి తమ అవసరాలను తీర్చుకునేందుకు, ప్రభుత్వ కార్యాలయాల్లో సొంత పనుల నిమిత్తం వచ్చి తమ ఆకలి తీర్చుకునేందుకు అల్పాహారంగా హర్యానా, రాజస్థాన్ వారి రెండు దుకాణాలలో వెళ్లి తింటూ ఉంటారు. పాడైపోయిన తినుబండారాలను అప్పటిక ప్పుడే నూనెలో వేయించి ఇవ్వడంతో స్వచ్ఛమైన వాటినే ఇస్తున్నారని తిని అనేక ఆరోగ్య సమస్యలకు ఎదుర్కొంటున్నమన్నామని మండల వాసులు పంచాయతీ సెక్రెటరీ గోపికు తెలిపారు. ఆయను వివరణ కోరగా అల్పాహార తినుబండరాలు పాచిపోయినవి, నాణ్యత లేనిది విక్రయిస్తున్నారన్న ఫిర్యాదు మేర తనిఖీలు నిర్వహించగా దుకాణంలో పనిచేస్తున్న వారిని అడుగగా పంచాయతీ సెక్రెటరీ గోపికు దురుసు గా సమాధానం ఇచ్చారని తెలిపారు. సమోసా పులుపుగా, ఫాచిన వాసన కలిగి ఉంటుందని సెక్రెటరీ గోపికు సమాధానాలు ఇవ్వడంతో వారిపై ప్రత్యేక చర్యల నిమిత్తం పంచాయితీ కార్యాలయంలో తీసుకు వెళ్లి విచారణ జరిపి చర్యలు చేపడతామన్నారు. కమర్షియల్ గ్యాస్ బండలు దుకాణాలలో వాడవలసి ఉన్నప్పటికీ ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారని వారిపై ప్రత్యేక చర్య తీసుకుంటామని తెలిపారు. హర్యానా సమోసా దుకాణంలో రెండు ఎల్పిజి బండలు స్వాధీనం చేసుకున్న మన్నారు. రాజస్థాన్ సమోసా దుకాణంలో సైతం ఎల్పిజి గ్యాస్లు వాడకంలో ఉందని వాటిని సైతం స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫుడ్ సొసైటీ సర్టిఫికెట్, లైసెన్స్ ఎటువంటి ఆధారాలు లేకుండా దుకాణాలు నిర్వాసిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు స్పందించి ఇటువంటి దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



నర్సీపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

వివాదస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. నర్సీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో న్యాయ వాదులు శుక్రవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ్ హాజరై మాట్లాడారు. న్యాయవాదులు చేసిన ఆందోళన ఫలితమే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడం ముఖ్యకారణమన్నారు.

## అక్రమ రవాణాకు సిద్ధం చేసిన ప్రాంతంలో దాడులు-26 దుంగలు" పట్టివేత



**నూతన రేంజ్ అధికారిణి తొలి విజిట్‌తోనే దాడులతో స్మగ్లర్ల ఆటకట్టు -లక్ష 20 వేలు విలువ ఫారెస్ట్ అధికారుల అంచనా**

కొయ్యూరు, జూన్ 14, ప్రభాతవార్త

పెదవలస నూతన అటవీ రేంజ్ అధికారిణి తొలి విజిట్ తోనే తన మార్క్ ప్రయత్నం పలించింది. స్మగ్లర్లు అక్రమ రవాణాకు సిద్ధం చేసిన కలప సమాచారంతో ఏక బిగువున ఆ రహస్యప్రాంతంలో దాడులు చేసి 26 విలువైన జాతి దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పెదవలస అటవీ రేంజ్ అధికారిణిగా నూతనంగా నియమితులైన శివరంజని శుక్రవారం కొయ్యూరు మండలంలో పర్యటించారు. దీంతో ఆమెకు అందిన సమాచారం మేరకు గింజర్తి గ్రామంలో రవాణా చేసేందుకు కలప సిద్ధం చేసినట్లు ఫిర్యాదు అందింది. దీంతో నూతన రేంజర్ శివ రంజని తన సిబ్బందితో ఆయా జీడితోట ప్రాంతంలో తనిఖీలు చేసి నిల్వ చేసిన 26 కలప దుంగలను స్వాధీనపర్చుకున్నట్టు రేంజర్ శివరంజని తెలిపారు. వీటిలో బందారు 14 గన్నర, 12 జాతి ముక్కలను ఉన్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు ఒక లక్ష 20 వేల రూపాయలు ఉంటుందన్నారు.

### కలప అక్రమ రవాణా అనుమతి లేని ఫర్నిచర్ తయారీపై చట్ట పరమైన చర్యలు తప్పవు..

పెదవలస అటవీ రేంజ్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఇకపై ముమ్మరంగా పర్యటించి ఫారెస్ట్ రిజర్వ్ ప్రాంతాలతో పాటు తనిఖీలు చేపట్టనున్నట్టు నూతన రేంజ్ అధికారిణి శివరంజని అన్నారు. అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ఈ రేంజ్‌లో సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో ఇకపై అన్ని చోట్ల తనిఖీలు జరిపి అటవీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ ప్రాంతంలోనైనా అనుమతి లేని కలప ఫర్నిచర్ కు పాల్పడిన, ఫర్నిచర్ తయారీతో పాటు రవాణాకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు తగిన కేసులు నమోదు తప్పవని నూతన రేంజ్ అధికారిణి తెలిపారు. ఈ రేంజర్ పర్యటనలో ఇన్‌ఛార్జ్ సెక్షన్ అధికారి నూకరాజు, బీట్ ఆఫీసర్లువెంకటరమణ,భూషణం (స్ట్రైకింగ్ ఫోర్స్), బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు భేష్




అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి వాసవి వనిత క్లబ్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్. రవిచంద్రన్ అన్నారు. గుడ్ విల్ విజిట్ కార్యక్రమం శుక్రవారం అనకాపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అనకాపల్లి మండలం సత్య నారాయణ పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుద్ధుని విగ్రహం ప్రారంభోత్సవం, అనకాపల్లి మల్ల వరపు వారి వీధిలో ఉన్న వాసవి బాలవిహార్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనకాపల్లి పట్టణం సర్వీసింగరావుపేటలో ఉన్న దుర్గ సాయి గణపతి దేవాలయంలో గుడి గేటుకు రూ.25 వేలను ఇవ్వడం జరిగింది. వీటితో పాటుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 70మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పేదవారికి గొడుగులు, బియ్యం, దుప్పట్లు, తువాళ్ళు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అనకాపల్లి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ జంగాల ఫణి, సెక్రెటరీ జి.సువర్ణ, ట్రెజరర్ డి.సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర రవి చంద్రన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె శేషగిరిరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పూడా శ్రీనాథరావు, ఇంటర్నేషనల్ ఏడిషనల్ ట్రెజరర్ శ్రీనాథ్ శీను, డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.నర్సింగరావు, క్యాబినెట్ సెక్రెటరీ పీవీ స్వామి, క్యాబినెట్ ట్రెజరర్ కె పూర్ణిమ, వైస్ గవర్నర్-2 ఎస్ సోమరాజు, వైస్ గవర్నర్1 ఎస్వీ మాధవ, రీజియన్ చైర్ పర్సన్ రామలింగస్వామి, రీజియన్ సెక్రెటరీ వి.వెంకటరాజు, జోన్ చైర్‌పర్సన్ జి.దేవి, వాసవి వనిత క్లబ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

### ఉక్కునగరం వివివి స్కూల్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని

## అనకాపల్లి ఎంపిని ఎం.రమేష్‌కు వినతి



గాజువాక, జూన్ 14,ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయంలో అనకాపల్లి బీజేపీ ఎంపి సిఎం రమేష్‌కి బిజెపి నాయకులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో కరణంరెడ్డి నరసింగరావు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎంపిగా గెలుపొందిన తరువాత శుక్రవారం మొదట సారి విశాఖ వచ్చిన ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఉక్కు నగరం వివివి స్కూల్ ఉపాధ్యాయుల సమస్య ఎంపి సిఎం రమేష్‌కి వివరించి వినతి పత్రం అందజేశామని గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. సానుకూలంగా స్పందించారని సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యూత్ ప్రెసిడెంట్ గరే సదానందకు ఘన సన్మానం

**ఆనందంతో రెల్లివీధి ప్రజలు**



భీమునిపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం తగరపువలస జీవీఎంసీ 1వ వార్డులో టీడీపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా భీమునిపట్నం మండలం తగరపువలస బంగ్లామెట్ట రెల్లివీధిలో జీవీఎంసీ 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద కు బంగ్లామెట్ట రెల్లివీధి గ్రామస్తులు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, యూత్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిస్సహాయులకు అండ్ రెడ్ క్రాస్ సొసైటీ



అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

నిస్సహాయులకు అండ్ రెడ్ క్రాస్ సొసైటీ అని ఆ సంస్థ అనకాపల్లి చైర్మన్ డా.జి.రామ్మూర్తి తెలిపారు. స్థానిక జార్జ్ క్లబ్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం కార్యక్రమం అనకాపల్లి జిల్లా కో-ఆర్డినేట్ హెల్త్ సర్వీసెస్ ఎన్టీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డా.రామ్మూర్తి మాట్లాడుతూ 1864లో జెనీవాలో జరిగిన 14 దేశాల సమావేశంలో జీన్ హనరీ డ్యూనెట్ అన్న సైంటిస్ట్ ప్రమాదాల బారిన పడిన నవారికి ప్రాణదానం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థను అందరి సమ్మతితో ప్రారంభించారని అన్నారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమని తెలిపారు. జార్జ్ క్లబ్ అధ్యక్షులు బి.ఎస్.ఎం కె.జోగినాయుడు, కార్యదర్శి బుద్ధ కాశి మాస్టర్‌లు మాట్లాడుతూ ప్రపంచానికి ఏడు విధాలైన సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ సంస్థ ప్రారంభ మైందన్నారు. అలాంటి ఈ సంస్థ కార్యక్రమాన్ని క్లబ్‌లో జరిపించడం ఆనందంగా ఉందన్నారు. రక్త దాతల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, గతంలోనూ క్లబ్‌లో అనేక వైద్య సేవ కార్యక్రమాలు చేసామని తెలిపారు. రెడ్ క్రాస్ సింబల్ స్విట్జర్లాండ్ జాతీయ జెండా నుండి తీసుకున్నారని అన్నారు. మానవతా, నిష్పక్షత, సేవా స్వతంత్రం విశ్వజనీత అనే అంశాల మార్గ దర్శకంలో ఈ సేవలు ఉంటాయన్నారు. సుమారు 100 మంది పైగా తమ బ్లడ్ గ్రూపు పరీక్షలు చేయించుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ అనకాపల్లి ఉపాధ్యక్షురాలు హిమజ, కో-ఆర్డినేటర్ ఎన్.కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ సంగీత్, డా.కనకదుర్గ, దాడి బుజ్జి (వైభవ్), విల్లూరి చంద్రశేఖర్, రెడ్ సొసైటీ లైఫ్ మెంబర్ పీల శ్రీనివాసరావు, భీమిశెట్టి ఆదిబాబు, మల్ల స్వామి, రాపేటి సీతారాం పాల్గొన్నారు.

## హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త



మునగపాక పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యతో మృతి చెందిన జి.రామశేషు భార్య గేదెల ఉమాకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,84,820 నగదు చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారి కి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను ఆర్థిక సహాయంగా అందచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, ఏ.ఓ బి.శారద, కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, రాజేష్‌లు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న నూతన ప్రభుత్వం : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు చర్యలు తీసుకోవడం శుభ పరిణామమని శాసన సభ్యుడు కొణతాల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. పేదల కోసం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 5 హామీలు అమలు చేస్తూ సంతకాలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించటం నిరుద్యోగులకు వరమన్నారు. అలాగే పేద ప్రజలు ఎదురుచూస్తున్న నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు సంతకం చేయడం మంచి పరిణామం అన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు ఒక్కింటి గాను బాకీ రూ.1000 కలిపి 7000 మొత్తం చెల్లించడంతో పాటు బ్రతకలేక దిగులుగా ఉన్న దివ్యాంగులకు పెంచిన పింఛన్ రూ.6వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలల బాకీ కలిపి మొత్తం రూ.12వేలు చెలిస్తాం అని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. రైతులను ఆందోళనకు ఆవేదనకు గురిచేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేయటం విశేషం అన్నారు. అలాగే నైపుణ్య అభివృద్ధికి చర్యలు చేపట్టడం నిరుద్యోగ యువతకు మేలు చేకూరుస్తుందన్నారు. సామాన్యులు పేదలు కోసం తిరిగి అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. తిరుపతిలో రాజకీయ ప్రమేయం లేకుండా ప్రక్షాళన దిశగా అడుగులు వేయడం మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో మంచి పాలనకు ఆస్కారం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం మొదటి రోజు నుండి పనిచేయటం ప్రారంభించిందని అనటానికి మొదటి రోజే బీజం పడటం పట్ల కొణతాల రామకృష్ణ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

## మొదటి సంతకంతోనే అయిదు హామీలు అమలు

**సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం :ఎటపాక మండలం వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**



ఎటపాక, జూన్ 14, ప్రభాతవార్త

ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా మొదటి సంతకంతోనే అయిదు హామీలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని దొంతు మంగేశ్వరరావు అన్నారు. నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రిగా అలాగే నూతన మంత్రి వర్గానికి ముందుగా శుభకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా ఎన్నికలలో ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలకు తొలుతగా నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి 16 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వనున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు నేడు పేరుతో రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని వివరించారు. ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం చంద్రబాబు ప్రజల ఆస్తులను కాపాడటమేనని తెలిపారు. మూడు వేల పెన్షన్ ఇస్తానని అవ్వాతాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి అయిదేళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన కాదని ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ని 4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు. హామీ ఇచ్చిన మేరకు ఏప్రియల్ నెల నుండి వెయ్యి రూపాయలు పెంచి వచ్చే జూలై నెలలో ఏడు వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్‌లను రద్దు చేసి పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని మరలా పేదలకు 5 రూపాయలకే కడుపు నింపేందుకు అన్నాక్యాంటీన్‌లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసిన చంద్రబాబునాయుడు పేదల పాలిట దేవుడయ్యాడని తెలిపారు. స్కిల్ సెన్సెస్‌పై అయిదవ సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారని అన్నారు. జగన్ పాలన అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని దొంతు మంగేశ్వరరావు వివరంచారు. మోసాలు, అవినీతి, అక్రమాలతో అయిదేళ్ల పాలనతో జగన్‌పై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కారని దానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని అన్నారు. గత అయిదేళ్లలో రంపచోడవరం నియోజకవర్గంలో ఇసుక, మట్టి దోపిడీ, అవినీతి అరాచకాలు, భూకబ్జాలు పేట్రేగిపోయాయని, విచ్చలవిడి గంజాయిని అరికట్టాలనే కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీని ప్రజానీకం అందించిందని అందుకు తగ్గట్టుగా నీతివంతమైన ప్రజాపాలన పేద ప్రజలందరికీ అందుతుందని అన్నారు.

## మంత్రిత్వ శాఖల పదవిపై పాడేరు జనసేన పార్టీ ఇన్‌చార్జీ డా.వంపూరు గంగులయ్య హర్షం

పాడేరు, జూన్14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ విముక్తాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్థాపనలో భాగంగా వివిధ మంత్రిత్వశాఖలు వాటి బాధ్యతలు స్వీకరించిన టీడీపి, బీజేపీ, జనసేన పార్టీల మంత్రులందరికి అరకు పార్లమెంట్, పాడేరు జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ నుంచి అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు అటవీ, పర్యావరణ, పంచాయితీ రాజ్ శాఖ, తాగునీటి సరఫరా, సైన్స్, టెక్నాలజీ పదవి అలాగే నాదెండ్ల మనోహర్ ఆహార, పౌరసరఫరాల శాఖ, కందుల దుర్గేశ్ సినిమాటోగ్రఫీ, పర్యాటకరంగం వంటి వివిధ శాఖలకు బాధ్యతలు స్వీకరించిన మంత్రులందరూ ఆంధ్రప్రదేశ్ ప్రజాపాలన కొరకు పారదర్శకతతో కూడిన పాలన అందించేందుకు మీ వంతుగా కృషి చేస్తారని విశ్వసిస్తున్నామని డా.వంపూరు గంగులయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబబునాయుడు భాద్యతలు చేపట్టి మొదటి సారిగా యువత ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం మెగా డీఎస్సీ పైల్ తొలి సంతకం చేసి తమ విజనరీ సాటుకున్నారనీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

## ఓటమి చెందినా జగన్ రెడ్డిలో మార్పు రాలేదు : టీడీపీ నేత బుద్ధ



అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

జగన్ రెడ్డి కళ్ళు మూసుకొని నియంతలా, అరాచక విధ్వంస పాలన చేయడంతో ఈ బిడ్డను సాగనంపాలని రాష్ట్ర ప్రజల నిర్ణయంతో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో ప్రజా తీర్పునిచ్చినప్పటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు రోజులే అయినప్పటికీ, రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలు నాయకులు దాడులు జరిగిపోతున్నాయని వైసీపీకి అన్యాయం జరిగిపో తుందని, గగ్గోలు పెట్టడం చూస్తుంటే ఇప్పటి నుండే ప్రభుత్వంపై బురద జల్లడానికి, గ్లోబల్ ప్రచారాలు చెయ్యాలని, వైసిపి కార్యకర్తలను ఉసుగల్పుతున్నట్లుగా జగన్‌రెడ్డి తీరు ఉందని మండిపడ్డారు. తమకు 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని భ్రమలు పడుతున్న జగన్ రెడ్డికి 57% ప్రజలు జగన్ రెడ్డికి జగన్ వ్యతిరేకంగా పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటర్లు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ అతనిలో పశ్చాత్తాపం కనపడలేదని,శాసన మండలిలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని మండలి సభ్యులకు హితబోధ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, రాష్ట్ర అభివృద్ధి తో పాటు, నిరుద్యోగ నిర్మూలనకు ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు యువతకి కల్పిస్తామని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి హామీ ఇచ్చిందని అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీకి తొలి సంతకం చేశారని 16 వేల 347 ఉద్యోగ పోస్టులకు జీవో విడుదల చేశారని మరో మూడు నెలల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మరో 50 వేల కోట్ల రూపాయలతో పెద్ద ప్రాజెక్టు కేంద్రం సహకారంతో రాష్ట్రానికి రాబోతుందని, దీనివల్ల వేల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయని యువనేత నారా లోకేష్ బాబు ఇప్పటికే కొన్ని దేశాలతో మాట్లాడి రాష్ట్రంలో ఫ్యాక్టరీలు పెట్టడానికి ముందుకు వచ్చారని ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా ఉద్యోగాలు కల్పించబడతాయని దానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ లబ్ధిదారులకు జూలై 1వ తేదీన 4000 పెంచుతూ సంతకం చేశారని, ప్రతి లబ్ధిదారు ఇంటి వద్దనే చెల్లిస్తారని, పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు ప్రారంభం కాబోతున్నాయని, భూముల ను దోచుకోవడానికి వైసిపి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి సంతకం చేశారని, రాష్ట్రంలో భూములు ఉన్న ప్రతి వ్యక్తికి న్యాయం జరిగే విధంగా, దానికి ముందుగా న్యాయ వాదులు వైసిపి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పోరాటం చేశారని, వారి కోరికను రైతులు భూములు ఉన్న ప్రతి వ్యక్తికి చంద్రబాబు నాయుడు న్యాయం చేశారని నాగ జగదీష్ అన్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు కోట్ని రామకృష్ణ కుప్పిలి జగన్మోహన్ బోడి వెంకట్రావు గుడాల సత్యనారాయణ పొలిమేర నాయుడు మల్ల గణేష్ దొడ్డి జగదీష్ కర్రీ మల్లేశ్వరరావు దూలం ప్రసాదు శ్యామసుందర్ విల్లూరి రమణబాబు మల్ల రామకృష్ణ బుద్ధ భువనేశ్వరరావు బుద్ధ లక్ష్మీ అప్పారావు దాడి వేణు కాండ్రేగుల రవీంద్ర సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో భారీ వర్షం..

**పిడుగుపాటుకు తాటితోపులో చెలరేగిన మంటలు -కోదులపాలెంలో కూలిన ట్రాన్స్ ఫార్మర్**

గొలుగొండ, జూన్ 14, ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం సాయంత్రం వేళ ప్రారంభమైన ఉరుముల మెరుపులతో భారీ వర్షం. కొమిర పంచాయితీ కోతులపాలెంలో చెట్టు కూలి ట్రాన్స్ ఫార్మర్‌పై పడింది, గొలుగొండ గురుకుల కళాశాల బస్టాండ్ వెనుక తాటి తోపులో పడిన భారీ పిడుగుకు పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. భారీ స్థాయి ఉరుములతో కమ్ముకున్న మేఘాలకు గాలి తోడవడం ఆ వెనుకే వర్షం కూడా ప్రారంభమైంది. సుమారు గంటన్నరకు పైగా భారీ వర్షం కురిసింది. వర్షానికి తోడుగా మెరుపులు ఉరుములు భయాందోళన కలిగించాయి. భారీ శబ్దాలు కూర్చున్న చోటే పిడుగు పడినట్టుగా ప్రజలు అదిరిపడ్డారు. అయితే ఆస్తి నష్టం తప్ప ఎక్కడ ఎవరికీ ఇటువంటి ప్రమాదం సంభవించలేదు. ఈ వర్షం రైతన్నకు ముఖ్యంగా మెరక పంట సాగు రైతులకు ఊరటనిచ్చిందని చెప్పవచ్చు. మండలంలో భారీ స్థాయిలో సాగులో ఉన్న కాకరవాదులు ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్నాయి. గత రెండు వారాలుగా వర్షాలు కురవకపోవడంతో ఆకాశం వైపు ప్రతినిత్యం చూస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కురిసిన భారీ వర్షం రైతుల్లో ఆనందం నింపడమే కాకుండా పెట్టిన పెట్టుబడులకు కొంత ఉపశమనం కలిగించిందని రైతులు చెబుతున్నారు. మరో కొన్ని వర్షాలు పడితే కానీ నరక పంటలు రాణించవని రుతుపవనాలు ఈ ఏడాది త్వరగా వచ్చినప్పటికీ వర్షాలు పడటం లేదని రైతులు చెబుతున్నారు. రైతుల వేదననకు శుక్రవారం కురిసిన వర్షం ఉపశమనం కలిగించింది. విద్యుత్ సరఫరా పూర్తిగా మండల మొత్తం నిలిచిపోయింది.

## ముంపు గ్రామాల నిర్వాసితుల పునరావాస కాలనీలు సిద్ధం

**: తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్**



వి.ఆర్.పురం, జూన్ 14, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ ముంపు 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాలైన మండలంలోని పోచవరం 142, చుక్కనపల్లి199, కొల్లూరు 62,కొండేపూడి 23, తుమ్మిలేరు 136, మొత్తం 562 కుటుంబాలకు సంబంధించి, ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, రామన్నగూడెం గ్రామంలో నిర్మించిన ఆర్.అండ్ ఆర్ కాలనీలు నిర్వాసితుల కోసం సిద్ధంగా ఉన్నాయని, తహసీల్దార్ మౌలానా ఫాజిల్ పేర్కొన్నారు. శుక్రవారం తహశీల్దార్ మౌలానా ఫాజిల్ వి.ఆర్.పురం, బుట్టయిగూడెం లకు చెందిన విద్యుత్ శాఖ, పంచాయితీరాజ్ ఏఇలు, బుట్టాయిగూడెం, తుమ్మిలేరు సర్పంచ్‌లు ఇతర అధికారులు, ప్రతినిధులతో కలిసి రామన్నగూడెంలోని ఆర్.అండ్.ఆర్ కాలనీలను సందర్శించారు. అక్కడి మౌళిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. పై ముంపు గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబాలకు 562 కాలనీలు నిర్మించగా, 90. కుటుంబల వారు ఇప్పటికే కాలనీలను స్వాధీన పరచుకుని స్థిర నివాసం ఉంటున్నారన్నారు. రాబోయే గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని మిగిలిన 472. కుటుంబాలకు చెందినవారు, రామన్నగూడెంలోని తమ తమ కాలనీకి తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ పునరావాస కాలనీల స్థితి గతులను వివరించారు. మొత్తం 562 కాలనీలకు సంభందించి, కాలనీల నిర్మాణంతోపాటు మరుగుదొడ్లు పూర్తి అయ్యాయన్నారు. త్రాగునీటి అవసరాల నిమిత్తం 1.2.లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు ఒవర్ హెడ్ ట్యాంకులు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా12 చేతి పంపులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతీ కాలనీకి విద్యుత్ వైరింగ్ పూర్తి చేసి, కరెంటు సర్వీసు కనెక్షన్లు ఇచ్చారని తెలిపారు. కాలనీలో 96.సోలార్ వీధిలైట్లు అమర్చటం జరిగిందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ మాత్రమే పూర్తి చేయాల్సి ఉందన్నారు. అంగన్వాడి, పాఠశాల, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ భవనాకు పూర్తి అయ్యాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము నిర్మించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మౌలానా ఫాజిల్ తుమ్మిలేరు సర్పంచ్ అందెల సీతారామి రెడ్డితో కలిసి కాలనీలో కలియ తిరిగారు. కాలనీల్లో నివాసం ఉంటున్న వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో నివాసం ఉంటున్నవారు సంతోషం వ్యక్తం చేశారన్నారు.

## చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన జవహర్

మోతుగూడెం, జూన్ 14, ప్రభాతవార్త



పదోన్నతిపై చీఫ్ ఇంజనీర్‌గా కె.జవహర్‌ను సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా నియమిస్తు ఏపి.జెన్‌కో యాజమాన్యం ఉత్తర్వులు జారి చేసింది. దాంతో ఆయన అధికారికంగా శుక్రవారం మోతుగూడెం అడ్మిని స్ట్రేషన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. డా.నార్లతాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (విజయవాడ)లో ఎస్ఇగా విధి నిర్వహణ చేసిన జవహర్ మరో 15 రోజుల్లో పదవి విరమణ చేస్తున్నట్లు సమాచారం! కేవలం 15 రోజుల పదోన్నతిపై సీలేరు కాంప్లెక్స్‌ల చీఫ్ ఇంజనీర్‌గా భాద్యతలు చేపట్టడం అలంకార ప్రాయంగా పదోన్నతి కోసమేనా! లేక సంస్థ కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధతో విధినిర్వహణ అందించటం కోసమా!! అన్నది ప్రశ్నార్థకం? ఇక్కడ విదినిర్వహణ చేసిన బోడ్డు శ్రీధర్ ఇబ్రహింపట్నం (విజయవాడ) ట్రైని సెంటర్‌కు బదిలీపై వెళ్లారు.

## జిల్లాలో మోడల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌గా కొయ్యూరు : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి

కొయ్యూరు, జూన్ 14, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో కొయ్యూరు మండలం జిల్లాలోనే ఒక మోడల్ ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దారని అన్ని సెంటర్లు బెస్‌గా ఉన్నట్టు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి అన్నారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో శుక్రవారం పిడి సూర్యలక్ష్మి ఎం.మాకవరం, రాజేంద్ర పాలెం తదితర సెంటర్లను ఆమె తనిఖీ చేసి అన్ని కేంద్రాలు ఒకటికి మించి మరొకటి పూర్తి స్థాయిలో కళ పచ్చని పోషకాలు కలిగిన కూరగాయలు, గారిడియన్స్‌తో కళలాడుతున్నాయని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు జిల్లాలోనే ఒక మోడల్ సెంటర్స్ గా కనిపిస్తున్నట్టు తెలిపారు. న్యూట్రేషన్ డే సందర్భం గా ఆమె తనిఖీ చేసిన అన్ని సెంటర్లలో పిల్లలు హాజరు, కార్యకర్తలు నిర్వహణపై సూపర్‌వైజర్స్, పిఓ సేవలు బెస్ అన్నారు. అనంతరం సెంటర్లలో ఉన్న స్టాక్,తనిఖీ చేసి సంతృప్తి చెందిన ఆమె పిల్లలు తల్లి దండ్రులు, గర్భిణీలు, బాలింతలతో మాట్లాడారు. పిడి ప్రాజెక్ట్ లేవిల్ సమావేశంలో పాల్గొని ఇసిసిఇ పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి అయిన అంగన్వాడీ పిల్లలకు ఆమె చేతుల మీదుగా వారంతా ప్రాథమిక పాఠశాలల్లో జాయిన్ అవ్వాలంటే ఐసీడీఎస్ నుండి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ పేరెంట్స్ అందజేశారు. పిడి మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు అనే విధంగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి విద్యాను అందించేందుకు తగిన ప్రోత్సహం, శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ పిఓ విజయకుమారి స్థానికంగా కల్పించవల్సిన సౌకర్యంపై పిడికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరవైజర్స్ సునీతా, బాలమణి, కనకమహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 15 జూన్, 2024




విశాఖ పర్యటనకు విచ్చేసిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీ శ్రీభరత్ - ప్రభాతవార్త, విశాఖపట్నం

## సిఎం చంద్రబాబుకు అనిత కృతజ్ఞతలు



నాపై ఎంత నమ్మకంతో హోంశాఖ బాధ్యతలను అప్పగించిన సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ జీవితాంతం రుణపడి ఉంటానని మంత్రి అనిత స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతానని చెప్పారు. అలాగే పవన్, పురందేశ్వరి, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

- నక్కపల్లి, ప్రభాతవార్త

## దటీజ్ చంద్రబాబు...!



- నాడు అడ్డుకున్నవాళ్లే.. నేడు ప్రోటోకాల్‌తో తీసుకెళ్లారు
- హోంమంత్రి వంగలపూడి అనిత

8లో

## టీచర్ నుంచి.. రాష్ట్ర హోంమంత్రిగా



మూడు జిల్లాల మంత్రి వంగలపూడి అనితకు అభినందనల వెల్లువ



8లో

విశాఖను పీడించిన ...

## అక్రమార్కుల భరతం పడతాం

- టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్



9లో

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్

- నియమించిన సీఎం చంద్రబాబు నాయుడు



8లో

## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు?



రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఎన్నుకోవడానికి ఏర్పాట్లు పూర్తయినట్టు తెలుస్తోంది. నర్సీపట్నం నుంచి ఈయన ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే నూతన ప్రభుత్వంలో మంత్రి పదవి రాకపోవడంతో అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సీనియర్ నేత కావడంతో పార్టీలో దీంతో సముచిత స్థానం దక్కినట్టు అవుతుంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు నుంచి పిలుపు వచ్చినట్టు అభిమానులు చెబుతున్నారు.
విశాఖపట్నం, ప్రభాతవార్త :

## ఐదు హామీలు అమలుచేయడంపై సంబరాలు

- దక్షిణ నియోజకవర్గ కూటమి పార్టీ కార్యాలయంలో కేకు కటింగ్



8లో

## టిడిపికే మేయర్ పీఠం?

- కొత్త మేయర్ పీలా శ్రీనివాస్ ! - 40 మంది వైసిపి కార్పొరేటర్లు టిడిపి, జనసేనలోకి జంప్ ! - అవునని అంటున్న సీనియర్ కార్పొరేటర్లు




8లో

## మంత్రి శ్రీనివాస్‌ను కలిసిన మళ్ల సురేంద్ర



8లో

## మోసం చేసిన ప్రభుత్వాలు పోయాయి

- జనసేన నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్




8లో

ఎయిర్‌పోర్టులో

## హీరో రామ్‌చరణ్ సందడి

- పెద్దసంఖ్యలో తరలివచ్చిన అభిమానులు / 8లో

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ..

## గుడ్ విల్ విజిట్ కార్యక్రమం



6లో

## కాలుష్య నివారణను తగ్గించండి

- పోర్టు చైర్మన్‌ను కలిసి వినతిపత్రమిచ్చిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ



8లో

## పరద మాటున అక్రమాలు

- టౌన్‌ప్లానింగ్ నిబంధనలకు తూట్లు - జోన్ 2,3 పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



8లో

## 19 నుంచి జర్నలిస్టులకు ఉచిత వైద్యపరీక్షలు

- విశాఖపట్నం కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున



8లో

## పలు వ్యాధులకు ముందస్తు అవగాహన అవసరం

-చెస్ట్ ఫిజీషియన్ కన్సల్టెంట్ డాక్టర్ కొణతాల సురేంద్ర



8లో



8లో

## విశాఖ నుంచి తిరుపతికి గుండె తరలింపు!

- గ్రీన్ ఛానల్ ద్వారా...

## మోసం చేసిన ప్రభుత్వాలు పోయాయి

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

ఐదు కోట్ల ప్రజల ఆశల వారధిగా కూటమి ప్రభుత్వం ఏర్పడింది అని మాట ఇచ్చి మడమ తిప్పం అని చెప్పి నిరుద్యోగులను, రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు పోయాయని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం పౌర గ్రంథాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పీఠం మీద కూర్చున్న మొదటి క్షణంలోనే నిరుద్యోగ యువతకు మేలు చేసే డీఎస్సీ మీద మొదటి సంతకం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తూ రెండో సంతకం చేశారు. ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌కి నాలుగో సంతకం చేసి మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం నిరూపించారు చంద్రబాబు అని అన్నారు అన్నిటికంటే ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం అంటే ప్రజలు కనిపించని ప్రజల మాట వినిపించని గోడల నుంచి...ప్రజలు ముఖ్యంగా ముఖ్యమంత్రి అంటే ప్రజా సేవకుడు అని చాటి చెప్పే రీతిలతో సామాన్య విద్యార్థుల లబ్దిదారుల మధ్య బాధ్యతలు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ కీలక వ్యక్తులుగా చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ఆవిర్భవిస్తున్న వేళ రాష్ట్రమంతా పండుగ చేసుకుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రభుత్వంలో కీలక వ్యక్తి గా పవన్‌కళ్యాణ్ ఈరాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తారు. దేశంలోని రాజకీయ సినీ ప్రముఖులు మంత్రులు ప్రమాణస్వీకారం వేల అందరూ కలిసి రావడమే దానికి నిదర్శనం అని అన్నారు. ఇక ఉత్తరాంధ్రలో ఆసైన్డ్ భూములను సీనియర్ ఐఎఎస్ అధికారి డాక్టర్ జవహర్ రెడ్డి కొట్టి వేయడంపై నిరంతరం పోరాడుతున్న తీరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా దృష్టిపెట్టారు అని అన్నారు. ఇన్ని రోజులు మేము చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించడం చాలా ఆనందదాయకం అని అన్నారు. ఇదే సమయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు కూడా, నిన్న మీడియాతో ఉత్తరాంధ్ర లో జరిగినటువంటి భూ అక్రమాల మీద చర్య తీసుకుంటాం అని చెప్పడం దానికి స్ఫూర్తి నేనున్నానునేను విన్నాను అని చెప్పినటువంటి జగన్ పూర్తిగా ఉత్తరాంధ్రను కొండలను పిండి చేశారు. భూములను కబ్జా చేశారన్నారు. ఇక విశాఖ నగర్ నడిబొడ్డులో జరిగిన దసపల్లా , హమగ్రీవ, ఎన్‌సిసి భూ అక్రమాలుపై దృష్టి పెట్టాలని కోరారు. ఇప్పుడు వచ్చింది ప్రజా ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకు నడుచుకునే ప్రభుత్వం అని అన్నారు. ప్రజా వేదిక కూల్చిపాలన మొదలు పెట్టిన జగన్మోహన్‌రెడ్డి అండ్ టీం ఒక్కసారి ఆలోచించాలి అని తెలిపారు. చదువుకునే పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇతర వస్తువులు పంపిణీ విషయంలో ఏ రకమైన అభ్యంతరం లేకుండా పంపిణీ చేయండి అని చెప్పడం కూటమి ప్రభుత్వం మహోన్నతుని తెలియజేస్తుంది అని కొనియాడారు. డిఎస్సీ లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పించనలు పెంపు పై సంతకాలు చేయడం అద్భుతం అని అన్నారు సేవ్ విశాఖ అన్న జగనన్న షేవ్ విశాఖ చేశారు. ఋషికొండను బోడి గుండు చేశారు. ఉత్తరాంధ్ర భూఆక్రమాలు పై చంద్రబాబు విచారణ జరిపించాలని అన్నారు.

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని కలిసిన మళ్ల సురేంద్ర

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా చిన్న తరహా పరిశ్రమల ఎన్నారై శాఖలు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గజపతినగర్ పరిశీలకులు మళ్ళ సురేంద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొండపల్లి శ్రీనివాస్‌ని అభినందించి ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ చిన్న వయసులోనే కొండపల్లి శ్రీనివాస్‌కి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకర విషయం అని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని గజపతినగరం నియోజకవర్గాన్ని మంచి స్థాయిలో అభివృద్ధి పరిచి రాష్ట్ర మంత్రిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు యల్లపు శ్రీనివాసరావు వేగి కృష్ణ, దాడి బుజ్జి సురేష్ చౌదరి , మరుపు రెడ్డి సత్యనారాయణ ఎస్. భానుచందర్ జొన్నాడ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి జర్నలిస్టులకు ఉచిత వైద్యపరీక్షలు

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించేందుకు యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి అపోల్ అసుపత్రిలో జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగిన జిల్లాలోని జర్నలిస్టులందరి వివరాలు జిల్లా సమాచార ఆసుపత్రి యాజమాన్యానికి పంపించామని చెప్పారు.సంబంధిత జాబితా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులు ఆరిలోవలోని ఆపోలో ఆసుపత్రిలో 19వ తేదీ ఉదయం 8గంటలనుంచి 9.30గంల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. పరీక్షల చేయించుకోవాలిని చెప్పారు. పరీక్షల అనంతరం రిపోర్టులు వచ్చాక వైద్యుడిగా సంప్రదించి చెకప్ కూడా చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. వైద్య పరీక్షలు రోజుకు 50మంది చొప్పున సోమవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తారని స్పష్టం చేశారు ఈ అవకాశాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ప్రాథమిక వివరాలు ఫోన్ ద్వారా తెలియజేయాలి**

ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న వైద్య పరీక్షల నిమిత్తం అక్రిడేటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ నుంచి తెలియజేయాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. పిఆర్వో కిశోర్ ఫోన్ 8008656504 ద్వారా తెలియజేయాలని చెప్పారు.

## కాలుష్య నివారణను తగ్గించండి

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ పోర్టు చైర్మన్ డా. మాదయ్యాన్ అంగముత్తుని మర్యాదపూర్వకంగా కలిసి పోర్టు ఆవరణలో నివసించే జనావాస ప్రాంతాల్లో కాలుష్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై పెద్ద మనసుతో స్పందించి త్వరిత గతిన కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కొబ్బరితోట ప్రాంతం నుంచి పెరి రోడ్డును ఆధునీకరించి కాలువకు ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరారు. కాలుష్యంపై వేసే ప్రతి అడుగులో మీకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. తరువాత పోర్ట్ చైర్మన్‌కి ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రజా సమస్యలపై చొరవ తీసుకొని తన దృష్టికి తీసుకువచ్చినందుకు వంశీని చైర్‌పర్సన్ అభినందించి త్వరలో కాలుష్య నివారణ చర్యలు తీసుకొని వంశీ చెప్పినట్లుగా ప్రజారోగ్యాన్ని కాపాడుతామన్నారు. అనంతరం పోర్టు చైర్మన్ వంశీకి మెమోంటోను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన అధికారుల మాదిరి కాకుండా కాలుష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకొని పోర్టు చైర్మన్ డా.అంగముత్తు పెద్ద మనసుతో సానుకూలంగా స్పందించడంతో చుట్టుపక్కల ప్రజలు ఎదుర్కొంటున్న మరిన్ని సమస్యలు కూడా పరిష్కరిస్తానని చెబుతూ తెలపడంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విశాఖ పోర్టును దేశంలో అగ్రగామిగా నిలబెట్టడానికి ఆహర్నిశలు కృషి చేస్తున్న ఇటువంటి నిజాయితీ పరుడు మంచి పేరున్న అధికారి మన వైజాగ్ పోర్ట్ చైర్మన్‌గా రావడం దక్షిణ నియోజకవర్గం ప్రజల అదృష్టమని కొనియాడారు.

## సీఎం ఐదు హామీలు అమలుచేస్తూ సంతకాలు చేయడంపై వేడుకలు

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

సీఎం చంద్రబాబునాయుడు ఐదు హామీలను అమలు చేస్తూ సంతకాలు చేయడంతో విశాఖ ఉమ్మడి పార్టీ కార్యాలయంలో సంబరాలు జరిపారు. లబ్దిదారులకు స్వీట్లు పంచి కేక్ కట్ చేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. చంద్రబాబు సీఎం గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీలు అమలు చేస్తూ సంతకాలు చేశారు. ఇచ్చన ముఖ్యమైన హామీలు అమలు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మోగా డిఎస్సీ పై చంద్రబాబు మొదటి సంతకం చేయడంతో నిరుద్యోగులకు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతుంది. వ్యాపారులకు గత ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు ఈ ప్రభుత్వంలో ఉండవు రాష్ట్ర మంత్రి వర్గం కూర్పు అద్భుతంగా ఉంది. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుంది నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాను నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట ను నిలబెట్టుకుంటాను దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్దిదారులతో ప్రతికా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే 5కీలక హామీలను నెరవేర్చడంతో లబ్దిదారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషిచేస్తానని, దానిలో భాగంగా పలు అంశాలపై ఇప్పటికే చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి లబ్దిదారునికి సంక్షేమం పొందేలా ప్రజల వద్దకే పాలన నినాదంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. లబ్దిదారులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్‌పోర్టులో రామ్‌చరణ్ సందడి

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



విశాఖ ఎయిర్‌పోర్టులో మెగా పవర్ గ్లోబర్ స్టార్ రామ్ చరణ్ సందడి చేశారు. గేమ్ ఛేంజర్ షూటింగ్ కోసం స్పెషల్ ఫ్లైట్‌లో విశాఖపట్నం చేరుకున్నారు. ఆయనకు చిరంజీవి, పవన్‌కళ్యాణ్, రామ్‌చరణ్ అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో హాజరై అభిమాన నటుడికి స్వాగతం పలికిన ఫ్యాన్స్, అనంతరం ఆయన వెంట ర్యాలీగా చేర్రీ బస చేస్తున్న హోటల్ వరకూ వెళ్లి వారి అభిమానం చాటుకున్నారు.

## వైజాగ్ నుంచి తిరుపతికి గుండె తరలింపు

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

గ్రీన్ ఛానల్ ద్వారా విశాఖపట్నం నుంచి తిరుపతికి గుండెను తరలించారు. వైజాగ్ నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి గుండెను వైద్యులు తీసుకొచ్చారు. అక్కడ నుంచి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసుల సహకారంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌కు గుండె తరలించారు. ఇక్కడ ఓ రోగికి దీనిని అమర్చారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## టీచర్ నుంచి హోం మంత్రిగా...

విశాఖపట్నం, ప్రభాతవార్త

మూడు జిల్లాల మంత్రి వంగలపూడి అనితకు హోంమంత్రి పదవి వరించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మంత్రులకు శుక్రవారం శాఖ కేటాయించారు. బుధవారం చంద్రబాబుతోపాటుగా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు హోం శాఖను కేటాయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోను మహిళలకో హోం మంత్రి పదవి దక్కగా, చంద్రబాబు కూడా హోం మంత్రిగా మహిళనే నియమించారు. మరోవైపు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి ఈ మంత్రి వర్గంలో పదవి దక్కించుకున్న ఏకైక ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత నిలిచారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ, పార్టీ పట్ల ఆమె చూపిన విధేయతకు చంద్రబాబు మంత్రి పదవిని కేటాయంచారు. ఈ సారి ఏకంగా హోంమంత్రిని చేశారు. వంగలపూడి అనిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014కు ముందు టీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు పాయకరావు పేట ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ఆమెను పాయకరావుపేట నుంచి కొవ్వూరుకి పంపింది. అయితే 2019 ఎన్నికల్లో ట్రోలింగ్ ఎదుర్కొన్నా వెనక్కి తగ్గలేదు. దీంతో 2004 ఎన్నికల్లో టీడీపీ పాయకరావుపేట నుంచి మరోసారి వంగలపూడి అనితకు అవకాశం ఇచ్చింది. ఈ ఎనినకల్లో అధినేత నమ్మకాన్ని నిలబెడుతూ రికార్డు విక్టరీ కొట్టారు. వంగలపూడి అనిత స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులను కలుపుకుని వెళ్లి 2024 ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి 43,727 ఓట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడమే కాకుండా హోం మంత్రిగా నియమితులయ్యారు. దీంతో రాష్ట్ర ప్రజలు హోం మంత్రి వంగలపూడి అనితకు అభినందనలు తెలిపారు.

## పలు వ్యాధులకు ముందస్తు అవగాహన అవసరం

విశాఖపట్నం,జూన్ 14, ప్రభాతవార్త

పలు వ్యాధులకు ముందస్తు అవగాహన అవసరమని చెస్ట్‌ఫిజిషియన్ కన్సల్టెంట్ డాక్టర్ కొణతాల సురేంద్ర అన్నారు. ప్రపంచ సిఒపిడి దినోత్సవంను పురస్కరించుకుని వ్యాధిపై అవగాహన ద్వారా ముందస్తు చర్యలను శక్తివంతం చేయడంపై వివరించారు. భారతదేశం జాతీయ ఆరోగ్యవిధానంలో 2025 నాటికి దీర్ఘకాలిక శ్వాసకోశ, సహజంగా సక్రమించిన వ్యాధుల వల్ల కలిగే మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సందర్భంగా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పలమనరీ డిసీజ్ (సిఒపిడి) అనేది ఒక ప్రధాన సమస్య. ఎందుకంటే ఈ వ్యాధి భారతదేశంలో మరణాలు, వైకల్యం సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాలు, వ్యాధికి ప్రధానకారణాలు సిఒపిడి నిర్ధారణ చేయబడిన రోగులలో 54 శాతం మందికి వ్యాధి గురించి ఎటువంటి అవగాహన లేదని, ఇటీవల అధ్యయనంలో వెల్లడయ్యిందన్నారు. ప్రమాదానికి కారణం ఇండోర్ కాలుష్యం, పొగ, పొగాకు, బయటి వాయు కాలుష్యం, వ్యవసాయం వంటి పరిశ్రమలలో వృత్తి సంబంధిత కాలుష్య కారకాలకు గురికావడం రెండవదిగా తెలిపారు. స్పిరోమెట్రీ అనే కీలకమైన ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష అవసరంగా పేర్కొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు

గాజువాక,జూన్14,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. ప్రస్తుత రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కిన నేపథ్యంలో గాజువాక నియోజకవర్గ నివాసితుడైన, బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర చీఫ్‌గా నియమించారు. 2014 ఎన్నికలలో గాజువాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావు,2019ఎన్నికలలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన, బిజెపి,తేదేపా కూటమి గాజువాక అభ్యర్ధిగా పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందారు. గాజువాక వైసీపి అభ్యర్థి, రాష్ట్ర ఐటీ,భారీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై సుమారు 95వేల235 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేగా పల్లా చరిత్ర సృష్టించారు. గాజువాక ఎమ్మెల్యేగా అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, అనేక దీర్ఘకాలకి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి గాజువాక ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ కమిటీ చేసిన ఉద్యమానికి సంఘీభావం తెలిపుతూ వారం రోజులుపాటు నిరాహారదీక్షను చేపట్టి ఉక్కు కార్మికులు,నిర్వాసితులకు ఒక భరోషాని కల్పించారు. దీంతో సరైన నాయకుడు పల్లా అంటూ పల్లాపై నమ్మకాన్ని ప్రదర్శించి, ఎన్నికలలో భారీ మెజార్టీని అందించారు. విశాఖలో పార్టీ కష్టకాలంలో అండగా ఉండడంతో ఆయనకు ఈ విజయందక్కిందని పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పల్లాకు పార్టీ పెద్ద పీట వేసిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఒకవైపు మొదటి నుంచి కేడర్‌ను సమాయత్తం చేస్తూ వారికి మనోధైర్యాన్ని నింపుతూ, మరో ప్రక్క అటు చంద్రబాబునాయుడుకు, ఇటు లోకేష్‌కు నమ్మకంగా ఉంటూ విశాఖ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులుగా పార్టీని నడిపించడంతో పార్టీ అత్యంత నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పల్లాను ఆర్థికంగా, ఆస్తిపాస్తులపై ఇబ్బందులకు గురి చేయడంతోపాటు, గాజువాక ప్రధాన కూడలి వద్ద నిర్మిస్తున్న భవనాన్ని అధికార మదంతో,రాజకీయ కక్షతో నేలమట్టం చేసిన, ఎటువంటి జంకు బెంకు లేకుండా పార్టీకే కట్టుబడి ఉన్నారు. ఒక దశలో విశాఖ మేయర్ పదవిని ఎరచూపి పల్లాను లోబర్చుకోవాలనే వైకాపా ప్రభుత్వ ఎత్తుగడకు పల్లా బ్రేకులు వేయడంతోపాటు నారా చంద్రబాబు నాయుడు అడుగు జాడలలో నడవడంతో పార్టీలో మరింత మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వైకాపా ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన,ఎంత ఒత్తిడి తీసుకొచ్చిన వైకాపాకు లొంగకపోవడం, తేదేపాతోనే తన మనుగడ సాధించడంతో ఈ అత్యున్నత పదవికి అధిష్ఠానం ఎంపిక చేసినట్టు తెలుస్తుంది. అంతేకాకుండా గతంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పల్లాకు అత్యున్నతమైన స్థానం కల్పిస్తామని పల్లాకు మాట ఇవ్వడం, అదే మాటగా ఆయనకు ఈ పదవి రావటం తో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపుఅయ్యింది. బిసివర్గం యాదవ కులానికి చెందిన పల్లా ఎన్నిక పట్ల రాష్ట్రంలోని యాదవ సామాజికి వర్గం ఆనందం వ్యక్తం చేస్తుంది. పల్లా ఎన్నికపట్ల విశాఖ,గాజువాక ప్రాంతాలలో పల్లా అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. కాగా తేదేపా రాష్ట్ర అధ్యక్షుడుగా పల్లాకు కీలక పదవి వరించడంతో సి.యం చంద్రబాబు, నారా లోకేష్ ,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులకు కృతజ్ఞతలను చెబుతూ పల్లా శ్రీనివాసరావు ట్వీట్ చేసారు.

## పదవీ చేపట్టిన వెంటనే హామీల అమలు

ఎస్.రాయవరం, జూన్ 14, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే ఐదు హామీల అమలుకు సంతకం పెట్టి అమలుచేసిన ఘనత తెదేపా ప్రభుత్వానిదేనని మండల శాఖ అధ్యక్షుడు అమల కంటి అబద్ధం అన్నారు. శుక్రవారం ఉదయం వెంకటాపురం గ్రామంలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తవెలుగులు తీసుకొచ్చిన రోజుగా అభివర్ణించారు. రాష్ట్రప్రజలు రాష్ట్రంలో సుపరిపాలన జరిగాలని ఆశీర్వదిస్తూ మంచి మెజారిటీ అందించి ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మెగా డిఎస్సీపై సంతకం చేసి నిరుద్యోగుల ఆశలను నెరవేర్చారన్నారు. ఎంతోమంది ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లు, విద్యార్థికులలో నైపుణాభివృద్ధి పెంపొందించేందుకు నైపుణ్య గణన, రైతులకు మేలు చేసే దిశగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ల పెంపు వంటి ఐదు హామీలపై సంతకం చేసి చరిత్ర సృష్టించారని కితా బునిచ్చారు. వృద్ధులు వికలాంగులు, నిరుద్యోగులు, విద్యార్థికులతో పాటు రైతాంగం అన్నార్తులు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నిరుద్యోగులు తమకు మెగా డిఎస్సీ ద్వారా తమకు ఉద్యోగావకాశం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా కార్యదర్శి తుంపాల నాగేశ్వరరావు, కర్రివానిపాలెం మాజీ సర్పంచ్ పినపిత్రుని సూర్యనారాయణ, సీనియర్ నాయకులు మరిశా త్రిమూర్తులు, గ్రామశాఖ అధ్యక్షుడు ముప్పిన శ్రీనువాసరావు, పాలసొసైటీ సభ్యులు నీరుకుండి శ్రీరాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రులకు అభినందనలు..



నక్కపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రకు ఇప్పటివరకు లభించని ప్రతిష్ఠాత్మక హోం శాఖ పదవీ సాధించిన వంగలపూడి అనితకి ఏ.పి. పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, వుమ్మడి విశాఖ జిల్లా తరుపున హృదయ ఒక అభినందనలు తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్షులు సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి, డి.సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్ఠాత్మక రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా, అటవీ శాఖ మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టనున్న కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఏ.పి. పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, వుమ్మడి విశాఖ జిల్లా తరుపున అభినందనలు తెలిపారు.

## పరదా మాటున అక్రమాలు

### టౌన్ ప్లానింగ్ నిబంధనలకు తూట్లు -జోన్-2, జోన్-3 పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు -ప్రేక్షక పాత్ర వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. తెర మాటున అక్రమ నిర్మాణాలను యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొంతమంది సిబ్బంది 'మామూళ్లు' తీసుకుని అనధికార కట్టడాలకు అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసేస్తున్నారు. 'దోచుకున్నోడికి దోచుకున్నంత' అన్న చందంగా ఉంది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొందరి వ్యవహారం. ఇక్కడ సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి అనుమతుల మాటున అడ్డగోలు నిర్మాణాల కు పచ్చజెండా ఊపుతున్నా రనే ఆరోపణలు గుప్పుమంటు న్నాయి.



అందరికీ వాటాలు ఇస్తున్నామనే ధీమాతో టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు. అక్రమ నిర్మాణాలకు పక్కా ప్లాన్ వేస్తున్నారు. అడ్డదారిలో అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఒక భవన నిర్మాణానికి ప్లాన్ పొందాలంటే నిబంధనలకు అనుగుణంగా కొంత చలనా చెల్లించాల్సి ఉంటుంది. కానీ అక్రమార్కులు టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొంతమందికి మామూళ్లు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటున్నారు. దీంతో అనుమతులు లేకుండానే అవినీతి పునాదులపై అంతస్తులు నిర్మిస్తున్నారు. గ్రేటర్ విశాఖ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అనేక భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ముక్యంగా జోన్-2, జోన్-3 పరిధిలో ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### జోన్-3 పరిధిలో..

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జోన్-3 పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకొంటున్నాయి. ఇక్కడి 135 నెంబర్ సచివాలయ పరిధి మద్దిలపాలెం, రామాలయం దగ్గర ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు. విలేకరి ముసుగు ధరించి సదరు వ్యక్తి ఈ నిర్మాణం చేస్తుండడం గమనార్హం. సాధారణ ప్రజలు నిభందనలు కొంచెం అటు ఇటు ఇళ్ల నిర్మాణాలు చేస్తేనే హడావిడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఈయన గారి విషయంలో మౌనం ఎందుకు ప్రదర్శిస్తున్నారో..? అలాగే 115 సచివాలయం పరిధిలో ఓ రాజకీయ నాయకుడు అక్రమ నిర్మాణం జరుపుతున్నాడు. టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడానికి సదరు కార్పొరేటర్ స్థాయి నాయకుడు భారీగానే లంచాలు సమర్పించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జోన్-2 పరిధిలో ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటేశ్వరావు గానే టిపిఒ గానీ మౌనం వహించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### జోన్-2 పరిధిలో..

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జోన్ -2 పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. 43 సచివాలయ పరిధిలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తున్నాడు. నిబంధనలకు పాతర వేసి మరీ దర్జాగా అక్రమ నిర్మాణం చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. అలాగే అదే సచివాలయం పరిదిలో పిఎంపాలెం పోలీస్ స్టేష ఎదురు రోడ్డు,చైతన్య టెక్నో స్కూల్ డౌన్‌లో మరో వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తున్నాడు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మరీ నిర్మాణం చేస్తునట్టు తెలుస్తుంది. నిర్యాణం జరిగే సదరు స్థలానికి ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోయినా అధికారులు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

### అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ..!

అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు అండగా నిలుస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. వాస్తవానికి భవన నిర్మాణానికి ముందే భూమి యజమాని టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును పరిశీలించిన తరువాత టౌన్‌ప్లాన్ విభాగంలో పనిచేసే సర్వేయర్. స్థల పరిశీలన చేసి, కొలతలు వేయాలి. ఆ తర్వాత అది నిర్మాణానికి యోగ్యమైనదా? కాదా? అనేది ధ్రువీకరణ చేయాలి. టౌన్ ప్లాన్ అధికారులు దీనికి ప్లాన్ జారీ చేయిస్తారు. కానీ ఇక్కడ అధికారులు అవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తరువాత ప్లాన్ అప్రూవ్ కాకుండానే భవన నిర్మాణాలు పూర్తవుతున్నాయి. కొందరు కనీసం అనుమతి కోసం దరఖాస్తు చేయకుండానే నిర్మాణాలు కానిచ్చేస్తున్నారు.

## టీడీపీకే మేయర్ పీఠం కొత్త మేయర్ పీలా శ్రీనివాస్..!

### 40 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపి జనసేనలోకి జంప్..! -అవుననే అంటున్న జీవీఎంసీ సీనియర్ కార్పొరేటర్లు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించిన టీడీపి జనసేన బిజెపి కూటమి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ సెన్సేషన్ సృష్టించబోతున్నట్లుగా సమాచారం. మేయర్‌గా ఉన్న గొలగాని హరి వెంకట కుమారి స్థానంలోకి 95వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ పదవిని అలంకరిస్తారని పెద్దఎత్తున ప్రచారం ఊపందుకుంది. అనూహ్యంగా పూర్తి మెజార్టీతో ముఖ్య మంత్రి అయ్యిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కీలక నగరంగా ఉన్న విశాఖపట్నంను సాదా సీదాగా విడిచిపెట్టరని, అందులో భాగంగానే విశాఖ మేయర్ స్థానాన్ని సైతం వైసీపీ ఏలుబడిలో ఉంచేందుకు చంద్ర బాబు ససేమిరా ఇష్టపడరని అంటున్నారు. వైసీపీ ఘోరంగా ఈ ఎన్నికల్లో ఓడిపోయాక ఆ పార్టీ నేతలతో పాటు కార్పొరేటర్లు పక్క చూపులు చూస్తున్నట్లు వినికిడి. అందులో భాగంగా టీడీపి, జనసేన పార్టీల్లోకి అటా యిటా అన్న తలంపుతో టీడీపి, జనసేన పార్టీ ఏదో ఒకదాన్లోకి జంప్ అవ్వడం ఖాయం అంటున్నారు. ఇలా జంపింగ్ మొదలైతే సుమారు 40 మంది వరకూ కొత్త తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందంటున్నారు. టీడీపి, జనసేన, బీజేపీలు మూడు పార్టీలు ఇప్పుడు ఒకే కూటమి కనుక వైసీపీ కార్పొరేటర్లు కూడా కలిసి వస్తే టీడీపి కి మెజార్టీ భారీగా కలిసి వచ్చి టీడీపి అభ్యర్థియే మేయర్ అవ్వడం ఖాయం అంటున్నారు. ఒక వేళ అదే జరిగితే 95వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ మేయర్ అవుతారనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ మేయర్ని బలంగా వాగ్ధాటితో నిలదీసి కౌన్సిల్‌లో ముప్పు తిప్పలు పెడుతోన్న పీలా శ్రీనివాస్ మేయర్ స్థానంలో కూర్చుంటే కూర్చోండి.. కూర్చోండి. అంటూ ఇంతకాలం చిరాకు పడ్డ గొలగాని హరి వెంకట కుమారి ప్రతిపక్ష కార్పొరేటర్‌గా మిగిలిపోయి అధ్యక్షా.. అధ్యక్షా... అనాల్సి వస్తుందని జీవీఎంసీ వర్గాలు గట్టిగానే పెద్ద పెద్ద అంచనాలు చేస్తున్నాయి. ఇదే జరిగితే ఇక వైసీపీ మూటా ముల్లె సర్దేసుకున్నట్లేనని పరిశీలకులు అంటున్నారు.

## దటీజ్ చంద్రబాబు..!

### నాడు అడ్డుకొన్న వాళ్ళే.. నేడు ప్రోటోకాల్‌తో తీసుకెళ్లారు :హెూంమంత్రి వంగలపూడి అనిత

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

చంద్రబాబు కేబినెట్‌లోని మంత్రులకు తాజాగా శాఖలు కేటాయించారు. తెలుగుదేశం పార్టీలో మహిళా నేతలు చాలా మందే ఉన్నా.. వారిలో ఫైర్ బ్రాండ్లు మాత్రం అతి కొద్దిమందే ఉన్నారు. వారిలో తొలి వరుసలో ఉన్న నేతల్లో వంగలపూడి అనిత ఒకరన్నది సుస్పష్టం. అలాంటి నెంబర్ వన్ ఫైర్ బ్రాండ్ వంగలపూడి అనితకు హెూం శాఖను కేటాయించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలువురు మంత్రులు.. ప్రతిపక్ష పార్టీ అధినేతలపై మాటల దాడికి దిగితే.. వాటినన్నింటికి తన మాటలతో సమాధానమిచ్చిన ఒకే ఒక్క మహిళా నేత వంగలపూడి అనిత అని చెప్పొచ్చు.. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాటి వైసీపీ చేసిన ఆరోపణలకు పక్కాగా లెక్కలు సరి చూసేందుకే వంగలపూడి అనితకు ఈ శాఖను కేటాయించారనే ఓ చర్చ సైతం పోలిటికల్ సర్కిల్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రజా సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడానికి ఇదే డీజీపీ కార్యాలయానికి తాను అనేక సార్లు వెళ్తూ ఉంటే రోడ్డు మీద ఆపారని తాజాగా శుక్రవారం హెూంమంత్రి వంగలపూడి అనిత ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పడం వైరల్‌గా మారింది. ఇంకా ఆమె ఎమ్మారంటే.. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అనేక అక్రమాలు, అన్యాయాల పైన తాను రిప్రజెంట్ ఇవ్వడానికి వెళ్లగా మభ్యపెట్టి అడ్డుకున్నారని అన్నారు. ఎస్పీ లేదా ఐపీఎస్ అధికారి ఎవరికో ఒకరికి రిప్రజెంట్ ఇస్తానని కోరగా హెడ్ కానిస్టేబుల్ లేదా ఎస్సై స్థాయి అధికారికి రిప్రజెంట్ ఇచ్చి వెళ్ళమన్నారని గుర్తు చేశారు. దీంతో తాను వినతి పత్రాన్ని చించేసి ఏదో ఒక రోజు మీరే ప్రోటోకాల్ తనను లోపలి తీసుకెళ్లే రోజు వస్తుందని శపథం చేసినట్టు హెూంమంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. అదే విధంగా ఈ రోజు తనను ఆనాడు అడ్డుకొన్న వాళ్ళే ప్రోటోకాల్‌తో డీజీపీ కార్యాలయం లోపలికి తీసుకెళ్లారని అంటూనే అదీ... నా చంద్రబాబు నాయుడు గొప్పతనం అని హెూం మినిస్టర్ వంగలపూడి అనిత సంతోషం వ్యక్తం చేశారు.



మంత్రి గుమ్మడి సంధ్యారాణి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ (పాడేరు, ప్రభాతవార్త)

# మాట తప్పని మడమ తిప్పని చంద్రబాబు

## టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త




మాట తప్పని మడమ తిప్పని చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కుర్చీలో కూర్చున్న వెంటనే కీలక మైన పథకాలు పై సంతకాలు పెట్టి మాట తప్పను మడమ తిప్పను అని చంద్రబాబునాయుడు రుజువు చేశారని అన్నారు. తిరుపతిలో అన్న ప్రసాదం కూడా నాణ్యత లేకుండా చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని అన్నారు. అతి తొందరలో లోనే మేయర్‌ను దించుతాం అత్యంత అవినీతి పరులుగా వ్యవహరించారు కొన్ని సాంకేతిక మార్పులు చేసాకా మేయర్ మార్పులు జరుగుతాయని చెప్పారు. గోపినాథ్ రెడ్డి అనే వ్యక్తి వేలాది కోట్ల రూపాయలు విశాఖలో దోచుకున్నారడు జగన్ ఏం ఎల్ సిలను హిప్నాటిజం చేస్తున్నారు. చంద్రబాబుది ప్రజాస్వామ్యపాలన జగన్‌రెడ్డి లాఇగా కక్షపూరిత పాలన ఉండదు అని పేర్కొన్నారు. జగన్ ఐదు ఏళ్లలో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసేవాడు వచ్చే ప్రభుత్వంకు చర్యలు ఉన్నాయి అని అన్నారు. నిన్న ఐదు పథకాలకు చంద్రబాబు సంతకం చేయడం ప్రజలకు మేలు చేయడమే రాగానే సుపరిపాలన మొదలయ్యిందనేది సంకేతాలు దేవుణ్ణి క్విడ్ ప్రోకోకు ధర్మారెడ్డి, అనిల్‌కుమార్ సింఘాల్‌లు పాల్పడ్డారు జగన్ తొత్తులైన ఈ ఇద్దరిపైనా చర్యలు తప్పవు టైకూన్ దగ్గర రోడ్డు డివైడర్ తొలగించి ప్రజలకు విముక్తి కలిగించాం దసపల్లా భూములు అప్పగింత పైనా ప్రభుత్వం చర్యలు ఉంటాయి వైసీపీ నేతల కబంధ హస్తాల్లో చిక్కుకున్న హాయగ్రీవ, ఎన్ సిసి భూములు స్వాధీనం చేసుకుంటాం. విశాఖను పట్టి పీడించిన అవినీతి చీడ పురుగుల భారతం పడతాం జగన్‌కు దింపుడు కళ్లెం ఆశలు మొదలెట్టాడు అని అన్నారు. కార్పొరేటర్లు జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు లీగల్ సెల్ అధ్యక్షుడు దత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి లీగల్ సెల్ సభ్యులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.

# మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

## కళింగ సంక్షేమ సమితి అధ్యక్షుడు రమణ

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త




రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కొలువుధీరిన వేళ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల మంది ఉన్న కళింగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించకపోవడం బాధాకరం అని కళింగ సంక్షేమ సమితి అధ్యక్షుడు కే వీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తమసామాజిక వర్గమైన కళింగులకు తగిన ప్రాధాన్యత కల్పించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు చంద్రబాబునాయుడు వపన్‌కళ్యాణ్ పురంధేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలో 15వేలు ఓట్లు వున్నాయి. నెల్లూరులో ఇద్దరు కళింగ నేతల సహకారంతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయానికి కృషి చేసారు. శ్రీకాకుళంలో ఇద్దరు ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, కూన రవికుమార్, గెలిచారు. చంద్రబాబు నాయుడు స్పందించిన వీరికి మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలి అని కోరారు. పొందూరు సూర్యనారాయణ మాట్లాడుతూ కూటమి నాయకులకు అభినందనలు తెలిపారు. 1953 నుంచి కళింగ సమితి గుర్తింపు కలిగి వుంది. 14లోల జనాభా వుంది. లోకేష్ పాదయాత్రలో తమకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు అనిగుర్తు చేశారు. డా. వెంకట్ మాట్లాడుతూ శ్రీకాకుళం కళింగ సీమగా పేరు గాంచింది. న్యాయ వాదీ నరసింహ స్వామి మాట్లాడుతూ ఉత్తరా ంధ్రలో కలింగులు ఎంతో సేవలు అందించారు అని తెలిపారు. మీడియా సమావేశంలో కళింగ సంక్షేమ సమితి నాయకులు ఎం వీ రమణ వెంకట్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



పోర్టు ఏరియాలోని శ్రీశృంగమని పర్వతంపై వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణమహోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈనెల 17నుంచి 23వ తేదీ వరకు ఈవేడుకలు నేత్రపర్వంగా జరుగుతాయి. 17న విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం 18వ తేదీ సాయంత్రం మేళతాళాలు మంగళ వాయిద్యాలతో శ్రీహరి కళ్యాణాన్ని దేదీప్యమానంగా నిర్వహిస్తారు. 19వ తేదీన సుప్రభాత సేవ, హోమాలు 20న పండిత గోష్టి మహాదాశీర్వచనం ఉంటుంది 21వ తేదీ మధ్యాహ్నం 4గంటలకు శ్రీస్వామివారి తెప్పోత్సవం 22వ తేదీన పూర్ణాహుతి, సముద్రస్నానం జరుగుతుంది. 23న శ్రీ పుష్పయాగం రుత్వికసన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయి 29వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును, ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు.

# చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్‌సి పై తొలి సంతకం

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీ పై సంతకం చేశారన్నారు. మోగా డిఎస్సీ పై తొలి సంతకం చేసి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకోవడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేయడంతో రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెల్లువెత్తాయన్నారు. పెన్సన్లు రూ. 4వేలకు పెంచుతూ మూడో సంతకం చేయడంతో అవ్వతాతలు మా పెద్ద కొడుకుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అంటూ దీవిస్తున్నారు. అన్న క్యాంటిన్ల ఏర్పాటుపై 4సంతకం చేయడంతో అర్ధాకలితో అలమటిస్తున్న నిరుపేదలు మా కడుపులు నింపుతున్న నువ్వు చల్లగా ఉండాలని దీవిస్తున్నారు. నైపుణ్య గణనపై ఐదోయ సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చారన్నారు.

స్వతంత్ర వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎన్ఏడి, వేపగుంట, పెందుర్తి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 17-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా

సీతంపేట, విశాఖపట్నం -530016

# మనోధైర్యంతోనే క్యాన్సర్‌ను జయించవచ్చు

## 'ట్రీంఫ్ టుగెదర్' కార్యక్రమంలో క్రైమ్ డిసిపి పి.వెంకటరత్నం

ఆరిలోవ, జూన్ 14, ప్రభాతవార్త



మనోధైర్యంతోనే క్యాన్సర్‌ను జయించవచ్చునని, మనోధైర్యాన్ని మించిన మందు లేదని క్రైమ్ డిసిపి పి. వెంకటరత్నం అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ అపోలో క్యాన్సర్ సెంటర్‌లో 'ట్రీంఫ్ టుగెదర్' ఎ సెలబ్రేషన్ ఆఫ్ క్యాన్సర్ సర్వైవర్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రైమ్ డిసిపి పి. వెంక టరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడి జయించిన విజేతలు వారి అచంచలమైన స్ఫూర్తిని, సంకల్పాన్ని ప్రత్యేకంగా అభినందించారు. క్యాన్సర్ సంరక్షణను మెరుగుప రచడంలో అపోలో యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాల జిస్ట్ డాక్టర్ సుమన్‌దాస్, డాక్టర్ రాకేష్‌రెడ్డి క్యాన్సకు వ్యతిరేకంగా పోరాడి జయించిన విజేతలు వారి అద్భుతమైప ప్రయాణాన్ని అభినందిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బాలకృష్ణ, కార్పొరేట్ రిలేషన్స్ డీజీఎం విజయసారధి, ఆంకో హెచ్‌ఓడి సత్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న డా.ఎవి నాగేశ్వరరావు 'మెలోడి' సినీగీతాలు

జగదాంబ,జూన్ 14, ప్రభాతవార్త



ఇటీవల చెన్నైలో గాయకుడిగా డాక్టరేట్ పొందిన ఎసిటిఒ, ప్రముఖ ఘంటసాల గాయకుడిగా పేరొందిన డా.నాగేశ్వరరావు శుక్రవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మెలోడిక్రియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గాయకుడు డా.నాగేశ్వరరావును సంస్థ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంచూరియన్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసిటిఒ నాగేశ్వరరావు కళారంగానికి చేసిన సేవలను కొనియాడి అభినందించారు. ఈ సందర్భంగా డా.ఎవి నాగేశ్వరరావు, గాయనీమణి భాగ్యలక్ష్మితో కలిసి అలనాడు ఘంటసాల ఆలపించిన సినీ గీతాల ను గానంచేసి సంగీతాభిమానుల హర్షధ్వారాలందుకున్నారు. ఆచార్య జిఎసెన్‌రాజు చేతుల మీదుగా డా.ఎవి.నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మెలోడిక్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంస్థ కార్యదర్శి ఎంవిరాజశేఖర్, కొణతాల రాజు, భయ్యాశ్రీనివాస్, ఎం.మస్తాన్‌రెడ్డి, వి.నాంచారయ్య, వై.కృష్ణమూర్తి, పుండరీకుమార్, మంజుల తదిత రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా లక్ష్మీస్వరూప వ్యవహరించారు. సన్మానగ్రహీత, గాయకుడు డా.ఎవి.నాగేశ్వరరావు తనకు సన్మానం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు మానసిక పరిపక్వత

ఆనందపురం, జూన్ 14, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో గల పిల్లలకు మానసిక పరిపక్వత కలిగే విధంగా శిక్షణను అందిస్తున్నామని భీమిలి ఐసిడిఎస్ పిఒ ఎం శ్రీదేవి చెప్పారు. మండలంలోని గంభీరం పంచాయితీ కల్లివానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ 3నుంచి 6సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటల ద్వారా క్రమశిక్షణతో శారీరక మానసిక, సాంఘిక అభివృద్ధిలను కలిగిస్తున్నా మని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా సంసిద్ధత చేసిన పిల్లలు బడి మాని వేయకుండా ప్రీ స్కూల్ సర్టిఫికేట్స్ ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుతున్నామని చెప్పారు. ఈసందర్భంగా కల్లి వానిపాలెం కేంద్రానికి చెందిన ఆరుగురు పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ పివి రత్నం ఉమా జానికి కార్యకర్త పి కృష్ణకుమారి తల్లులు పాల్గొన్నారు.

# ఆనందపురంలో అన్న క్యాంటిన్‌ను ఏర్పాటు చేయాలి

ఆనందపురం, జూన్ 14, ప్రభాతవార్త



వ్యాపార వాణిజ్య కేంద్రంగా ఉన్న ఆనందపురం జంక్షన్ లో అన్నక్యాంటిన్ ను ఏర్పాటు చేయాలని మండలంలోని తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు కోరారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ ఆనందపురం జంక్షన్‌లో ప్రతి రోజు కూరగాయాలు పువ్వులు మార్కెట్ జరుగుతుండగా వందలాదిమంది రైతులు కొనగోలుదారులు వ్యాపారులు ఇక్కడికి వస్తుంటారు అని తెలిపారు. అలాగే ఆనందపురం జంక్షన్ కు ఉపాధి కోసం చాలామంది ఇతర ప్రాంతాల నుంచి తరలి వస్తుంటారని చెప్పారు. ఇక్కడ అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తే పొట్ట చేత పట్టుకొని వచ్చే కూలీలకు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని అన్న క్యాంటిన్ ఏర్పాటుకు కృషి చేయాలని బిఆర్‌బి నాయుడు కోరారు.

# ప్యాకర్స్ అండ్ మూవర్స్‌కు ఆగడాలకు అడ్డుకట్ట

## ది వైజాగ్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాఖపట్నం, జూన్14, ప్రభాతవార్త




ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో జరుగుతున్న అనధికార కార్యకలాపాల నిర్మూలనకు ది వైజాగ్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (2022) పని చేస్తోందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సురేంద్రరావు, ఎ.నూకేష్ తెలిపారు. అక్కయ్యపాలెంలోని అసోసియేషన్ సిటీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అసోసియేషన్ 2022లో ప్రారంభమైందని దీని ముఖ్య ఉద్దేశం కొంత మంది ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో కొన్ని రకాల అనధికారిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వీటిపై నోటీసులు జాతీ చేశామని, వీటిని నిలువరించే నేపథ్యంలో చర్చిఏర్పాటు చేశామని వివరించారు. అసోసియేషన్ సభ్యుల ద్వారా ప్యాకర్స్ అండ్ మూవర్స్ సేవలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చాలా మంది ఎలాంటి అనుభవం లేకున్నా ప్యాకర్స్ పనులు చేస్తూ ప్రజలను కొంతమేర ఇబ్బందులు గురిచేస్తున్నారని ఇది తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇంటి ఇంటి సామాన్లు రవాణా చేసుకోవాలని సూచించారు. తద్వారా అనధికార వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయడంలో అసోసియేషన్ వారికి సహకరించేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. అసోసియేషన్‌లో సభ్యత్వంతీసుకునేందుకు ఆశక్తి ఉన్నవారు 9949124137 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డేటి సత్తిబాబు, కోరుబిల్లి ఈశ్వరరావు, కోశాధికారులు సిహెచ్ శ్రీకాంత్, ప్రమోద్‌రెడ్డి, సతీష్ అదనపు కార్యదర్శులు రవీంద్ర నాయర్, ఇల్లా రమేష్, వెంటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంపులు ముగింపు

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ 8 నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలను రెగ్యులర్ కోచింగ్‌కార్యకలాపాలకు ఆకర్షించడానికి, పిల్లల వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడం మరి యు చిన్నవయస్సులోనే ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించడం, ప్రోత్సహించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిం చడంకోసం సాప్ ద్వారా ప్రతి సంవత్సరం వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నారని జిల్లాక్రీడా అభివృద్ధి అధికారిణి జూన్ గాలియట్ జిల్లా క్రీడాప్రాదికార సంస్థ విశాఖపట్నం తెలిపారు. వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణ సమయంలో అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, ఫుట్‌బాల్ హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తు కీర్తి (ఖేల్ ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్) మూల్యాంకనాన్ని కూడా నిర్వహించాలని సూచనలు ఇవ్వబడ్డాయి. ఖేల్ ఇండియా కోచ్‌లు, సాప్ కోచ్‌ల సీనియర్ అథ్లెట్ల సేవలు ఉపయోగించుకుని జిల్లాకు 200 మంది అథ్లెట్లు లక్ష్యంగా గుర్తించాలని శాప్ సూచించింది. దీనికి సంబంధించి, జిల్లాక్రీడాప్రాధికార సంస్థ, విశాఖపట్నంవారు విశాఖపట్నం జిల్లాలోని (రూరల్/అర్బన్) వివిధ కేంద్రాల్లో వేసవిక్రీడాశిక్షణా శిబిరాలు 14 క్రీడావిభాగాలలో 15.5.2024 నుండి 14.6.2024 వరకు నిర్వహించారు. దీనికి సంబంధించి డిఎస్ఎ ఇన్డోర్ స్టేడియం, గోపాలపట్నం,విశాఖపట్నంలో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు ముగింపు కార్య క్రమాన్ని 14వ తేదీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ వెంకటేశ్వరరావు ద్రోణాచార్య అవార్డీ, బాక్సింగ్ కంచరాన సూర్యనారాయణ, సెక్రటరీ, డిస్ట్రిక్ట్ ఒలింపిక్ అసోసియేషన్, విశాఖపట్నం, జూన్‌గాలియట్, జిల్లాక్రీడా అభివృద్ధి అధికారిణి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, విశాఖపట్నం, క్రీడా శిక్షకులు, కార్యాలయం సిబ్బంది జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, విశాఖపట్నం వారు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలాలయంలో కోలువుతీరిన బంగారమ్మ

సింహాచలం జూన్ 14 ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం అడవివరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ బాలాలయం కోలువు తీరింది. గ్రామ ఆచారాన్ని అనుసరించి అమ్మవారు పూజారిలు లండ.వెంకటరమణ, లండ. త్రినాద్, ఆలయ అర్చకులు బిగ్రాహాలను బాలాలయంలో కోలువు తీర్చారు. ముందుగా అమ్మవారును పైడితల్లిమ్మ వారి ఆలయం నుండి తోడ్కోని వచ్చి క్షిర, జలాభిషేకాలు జరిపించారు. కార్పోరేటర్ పి.వి.నరసింహం, పూజారులు, మహిళలు అమ్మవారికి అభిషేకం చేశారు. ఆచారాన్ని అనుసరించి పూజరులు హరతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోన్నారు. సుమారు 34 లక్షలు రూపాయలతో దేవస్థానం ఈ ఆలయాన్ని పునర్ నిర్మాణం చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఇ.ఇ. రాంబాబు, సూపరిండెంట్ అప్పారావు, సీతంనాయుడు, లండ.భాస్కర్ తదితరలు పాల్గోన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

సింహాచలం జూన్14 ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని తూర్పు శాసన సభ్యుల వెలగపూడి రామకృష్ణబాబు దపంతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధి కారి పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# విశాఖను పీడించిన అక్రమార్కుల భరతం పడతాం

## దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి సీతంరాజు

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖలో భూ దందాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి భరతం పడతామని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కూర్చి లో కూర్చున్న వెంటనే కీలకమైన పథకాలపై సంతకాలు పెట్టి మాట తప్పను మడమ తిప్పను అని చంద్రబాబు రుజువు చేశారని అన్నారు. తిరుపతిలో అన్న ప్రసాదం చాలా పవిత్రమైనదని, అటువంటి అన్న ప్రసాదం కూడా నాణ్యత లేకుండా చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని అన్నారు. అతి తొందరలోనే మేయర్ ను దించుతామని, అత్యంత అవినీతి పరులుగా వ్యవహరించారని అన్నారు. కొన్ని సాంకేతిక మార్పులు చేసాకా మేయర్ మార్పులు జరుగుతాయని చెప్పారు. గోపీనాథ్ రెడ్డి అనే వ్యక్తి వేలాది కోట్ల రూపాయిలు విశాఖలో దోచుకున్నాడని, దసపల్లా భూముల వ్యవహారంలో గోపీనాథ్ పాత్ర ఏంటో తెలుస్తామని అన్నారు. ఐదేళ్ల క్రితం గోపీనాథ్ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పటి ఆర్థిక స్థితి ఏంటన్న విషయమై విచారణ జరిపిస్తామని అన్నారు. అలాగే ఆయన పేరిట ఉన్న భూములు, ఆస్తులపై తమకు సమాచారం ఉందని అన్నారు. జగన్ ఏంఎల్‌సిలను హిప్నాటిజం చేస్తున్నారని, చంద్రబాబు ది ప్రజాస్వామ్య పాలన, జగన్ రెడ్డి లాగా కక్ష పూరిత పాలన ఉండదు అని పేర్కొన్నారు. జగన్ ఐదు ఏళ్లలో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసేశాడని, వచ్చే ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు కలిగించేలా జగన్ చర్యలు ఉన్నాయని అన్నారు. ఐదు పథకాలకు చంద్రబాబు సంతకం చేయడం ప్రజలకు మేలు చేయడమేనని, రాగానే సుపరిపాలన మొదలయ్యిందనడానికి సంకేతాలని అన్నారు. ప్రజల ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వరునికే వైసీపీ అధికారులు శఠగోపం పెట్టారని, క్విడ్ ప్రోకోకు ధర్మారెడ్డి, అనిల్ కుమార్ సింఘాల్‌లు పాల్పడ్డారని అన్నారు. జగన్ తొత్తులైన ఈ ఇద్దరిపైనా చర్యలు తప్పవని అన్నారు. టైకూన్ దగ్గర రోడ్డు డివైడర్ తొలగించి ప్రజలకు విముక్తి కలిగించామని, దసపల్లా భూ అప్పగింత పైనా ప్రభుత్వ చర్యలు ఉంటాయని అన్నారు. వైసీపీ నేతల కబంధ హస్తాల్లో చిక్కుకున్న హాయగ్రీవ, ఎన్‌సిసి భూములు స్వాధీనం చేసుకుంటామని, విశాఖను పట్టి పీడించిన అవినీతి చీడ పురుగుల భారతం పడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. లీగల్ సెల్ అధ్యక్షుడు దత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి లీగల్ సెల్ సభ్యులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Gampa Kankavalli Mother of Gampa Avanish S/O Gampa Venkata Prabhakara Jagadish, R/O 305, Sai Simhadri Enclave, Sramasakthinagar, Vizag Changing My Son Name From Gampa Avanish To Gampa Avaneesh S/O Gampa Venkata Prabhakara Jagadish, Henceforth Being Son Called As Gampa Avaneesh For All Purposes. (Ro.No.11123)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

(రూలు-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (రూల్సు) నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : సిరిమిశెట్టి పోతురాజు **& శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి : లేటు సిరిమిశెట్టి అప్పన్న, డోర్ నెం.30-82-1/29, రోడ్డు నెం.3, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530046. వారు **తేది:04-04-2024** నాటికి బ్యాంకుకు (మొత్తంగా) చెల్లించవలసిన సరాసరి బకాయి **రూ.43,98,296/-** (అక్షరాల నలభై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.05-04-2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది:05-04-2024న** డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది:10-06-2024న నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది:04-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.43,98,296/-** (అక్షరాల నలభై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.05-04-2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. ఏమైనా జమలు ఉన్నచో తగ్గించబడును.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

**శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీదేవి, భర్త : సిరిమిశెట్టి పోతురాజు గారికి చెందిన ఆస్తి :** విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ ఎస్.ఆర్.ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ప్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్డ్ వుడా లే అవుట్ బిఎల్‌పి నెం.36/92)తో కూడిన మొత్తం 267 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.30-82-1/29తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఎమ్.వి. ప్రసాద్ గారి భవనం, **దక్షిణం :** ఇట్ల అనురాధ గారికి చెందిన ఆస్తి, **పడమర :** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు. **స్థలం కొలతలు : తూర్పు వైపు:** 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం వైపు :** 40 అ॥లు లేదా 12.19 మీ॥లు, **పడమర వైపు:** 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **ఉత్తరం వైపు :** 40 అ॥లు లేదా 12.19 మీ॥లు.

తేది : 10-06-2024 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-2

## 5 పథకాలపై విశేష స్పందన : ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, జూన్ 14, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 5 పథకాలు పై తొలిసంతకం చేయడంపై లబ్ధిదారులు విశేష స్పందన వచ్చిందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబినాయన) అన్నారు. శుక్రవారం స్థానిక దర్బార్ మహాల్లో 5పథకాలుపై లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ లబ్ధిదారుల మాటల్లో అడిగి తెలుసు కొన్నారు. ఈకార్యక్రమంలో కర్రిఅప్పలనాయుడు మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ నిలుపుదలతో చాలా సంతోషంగా ఉందని అన్నారు. వికలాంగులు గంగాడరాము మాట్లాడుతూ మాకుటుంబాలును ఇకపై ఫోషించుకోవడం చాల సులభతరం అవుతుందని అన్నారు. అంకుల్ మాట్లాడుతూ అన్నాక్యాంటిన్‌తో పేదల కడుపునిండుతుందని అన్నారు. సంతోకుమారి మాట్లాడుతూ డిఎస్సీతో నిరుద్యోగ సమస్యతోపాటు విద్యాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. స్కిల్ డవలెఫ్‌మెంటువలన ప్రతీ నిరుద్యోగి మంచి నిష్టాతునిగా తయారు అవుతాడని అన్నారు.. ఈకార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి మంచి స్పందనరావడంతో నాయన సంతోషం వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు రాంబర్కిశరత్ ,మున్సిపల్ కౌన్సిలర్ గెంబలిశ్రీనివాసరావు వెలగాడ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.3ను పునరుద్ధరించాలి..

కురుపాం, జూన్ 14, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో గిరిజనుల కోసం జీవో నెంబర్ 3ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని దానిని వెంటనే అమలు చేయాలని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు హారిక చంద్రశేఖర్ అన్నారు. జీవో నెంబర్ 3 ఇవ్వడం గిరిజనులకు చాలా ఆనందదాయకమైతే నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే జీవో అమలు చేస్తారని ఆశించామన్నారు. తొలి సంతకం మెగా డిఎస్సీ దృష్టి పెట్టడం సంతోషం వ్యక్త పరిచారు. అయితే డిఎస్సీ నోటిఫికేషన్ వెలువడక ముందే జీవో నెంబర్ 3ని పునరుద్ధరిస్తే ఆదివాసీ ప్రాంతంలో చాలా మంది ఆదవాసీ నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతుందని దీనిపైఔ ప్రభుత్వ పునరాలోచన చేసి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి ఆదివాసీ కలను నెరవేర్చాలని ఆదివాసి గిరిజనాభ్యుదయ సంఘం తరపున మని అన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన



చీపురుపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ పాలన కొనసాగుతుందని చీపురుపల్లి నియోజకవర్గ టీడీపి బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ అన్నారు. శు క్రవారం కుమరాం గ్రామ సర్పంచ్ ముల్లు రమాదేవి సారధ్యంలో గ్రామంలో నిర్వహించిన సిసి రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో తమ పంచాయతీ పాలకులు కూడా ముందంజలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు గొర్లె రమేష్, అంపోలు జోగులు, గడ్డం సన్యాసప్పలనాయుడు, గడ్డి సత్యం, వార్డు మెంబర్ పల్లి రెడ్డి రమేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన సిఐ

కురుపాం, జూన్ 14, ప్రభాతవార్త



ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని మర్యాదపూర్వకంగా ఎల్విన్ పేట సి.ఐ సత్యనారాయణ ఆమె నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఎల్విన్‌పేట, కురుపాం ఎస్.ఐలు శివప్రసాద్, షణ్ముఖరావు, రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## రక్తదాతలు స్ఫూర్తి దాతలుగా నిలవాలి..



చీపురుపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాతలుగా నిలవాలని చీపురుపల్లి ఆశా యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. శుక్రవారం రక్తదాతల దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి పట్టణానికి చెందిన వైకుంఠరావు అనే రక్తదాతను ఆయన ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు 16సార్లు రక్తదానం చేసిన వైకుంఠరావుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాపాయ స్థితిలోకి వెళుతున్నారన్నారు. వైకుంఠరావుని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## భారీ ఈదురుగాలుల వర్షం బీభత్సం

సాలూరు, జూన్ 14, ప్రభాతవార్త



పట్టణంలో శు క్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ఎక్కడికక్కడే చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ప్రజలు భయాందోళన గురయ్యారు. మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న చెట్లు కొమ్మలు వర్షం కారణంగా పడిపోవడంతో వాటి కింద పలు ద్విచక్ర వాహనాలు ఉండిపోవడంతో నష్టం వాటిల్లింది. అంతేకాకుండా టౌన్ పోలీస్టేషన్ ఆవరణలో చెట్లు కూలిపోవడమే కాకుండా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కలగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పలు ప్రాంతాల రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనదారులు, పాదచారులకు రాకపోకలకు అంతరాయం కలిగింది.

## మంత్రి సంధ్యారాణికి ప్రజలు అపూర్వ స్వాగతం



సాలూరు, జూన్ 14, ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గ ప్రజలు బారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన గుమ్మిడి సంధ్యారాణి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత శుక్రవారం పట్టణానికి రావడంతో ప్రజలు టీడీపీ శ్రేణులు అభిమానులు ఎంతో ఆనందంగా ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. పట్టణానికి చేరుకున్న సంధ్యారాణి ముందుగా గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి ఊరేగింపుగా బయలుదేరగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు మేళతాళాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ పట్టణ రహదారి గుండా విజయోత్సవ ర్యాలీ ఎంతో ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు.

## ప్రజా పాలనకు శ్రీకారం.. టీడీపీ నేతల హర్షం

గజపతినగరం, జూన్ 14, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారంలోఇకి వచ్చిన తమ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని టిడిపి నాయకులు, మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీదర్,గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కర నాయుడు, అట్టాడ లక్ష్మునాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఐదు దస్త్రాలపై సంతకాలు పెట్టి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టాగరని అన్నారు. మెగా డిఎస్‌సి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్లు నాలుగువేల రూపాయిలకు పెంపుదల, అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సెస్ వెంటనే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వంచర్యలు తీసుకోవడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తమ ప్రభుత్వం మరిన్ని ప్రజా రంజకమైన పదకాలను అమలు చేయనున్నదని అన్నారు. అలాగే ఎంఎల్‌ఎ కొండపల్లి శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజక వర్గ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఈ ఐదు దస్త్రాలపై పలువురు లబ్దిదారులు తమ అభిప్రా యాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంధి రామునాయుడు, జి.గోవింద, రుంకాన అరుణ, బెజవాడ బంగారు నాయుడు, మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక సత్యనారాయణ, లంక చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం... రైతులకు లాభదాయకం



గరుగుబిల్లి, జూన్ 14, ప్రభాతవార్త

మండలంలోని లఖనాపురం గ్రామంలో శుక్రవారం నాడు ముదిలి విజయంకుశం, ఇతర రైతులు కలిసి పదెకరాల్లో వేసుకున్న 20 నుంచి 30 రకాలు కలిగిన నవధాన్యాలు మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలోని ప్రధానమైన నవధాన్యాలను ప్రతి రైతు తమకున్న విస్తీర్ణంలో వేసుకోవడం వల్ల పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, పంట దిగుబడులు పెరగడంతో పాటు పెట్టుబడులు తగ్గించడం జరుగుతుందని, భూమి సారవంతం చెందడంతో పాటు నీటి నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటుందని, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడంతో పాటు, ప్రకృతిని పరిరక్షించడం, వాతావరణ కాలుష్యం లేకుండా చేయడం జరుగుతుందని జిల్లాలో 15 నిముషాల్లో ఈ విధమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ఈ సంవత్సరం రుతు పవనాలు అనుకూలంగా ఉండటం వల్ల పంటలు దిగుబడులు ఆశాజనకంగా ఉంటుందని ఈ పద్ధతిలో వరి,రాగి వేసుకోవడం వల్ల ఎక్కువ దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతి కార్యకర్త రైతులకు అందుబాటులో ఉండి అమలు చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. దిగుబడులు, ఆదాయ, వ్యయాలు తదితర అంశాలను చర్చించడం తీసుకోవడం జరిగింది. రైతుభరోసా కేంద్రంలోని సేవలను రైతులందరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జీవరాశులకు నష్టం కలిగించే ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా లభించే వనరులను కృత్రిమ ఎరువులను ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది. ఎస్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, ఎం.అప్పలనాయుడు, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, గౌరునాయుడు, రైతులు సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

## పాలవలస క్షేత్ర సహాయకునిపై వేతన దారులు ఫిర్యాదు



గుర్ల, జూన్ 14, ప్రభాతవార్త

పాలవలస గ్రామ ఉపాధి హామీ క్షేత్రసహాయకుడు మాకొద్దంటూ వేతనదారులు శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ మేరకు సంబంధిత కార్యాలయ సిబ్బందికి ఫిర్యాదు అందజేశారు. ఫిరా ్యదులో పేర్కొన్న మేరకు మూడు సంవత్సరాల క్రితం క్షేత్ర సహాయకుడును వివిధ రకాల ఆరోపణలతో విధులు నుంచి తొలగించారన్నారు. సాంకేతిక సహాయకుడు ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల హైకోర్టు నుంచి ఆదేశాల మేరకు సత్యనారాయణ మళ్లీ విధులకు హాజరయ్యారు. ఈ మేరకు గ్రామ వేతనదారులు ఎఫ్ఎ నిధులు నిర్వర్తించడం మాకు ఇష్టం లేదని ఆరోపణలు చేశారు. వెంటనే అతనితో పనులు చేయించొద్దంటూ వేతనదారులు ఎంపిడివో వెంకటరమణ, ఏపీవో కామేశ్వరరావుఉ ఫిర్యాదు అందించి ఆందోళన చేపట్టారు.

## పిల్లల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

దత్తిరాజేరు, జూన్ 14, ప్రభాతవార్త



పిల్లల పెంపకం, కుటుంబ సంరక్షణ పిల్లలు పోషణ్ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిడిపిఒ నాగమణి వైద్యాధికారి సతీష్‌కుమార్ అవగాహన సదస్సును శుక్రవారం మండల సమైక్య భవనం, కె.కొత్తవలస సచివాలయ భవనంలో అంగన్వాడీ హెల్పర్లు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రారంభ బాల్య దశ అభివృద్ధి మీద అవగాహన కల్పించడం ఆహారం ఆరోగ్యం ప్రతిస్పందించే సురక్ష సంరక్షణ ఆటలతో అభివృద్ధి జరగడం పిల్లల్లో మొదటి ఆరు సంవత్సరాలు ప్రాముఖ్యతపై అవగాహన శారీరక పెరుగుదల మెదుడు పెరుగుదలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ చిన్ని కృష్ణారావు, సూపర్‌వైజర్ శ్యామలత, ధనలక్ష్మి, అపర్ణరాణి, ఇందిరా భవాని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఎ.ఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ట్రస్టు ఆధ్వర్యంలో కంటి తనిఖీలు

పాచిపెంట, జూన్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట రచ్చబండ ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం నవజీవన్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు నవజీవన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సి.హెచ్ చిన్నమ్మలు తెలిపారు. నవజీవన్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శిబిరానిఇ మండలంలో గల వివిధ గ్రామాల నుంచి 136 మంది కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 42 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉందని కంటి వైద్యులు తెలిపారు. 42 మందికి విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సి.హెచ్ చిన్నమ్మలు తెలిపారు. వైద్యులు సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చోరి కేసు ఛేదించిన పోలీసులు

### దొంగ అరెస్టు... బంగారం, నగదు స్వాధీనం



గజపతినగరం, జూన్ 14, ప్రభాతవార్త

స్థానిక పురిటిపెంట న్యూకాలనీలో ఆరు రోజుల క్రితం జరిగిన ఓ చోరీ కేసును గజపతినగరం పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి మూడు లక్షల 70వేల రూపాయిల విలువ గల బంగారం, నగదు స్వాధీనం చ,ఏసుకున్నారు. దీనికి సంబంధించి బొబ్బిలి డిఎస్‌పి శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకర్లకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 8వ తేదీన పురిటిపెంట న్యూ కాలనీలోని బుడ్డెపు తిరుపతి తన ఇంట్లో దొంగతనం జరిగినట్లు 9వ తేదీ ఉదయాన్నే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన గజపతినగరం పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేశారు. ఈక్రమంలో శుక్రవారం మద్యాహ్నం ఒంటి గంట సమయంలో మండలంలోని మదుపాడ జంక్షన్ వద్ద పిల్ల సత్తిబాబు అనే దొంగను పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 80 వేల రూపాయిల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారంలో 12 గాజులు నెక్లెస్ ఇతర బంగారు ఆభరణాలు ఉన్నాయి. వీటి విలువ నగదుతో కలిపి మూడు లక్షల 70 వేలు రూపాయిలుగా నిర్ధారించారు. పోలీసులు శరవేగంగా కేసును ఛేదించడంతో ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రభాకరరావు, ఎస్ఐ యు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ మెడికల్ కోడింగ్‌పై సదస్సు

నెల్లిమర్ల, జూన్ 14, ప్రభాతవార్త




సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పారా మెడికల్ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు మెడికల్ కోడింగ్ పై సదస్సు జరిగింది. శు క్రవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి ఆన్‌లైన్‌లో ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ ఇండస్ట్రీలో మెడికల్ కోడింగ్‌నేర్చుకునే వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి మాట్లాడుతూ వ్యాధులను నిర్ణయించేటప్పుడు దానికి కోడింగ్ ఇస్తారని, ఆ కోడింగ్ ఎలా ఇస్తారోనన్నది మెడికల్ కోడింగ్‌లో నేర్పిస్తారని అన్నారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఈ సదస్సును ఏర్పాటుచేశామని అన్నారు. కోడింగ్ నేర్చుకుంటే సాఫ్ట్ వేర్ మాదిరిగా అత్యధిక వేతనాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఒమేగా ఆసుపత్రి నుంచి విచ్చేసిన డాక్టర్ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఇటువంటి మెడికల్ కోడింగ్ అనేది అందించడం వల్లవారికి ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. థాట్ ఫ్లోస్ అకాడమీ రీజనల్ మేనేజర్ లోకేష్ మాట్లాడుతూ కోడింగ్ నేర్చుకుంటే బహుళ జాతీయ కంపెనీలో పనిచేసే అవకాశం దక్కుతుందని అన్నారు. కోడింగ్ వల్ల ప్రయోజనాల గురించి మనోజ్ వివరించారు. ఈ కార్యక్రమానికి డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు కన్వీనర్‌గా వ్యవహరించారు. పలువురు పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు



మక్కువ, జూన్ 14, ప్రభాతవార్త

మండలంలోని శుక్రవారం మధ్యాహ్నం వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు పలు ప్రాంతాలలో చెట్ల కొమ్మలు విరిగి పడిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## అంబరాన్ని అంటిన టీడీపీ విజయ సంబరాలు



పార్వతీపురం, జూన్ 14, ప్రభాతవార్త

అఖండ విజయం అందించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్థానిక తెలుగుదేశం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. ఎమ్మెల్యేగా బోనెల విజయచంద్ర గెలిచిన తరువాత మొట్టమొదటిసారిగా శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజచంద్ర ఆత్మీయ సమావేశానికి బారీగా తరలివచ్చిన కూటమి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను అఖండ విజయం సాధించడంలో కష్టపడిన ఎన్డీఏ కూటమి చెందిన ప్రతి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో స్థానికంగా జరిగిన అక్రమాలను వెలికి తీసి పేదవాళ్లకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, మజ్జి వెంకటేష్, గంగ్రెడ్డి రవి, బోను చంద్రమౌళి, బిజెపి నాయకుడు ద్వారపురెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మనోజ్‌కుమార్‌కు సన్మానం

బొబ్బిలి, జూన్ 14, ప్రభాతవార్త

ప్రపంచ రక్తధానదినోత్సవం సందర్భంగా బొబ్బిలి ఆవేర్ సంస్థఅధ్యక్షులు ,జనసేన నాయకులు పెద్దింటి మనోజ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేసారు. విజయనగరం మహారాజ ప్రభ్వుఆసుపత్రి రక్తనిధులు అదిపతి నుంచి సన్మానం,ప్రశంసా పత్రి అందజేసారు. ఈసందర్భంగా మనోజ్‌మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుంచి మాసంస్థద్వారా రక్తదానం చేయినందుకు నాకు సన్మానించడం మరింత భాద్యత పెరిగిందని అన్నారు.

## మండలి ఛైర్మన్ నిర్ణయంపై కోర్టుకెళ్తా...! : ఇందుకూరి రఘురాజు

విజయనగరం, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి



రాజ్యాంగ విరుద్ధంగా, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనను శాసన మండలి ఛైర్మన్ ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించారని ఇందుకూరి రఘు రాజు ఆరోపించారు. ఛైర్మన్ నిర్ణయం కేసు, విచారణ, సాక్ష్యం లేకుండానే తీర్పునిచ్చిన చందంగా ఉందని ఆక్షేపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయంపై కోర్టుకెళ్తానని స్పష్టం చేశారు. న్యాయ పోరాటం చేసి తిరిగి తన ఎమ్మెల్సీ పదవిని సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజంగా తనకు పదవి పోయిన బాధ కంటే ఎన్నికల ఫలితాల అనంతరం జగన్ ఆవేదన బాధ కలిగించిందని రఘు రాజు వ్యాఖ్యానించారు. అయితే, గడచిన ఐదేళ్ళ కాలంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తీరుతో ఎస్.కోట నియోజకవర్గంలో పార్టీ అధోగతి పాలవుతోందని, కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు 2024లో కడుబండికి బదులు మరొకరికి సీటు ఇవ్వాలని పార్టీ పెద్దలందరికీ విజ్ఞప్తి చేశానని రఘు రాజు పేర్కొన్నారు. అయితే, పార్టీ పెద్దలెవరూ ఈ విజ్ఞప్తిని పట్టించుకోలేదని, ఈ కారణంగానే వైస్ ఎంపీపీగా ఉన్న తన భార్య తన మాటను కూడా త్రోసిపుచ్చి పలువురు నాయకులు, కార్యకర్తలతో టీడీపీలో చేరారని వివరించారు. అయినా తాను మాత్రం వైసీపీ ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉండి పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నానని వివరణ ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్‌కి ముందు ఒక ప్రైవేట్ స్కూల్‌లో జరిగిన ఫంక్షన్‌లో తాను పాల్గొన్నానని, అదే కార్యక్రమానికి టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి కూడా హాజరయ్యారని రఘు రాజు గుర్తు చేశారు. ఆ సందర్భాన్ని అభూత కల్పనగా చిత్రీకరించి తాను పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని, తన భార్య టీడీపీలో చేరారన్న కారణాన్ని ఉదహరిస్తూ ఎమ్మెల్సీ విక్రాంత్ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై మండలి ఛైర్మన్ స్పందిస్తూ తనకు నోటీసులు పంపారని, అయితే తనకు గాల్ బ్లాడర్ సర్జరీ నేపథ్యంలో అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేకపోయానని, ఇదే విషయాన్ని తెలియచేస్తూ ఛైర్మన్‌కి వివరణ కూడా పంపానన్నారు. అయినప్పటికీ తన వివరణను పట్టించుకోకుండా ఛైర్మన్ హడావుడి ప్రకటన చేస్తూ తనను అన్యాయంగా పదవి నుంచి తొలగించారని రఘు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని భావిస్తున్న తాను న్యాయ పోరాటానికి సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. తాను మరో పార్టీలో చేరలేదని, ఏ పార్టీ కండువా కూడా కప్పుకోలేదని, స్వంత పార్టీకి వ్యతిరేకంగా కూడా ఎక్కడా మాట్లాడలేదని విస్పష్టంగా పేర్కొన్నారు. అయినా తనను అన్యాయంగా డిస్మిస్ చేశారని ఆక్షేపించారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురు వ్యక్తులు తమకు నచ్చిన విభిన్న పార్టీల్లో వెళ్ళడం పరిపాటని చెబుతూ ఒకే ఫంక్షన్‌కి పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా హాజరవడం, కలుసుకోవడం సహజమని అంతమాత్రాన అలాంటి వాటిని కారణాలుగా చూపు తూ అధి నాయకుడు అనే వాడు పదవులు తీసేస్తే ఐదేళ్ళ ఎమ్మెల్యే, ఎంపీ, ఆరేళ్ళ ఎమ్మెల్సీ పదవుల్లో ఉన్న వాళ్ళు పూర్తి కాలం వారి వారి పదవుల్లో కొనసాగే పరిస్థితి ఉంటుందా అని రఘు రాజు ప్రశ్నిస్తూ కోల్పో యిన తన పదవిని న్యాయ పోరాటం ద్వారా సాధించి తిరిగి మండలిలో అడుగు పెడతానని స్పష్టం చేశారు.

## ఆందోళన వద్దు... అందరికీ అందుబాటులో ఉంటాం...! : జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓడినంత మాత్రాన ఆందోళన చెందవద్దని ఆయన క్యాడర్‌కి ధైర్యం చెప్పారు. శు క్రవారం తన క్యాంపు కార్యాలయంలో సాలూరు నియోజకవర్గ పరిధిలోని మెంటాడ మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎమ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. మాజీ మంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ నిరంతరం వారితో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఎప్పటి లాగానే వారి వారి గ్రామాల్లో అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సాలూరు నియోజకవర్గంలో రాజన్నదొర, జిల్లా కేంద్రంలో తాను నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటామని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మంత్రులకు శాఖల కేటాయింపు..!

విజయనగరం, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి



ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవులు పొందిన ఉమ్మడి విజయనగరం జిల్లాలోని గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌కు శాఖలు కేటాయించారు. సంధ్యారాణికి మహిళ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖలను కేటాయించారు. అలాగే, కొండపల్లి శ్రీనివాస్‌కు ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్.ఆర్.ఐ.సాధికారిత, సంబంధాల శాఖలను కేటాయించారు.

## అదితికి ధన్యవాదాలు తెలిపిన డీఎస్సీ అభ్యర్థులు..!

విజయనగరం, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి



చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేయడంపై డీఎస్సీ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు పలువురు డీఎస్సీ అభ్యర్థులు విజయనగరం శాసనసభా నియోజకవర్గం నుంచి కూటమి తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైన పూసపాటి అదితి గజపతి రాజుని కలిశారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అదితి టీఎన్ఎస్ఎఫ్ తరపున మెటీరియల్ పుస్తకాలను ఆ యా అభ్యర్థులకు అందచేశారు.

## ఎన్డీఏ సారథ్యంలో ఐక్యతతో ఎచ్చెర్లను అభివృద్ధి చేస్తాం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జూన్ 14, ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ఎంతో కృషి చేయనుందని వారి సారథ్యంలో ఐక్యతతో ఎచ్చెర్లను అభివృద్ధి చేసుకుంటామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం తన క్యాంపు కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు హామీలపై తొలి సంతకం చేయడం పట్ల ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ హర్షం వ్యక్తం చేస్తూ అనంతరం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 40ఏళ్లగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ప్రజానేతని ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకమే ఈ ప్రభంజనమని అన్నారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారని తెలిపారు. 2014లో చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందితే ఆతరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ప్రజలను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేసిందని ఆయన దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు 164స్థానాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించి వైసీపీకి కోలుకోలేని దెబ్బ కొట్టారన్నారు. పరిపాలనపై ఎంతో అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ స్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు డిజీఎం ఆనందరావు, చౌదరి బాబ్జి, ముప్పిడి సురేష్, ఐనపుర్తి తోటయ్యదొర, ఇజ్జాడ శ్రీనివాసరావు, లంక ప్రభాకరరావు, లంక శ్యామలరావు, రౌతు శ్రీనివాసరావు, లుకలాపు అప్పలనాయుడు, జీరు గురునాథ్‌రెడ్డి, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లును పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జూన్ 14, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రభుత్వం అందించే స్టూడెంట్స్ కిట్లును పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి కిట్లు అందేలా చూడాలని మండల విద్యా శాఖాధికారికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే విద్యార్థులంతా ఈ కిట్లును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎ త్రినాథరావు, ప్రధానోపాధ్యాయులు బి.రమణయ్య, ఉపాధ్యాయులు కె బోజిరాజు, డి రాజశేఖర్, బి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై న్యాయవాదుల హర్షం

ఆముదాలవలస, జూన్ 14, ప్రభాతవార్త



గత ప్రభుత్వం ఇచ్చిన భూయాజమాన్య చట్టంను రద్దు చేస్తూ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆముదాల వలస బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్‌లో అధ్యక్షులు కలిశెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని రద్దు చేయాలని గత ప్రభుత్వంలో న్యాయవాదులు చేసిన ఉద్యమాలు నేటి కొత్త ప్రభుత్వంలో భూయాజమాన్యం చట్టాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కింతలి శ్రీనాధరావు, పైడి వరహానర్సింహులు, సాదు ధనుంజయరావు, తమ్మినేని అన్నంనాయుడు, సనపల ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుకు మంత్రి పదవి పట్ల హర్షం

ఇచ్ఛాపురం, జూన్ 14, ప్రభాతవార్త



టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుకు వరుసగా రెండవసారి రాష్ట్ర కేబినెట్ మంత్రి పదవి లభించడం పట్ల బీసీ సాధికార సమితి రెడ్డిక కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖతో పాటు పశుసంవర్థకశాఖ, మత్స్యశాఖ మరియు డెయిరీ అభివృద్ధి వంటి ఐదు కీలక శాఖలను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలను అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి ఈ ఐదేళ్లలో దశలవారీగా పరిష్కరించాలని కోరినట్లు కొండ శంకర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో లోపింటి తారకేశ్వర్‌రెడ్డి, బెల్లుపడ 13వ వార్డు సీనియర్ తెలుగుదేశం నాయకులు లోపింటి తారకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస, జూన్ 14, ప్రభాతవార్త



కలియుగ వైకుంఠ వెంకటేశ్వరస్వామిని ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆయన మీడియాతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపథాన అభివృద్ధి సాధించాలని ఆయన స్వామి వారిని మొక్కుకున్నట్లు చెప్పారు. వెంకన్న ఆశీస్సులతో ప్రజల సహకారంతో రాష్ట్ర పునః వైభవం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

రేగిడి, జూన్ 14, ప్రభాతవార్త



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సంకిలి ఈఐడి ప్యారీ యూనిట్ హెడ్ వి.వెన్నెల రాజశేఖరరెడ్డి చెప్పారు. 20వ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్త నిధులతో రక్తం తక్కువగా ఉన్న సందర్భంలో 70 మంది ఉద్యోగులు రక్తదానానికి ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాజాం బ్రాంచ్ కొత్త సాయి ప్రశాంత్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్‌లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలోను, ప్లేట్‌లెట్స్ తగ్గి, మహిళలు ప్రసవ సమయంలో రక్తం అందక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి సమయంలో 70మంది ఉద్యోగులు పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ వి.మురళీకృష్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, నారాయణ, సుజాత, పవన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీ నిలబెట్టుకున్నారు : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

శ్రీకాకుళం, జూన్ 14, ప్రభాతవార్త



చెప్పినట్టే ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే పని మొదలెట్టారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలాస టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నిరుద్యోగులకు అండగా ఉంటామన్న హామీ నెరవేరుస్తూ మెగా డిఎస్సీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. తొలి ఫైల్‌పై సంతకం చేస్తూ జీఓ నెంబర్ 27 విడుదల చేస్తూ డిసెంబర్ నెలాఖరులో 16347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయుటకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. అదే విధంగా పేదలకు తక్కువ ధరకే కడుపు నిండా తిండి అందించే అన్న క్యాంటీన్‌లు సైకో ఆలోచనలతో గతంలో వైఎస్సార్‌సీపీ రద్దు చేసిందని వాటిని పునరుద్ధరణ చేస్తూ మరో ఫైల్‌పై సంతకం చేశారని పేర్కొన్నారు. ఇక ప్రతీ పేదవాడు మునుపటిలా తక్కువ ధరకే కడుపునిండా తిండి దొరుకుతుందని ఆనందం వ్యకం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా ఎక్కడ ప్రజాధనం దుర్వినియోగం కాకుండా విధానపరమైన పాలన అందజేస్తామని పేర్కొన్నారు. వయోజనులకు, విభిన్న ప్రతిభావంతులకు హామీ ఇచ్చినట్టు పింఛన్లు హెచ్చు చస్తూ మరో ఫైల్‌పై సంతకం చేశారని ఇది హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రజల ఆస్తులను గుప్పిట్లోకి తీసుకుని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ మరో ఫైల్‌పై సంతకం చేసి ప్రజల ఆస్తులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాపాడరని పేర్కొన్నారు. ప్రభుత్వ చిహ్నంతో పట్టాదారు పాసుపుస్తకాలు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విధ్వంసంతో పాలనకు శ్రీకారం చుడితే టీడీపీ ప్రభుత్వం సంక్షేమంతో పాలనకు శ్రీకారం చుట్టాలని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని తెలిపారు. నైపుణ్య గణనపై మరో సంతకం చేసి బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే 5 కీలక ఫైళ్లపై సంతకాలు చేసిన ఘనత చంద్రబాబుదేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అవినీతి రహిత సమాజం స్థాపించడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. పలాస నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, మండల మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి...

ఆముదాలవలస, జూన్ 14, ప్రభాతవార్త



ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వాలని పలువురు సీనియర్ టీడీపీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం అమ్మ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ టీడీపీ కార్యకర్తలతో మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వండాన ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ 2009 నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించి పలు సమస్యలను పరిష్కరించారని అన్నారు. అలాగే 2014లో టీడీపీ తరపున గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. అభివృద్ధికి మారుపేరు రవికుమార్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణమన్నారు. కష్టకాలంలో కార్యకర్తలను కాపాడుకుంటూ నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి రవికుమార్ అని అన్నారు. 2019 తర్వాత వైకాపా గాలికి టీడీపీ కొట్టుకుపోయిన సందర్భాల్లోనూ జిల్లా ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చి అనేక పోరాటాలు చేశారని అన్నారు. బత్తుల బుజ్జి మాట్లాడుతూ 2019 నుంచి రవికుమార్ పోరాటాలు చేసి నియోజకవర్గంలో కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైల్‌లో ఉన్న సమయంలో 40 రోజులు రిలే, నిరాహారదీక్షలు చేపట్టి సొంత ఖర్చులతో పలు కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. బొడ్డేపల్లి గౌరీపతిరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేసి కార్యకర్తలను చైతన్యపర్చిన నాయకుడు రవికుమార్ అని అన్నారు. రవికుమార్ ఒక్క కాళింగ కులానికే నాయకుడు కాదని, అన్ని కులాలను ఒక తాటిపైకి తెచ్చిన మహా నాయకుడని అన్నారు. తమ్మినేని అమర్నాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాపా దాడులకు గురైన కార్యకర్తలను నేను మీకు ఉన్నానని భరోసా కల్పించిన మహానేత రవికుమార్ అని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ కార్యకర్తలపై భౌతిక దాడులు, రేషన్ షాపులపై దాడులు చేస్తుంటే వారికి నేనున్నానని భరోసా కల్పించి సొంత ఖర్చులతో హైకోర్టులో దావా వేయించి వారి పక్కన నిలబడిన వ్యక్తి రవికుమార్ అని, అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణం అన్నారు. నూకరాజు మాట్లాడుతూ 2019 వైకాపా అధికారం చేపట్టిన తర్వాత టీడీపీ పార్టీ జిల్లాలో ప్రతి అభ్యర్థికి నేనున్నాను ముందుకు వెళ్లి పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి రవికుమార్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించడంతో జిల్లాలో ఉన్న ప్రజలందరూ టీడీపీపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. టీడీపీ మహిళా నాయకురాలు శెట్టి పద్మ మాట్లాడుతూ రవికుమార్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని కులాలలో ఉన్న ప్రజలు రవికుమార్‌ను ఆదరిస్తారని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాల ప్రజలందరూ మంత్రి పదవి వస్తుందని విజయవాడ వెళ్లామని అక్కడికి వెళ్లిన తర్వాత క్యాబినెట్‌లో మంత్రి పదవి లేకపోవడంతో జిల్లా ప్రజలందరూ వెనుదిరిగామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరొకసారి ఆలోచించి రవికుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ఆమె కోరారు. టీడీపీ సీనియర్ నాయకులు అన్నెపు భాస్కరరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన వెంటనే రవికుమార్‌పై 19 కేసులు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా హయాంలో కుటుంబాన్ని కూడా లెక్క చేయకుండా పోరాటాలు చేసి 19 కేసుల్లో ముద్దాయిగా ఉన్నారు. అలాంటి రవికుమార్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరొకసారి ఆలోచించి జిల్లా పెద్దలతో చర్చించి రవికుమార్‌కు న్యాయం చేయాలని కోరారు. కిల్లి లక్ష్మీ గోవింద మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఒక స్పీకర్, ఒక ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు కాళింగులకు ఇచ్చారని అన్నారు. అదే టీడీపీ హయంలో కాళింగులకు మొండిచేయి చూపించడం దారుణమన్నారు. కులాల ప్రాతిపదికన రవికుమార్‌కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిశ్వరరావు, బోనాల అప్పారావు, బుడుమూరు సీతారాం, బెండి రాము, తా ం్డ్ర హరి, ఎండ అప్పలనాయుడు, లక్ష్మణరావు, పేడాడ ప్రతాప్, హనుమంతు బాలకృష్ణ, గొండు రవి, అన్ని కులాల నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సేవలకు గుర్తింపు ఏది?

### కాళింగులను గుర్తించని టీడీపీ .. అభిమానుల్లో ఆందోళన

ఆముదాలవలస, జూన్ 14, ప్రభాతవార్త



ఆముదాలవలస ఎమ్మెల్యేగా ఎన్నికైన కూన రవికుమార్ పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపు లేకపోవడంతో పాటుగా కాళింగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాధాన్యత లేకపోవడం ఆ సామాజిక వర్గంలో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. జిల్లాలో ప్రధాన సామాజిక వర్గంగా గుర్తింపు పొందడంతో పాటు విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాలలో ఈ సామాజికవర్గ ప్రజలు అధికంగా ఉన్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందడంతో పాటు కష్టకాలంలో చేతి చమురు వదిలించుకుని జిల్లా పార్టీలో అన్ని వర్గాలతో వివాదం లేకుండా పార్టీని నడిపించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించేందుకు తనదైన కృషి చేసిన కూన రవికుమార్‌కు గుర్తింపు నివ్వకపోవడంపై అటు సామాజికవర్గంలోనూ ఇటు కార్యకర్తల్లోనూ ఆందోళన ఆగ్రహం వ్యక్తమవుతుంది. రవికుమార్‌కు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని కుటుంబ సభ్యులతో హాజరు కావాలని అధిష్టానం చెప్పినప్పటికి టీడీపీలో కొందరు సీనియర్ నాయకుల కుటిల రాజకీయాలతో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సీను మారి జాబితాలో పేరు లేకపోవడంపై సర్వత్రా చర్చ జరగడంతో పాటు కొందరు పుట్టిన రాజకీయ యత్నమే అంటూ చెప్పుకుంటున్నారు. ఒకే కుటుంబంలో ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించడం, జిల్లాలో అతిపెద్ద సామాజిక వర్గానికి చెందిన కళింగ సామాజిక వర్గానికి చోటు లేకపోవడంపై ఆ వర్గం వారు రుసరుసలాడుతున్నారు. 2014లో కూడా టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రాధాన్యత లేని విప్ పదవి అంటగట్టి చేతులు దులుపుకున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కళింగ సామాజిక వర్గానికి రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవి ఇచ్చినట్లు గుర్తుచేస్తున్నారు. వైసీపీ పాలనలో కళింగ కులస్తులకు స్పీకర్ పదవితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా కట్టబెట్టారని చెప్పుకుంటున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి తర్వాత పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉన్న సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన బాధ్యతను మోస్తూనే సొంత డబ్బులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలను పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షునిగా రవికుమార్ ప్రశ్నిస్తూ వచ్చారు. అదే క్రమంలో ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నంలో అప్పటి ప్రభుత్వం రవికుమార్‌పై 14కు పైగా కేసులు నిర్బంధాలు, అరెస్టులు చేసినా వెరవకుండా పార్టీ జెండా తన అజెండాగా మార్చుకుని కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసాని నింపారు. వైసీపీ వచ్చిన తర్వాత జిల్లాలో మొట్టమొదటగా కేసు నమోదు కాబడి అరెస్ట్ కాబడిన నాయకుల్లో రవికుమార్ ముందు వరుసలో ఉన్నారని చెప్పవచ్చు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో అనేక సామాజిక వర్గాలకు రవికుమార్ అంటే ఎనలేని అభిమానం. ముక్కుసూటితనం, పోరాడేతత్వం, నీతి నిజాయితీకి మారుపేరుగా నిలుస్తారు. బంధాలకు బంధుత్వాలు చూడకుండా రాజకీయ అజెండాతో సొంత మేనమామను సైతం ధాటిగా విమర్శిస్తూ పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపుతూ వచ్చారు. ఇటు నియోజకవర్గంలోనూ, జిల్లాలోనూ పార్టీ పరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో నిబ్బరాన్ని నింపుతూ వచ్చారు. రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పరిపాలన విధాన లోపాలపై విమర్శిస్తూ వచ్చారు. జిల్లాలో ఆయనకు ఉన్న గుర్తింపును చూసి ఓర్వలేక కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాలతో మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు అనేది కార్యకర్తల్లో బాహాటంగా నాటుకుపోయింది. వందలాదిగా కార్యకర్తలు బస్సులు ప్రత్యేక వాహనాలతో విజయవాడ ప్రయాణమై వెళ్లారు. తమ నాయకుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే చూడాలని భావించారు. తెల్లవారేసరికి పేరు లేదని తెలుసుకుని కార్యకర్తలు తెల్లముఖాలు వేసుకుని నిరాశతో నియోజకవర్గానికి వెనుదిరిగిన పరిస్థితి కనిపించింది. రాష్ట్రంలో ఉన్న అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లాలో ఉన్న కాళింగ సామాజికవర్గాన్ని గుర్తించకపోవడం ఏమిటని లోలోన రగిలిపోతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు యువగళం లాంటి కార్యక్రమాలకు ఇచ్చిన ఖర్చుకు వెనుకాడకుండా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టేవారు. తమ్మినేని సీతారాం పార్టీని వీడి వెళ్లిన తర్వాత 2009లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది. ఆనాటి ప్రతికూల పరిస్థితులు ఉన్న సమయంలో కూడా పార్టీని భుజాన వేసుకుంటూ కార్యకర్తలకు పార్టీకి భరోసాగా నిలిచారు. నియోజకవర్గంలో అటు తమ్మినేని, ఇటు బొడ్డేపల్లి కోటలకు బీటలు చేర్చి తెలుగుదేశం పార్టీని నిలిపారు. కాళింగ సామాజిక వర్గంలో టీడీపీలో ఎంతో మంది నాయకులు ఉన్నప్పటికి రవికుమార్ పెద్దదిక్కుగా భావిస్తున్నారు. అటువంటి రవికుమార్‌కు మంత్రివర్గంలో చోటు లేకపోవడంతో ఒక్క టీడీపీలోనే కాదు అన్ని పార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఆ పార్టీ అధినాయకత్వం కళింగ సామాజికవర్గానికి చెందిన రవికుమార్ కొందరు రాజకీయ ప్రయోజనాలు ఆశించి రవికుమార్‌కు మంత్రి పదవి రానీయకుండా అడ్డుకట్ట వేస్తే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కళింగ సామాజిక వర్గం ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందని సర్వత్రా చెప్పుకుంటున్నారు.

## తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన కలమట

కొత్తూరు, జూన్ 14, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ నూతన హెచ్‌ఆర్‌డి ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మరియు ఆర్‌టిజి మంత్రివర్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న నారా లోకేష్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి శుక్రవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి నట్లు మాతల క్యాంపు కార్యాలయ వర్గాలు స్థానిక విలేకర్లకు తెలిపాయి. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ రాష్ట్రంలో జిల్లాలో ఘన విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలుతున్నారని కలమట తెలిపినట్లు తెలిసింది. అలాగే జిల్లాలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని నారా లోకేష్‌కు కలమట వివరించినట్లు తెలిసింది. జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట నారా లోకేష్‌బాబును కోరినట్లు తెలిసింది.

శ్రీకాకుళం వార్త



## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

రాజాం, జూన్ 14, ప్రభాతవార్త



జనసేనపార్టీ రాజాం మండలం అధ్యక్షులు గార శివరాం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద క్షీరాభిషేకం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటేనే ఐదు హామీలపై సంతకం చేసిన సందర్భంగా నియోజకవర్గ తెదేపా, జనసేన, బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి మొదటి అడుగని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి యూపి రాజు, పట్టణ జనసేన నాయకులు కె.ప్రవీణ్, జన సైనికులు, తెదేపా, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపు పట్ల హర్షం

ఇచ్ఛాపురం, జూన్ 14, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల బెల్లుపడలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పింఛనుదారులతో పాలాభిషేకం నిర్వహించారు. జూలై నెల 1న 7వేల పింఛన్లును ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి నెలకు వెయ్యి రూపాయలు చొప్పున కలిపి చెల్లిస్తారని, ఆగస్టు నుంచి నెలకు నాలుగు వేలు చెల్లిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి, గిన్ని చిన్నారెడ్డి, ఆశి శ్రీధర్‌రెడ్డి, బి.గిరీష్, కొత్త వల్లభరావు, తెలుకల శ్రీనివాస్‌సాహు, తదితరులు పాల్గొన్నారు.

## జెసిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఇచ్ఛాపురం, జూన్ 14, ప్రభాతవార్త



స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శ్రీకాకుళం రిమ్స్ మెడికల్ కళాశాల సౌజన్యంతో శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవేంద్రరెడ్డి, కిమ్స్ వైద్యులు నితిన్‌లు ప్రారంభించారు. 82 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు షన్ముఖరావు, సెక్రటరీ పవన్, ఢిల్లేసు, నవీన్‌కుమార్, స్వరూప్‌కుమార్, వెచ్చా సంతోష్, వెచ్చా రాము, గౌరీశంకర్, రాజ్‌కుమార్, మధుబాబు, అనిత, ప్రేమ్‌సాయి, జీవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పుతా! : పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జూన్ 14, ప్రభాతవార్త



ప్రజాసమస్యలపై ముఖ్యంగా గిరిజన సమస్యలపై అసెంబ్లీలో తన గళం విప్పుతానని ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన స్వగృహం మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కళావతి గాలికి వదిలేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోవడమే కాకుండా బకాసురులా ఇసుక దందా కొనసాగించారని, నిధుల దోపిడీ కూడా పెద్దఎత్తున జరిగిందని దీనిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి పరమ అధ్వాన్నంగా ఉందని వాటి రూపురేఖలు మార్చేందుకు ముందుగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని వాటిపై కూడా ప్రధానంగా దృష్టి పెడతానని ఆయన అన్నారు. ముఖ్యంగా సాగునీరు రైతులకు ఎంతో అవసరమని దీన్ని దృష్టిలో పెట్టుకుని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 191 కోట్ల రూపాయలతో తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. అయితే ఈ పనులు సగంలోనే ఆగిపోయాయని అన్నారు. రైతులు పట్ల వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. అలాగే జంపరకోట పనులు కూడా సగంలో ఆగిపోవడంతో ఈ పనులను వేగవంతం చేసేందుకు తాను చర్యలు తీసుకుంటానని జయకృష్ణ అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ఏనుగుల సమస్య ఎక్కువగా ఉందని దీని వల్ల రైతుల పంటలను నాశనం చేయడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి కనబరుస్తానని ఆయన అన్నారు. ఎత్తిపోతల పథకం వల్ల రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని 2014లో భామిని మండలంలో మూడు స్కీంలను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. గిరిజనులకు సరైన విద్య వైద్య సదుపాయాలను కలుగజేసేందుకు తాను ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని ఆయన చెబుతూ గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారులు పరమ అధ్వాన్నంగా ఉండడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను డోలు పట్టి వైద్యానికి తీసుకు రావడం తనకు చాలా బాధేస్తుందని, దీనిని అధిగమించేందుకు తాను ముందుగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటానని జయకృష్ణ అన్నారు. ఐటీడీఏను ప్రజలు పూర్తిగా మర్చిపోయారని సమావేశాలను కూడా నిర్వహించలేని పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందని ఆయన చెబుతూ ఐటిడిఏను పూర్తిగా ప్రక్షాళన చేస్తానని ఆయన అన్నారు. అలాగే గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ట్రైకార్ పథకం ఎంతో చక్కగా అమలు అయ్యేదని ఈ పథకానికి 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించవల్సి ఉందని అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేయకపోవడంతో ట్రైకార్ పథకం నిర్వీర్యం అయిపోయిందని జయకృష్ణ ఎద్దేవా చేశారు. అందరికీ అందుబాటులో ఉండి అందరి సహకారంతో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తీరుతానని నొక్కి వక్కానించారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం, జూన్ 14, ప్రభాతవార్త



పురుషోత్తపురం గ్రామానికి చెందిన గాలి కేశవరావు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయారు. నిరుపేద కుటుంబానికి చెందిన కేశవరావు పరిస్థితి విషయంగా ఉండడంతో ఎంప్లాయిస్ డ్రీం ఫౌండేషన్ ద్వారా పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెయ్యిల సంతోష్, ధర్మ, దనపాన చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## జయకృష్ణకు అభినందనలు తెలిపిన అధికార యంత్రాంగం

వీరఘట్టం, జూన్ 14, ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గం కూటమిలో భాగంగా జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన నిమ్మక జయకృష్ణను అభినందించేందుకు శుక్రవారం మండలంలోని ఎం.రాజపురం గ్రామానికి అధికారులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అధికారులు దుశ్శాలువతో సత్కరించి మెమెంటోలు బహుకరించారు. త్వరలో తాను శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తానని, ఇందుకు అధికారులంతా తనకు సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని జయకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్‌పాల్, పాలకొండ ఎడిఎ కె.రత్నకుమారి, వీరఘట్టం, సీతంపేట, భామిని మండల వ్యవసాయ శాఖ అధికారులు జక్కు సౌజన్య, పి.శ్రీదేవి, కె.మన్మధరావు, టెక్నికల్ ఏఓ సంధ్యారాణి, కె.సింహాచలం, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వీరఘట్టం విద్యుత్ శాఖ ఏఈ బాలాజీ, మురళితో పాటు మండలంలోని పలు సచివాలయాల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆముదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ కూన రవికుమార్ గారు అండ్ ఫ్యామిలీ మెంబర్స్ (విజయనగరం-ప్రభాతవార్త)

15-5pg10.qxd OK:15-5pg10.qxd 1/1/02 7:05 AM Page 1



# ఐపిఎల్ వాల్యూ రూ.1.3 లక్షల కోట్లు




## రూ.1,930 కోట్లతో చెన్నై సూపర్ కింగ్స్ టాప్

## దారుణంగా ముంబై ఇండియన్స్ విలువ

## టాప్ 10 ఫ్రాంఛైజీల వాల్యూ ప్రకటించిన ఐపిఎల్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రతీ సీజన్‌కు తన బ్రాండ్ వ్యాల్యూను పెంచు కుంటూ పోతోంది. ఇందులో భాగంగా తాజాగా 1.3 లక్షల కోట్ల రూపాయలు ఐపీఎల్ వ్యాల్యూ పెరిగింది. ఐపిఎల్ బ్రాండ్ విలువ గత ఏడాది కంటే 6.3శాతం (రూ.28,000 కోట్లు) పెరిగింది. గత ఏడాది జరిగిన ఐపిఎల్ మెగా టోర్నీ-2023 విలువ 3.2 బిలియన్ డాలర్లు ఉండగా, ఈ ఏడాది 3.4 బిలియన్ డాలర్లకు చేరింది. వ్యాపార పరంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యాల్యూ 6.5 శాతం పెరిగి 1.3 లక్షల కోట్ల రూపాయలు (16.4 బిలియన్) డాలర్లు చేరింది. ఇక బ్రాండ్ వ్యాల్యూలో అన్నింటి కంటే చెన్నై సూపర్ కింగ్స్ టాప్ పొజిషన్‌లో ఉండగా, ముంబై ఇండియన్స్ దారుణంగా పడిపోయింది. ఈ మేరకు వీటికి సంబంధించి ఐపిఎల్ ఫ్రాంచైజీల వ్యాల్యూను ప్రకటించింది. ఫ్రాంచైజీల విషయానికి వస్తే ఐపిఎల్ హిస్టరీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్‌గా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌ను పేర్కొంటారు. అయితే ఇటీవల జరిగిన ఐపీఎల్ 17వ సీజన్‌లో ఈ రెండు టీములూ నిరాశ పరిచాయి. చెన్నై జట్టు తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశాన్ని చేజార్చుకోగా, ముంబై టోర్నీ నుండి మొట్ట మొదట ఎలిమినేట్ అయిన జట్టుగా నిలిచింది. ప్రస్తుత ఐపీఎల్ వ్యాల్యూలో చెన్నై జట్టు గత ఏడాది కంటే 9శాతం వృద్ధి రేటు సాధించింది. 231 మిలియన్ డాలర్లు (రూ.1,930 కోట్లు)తో అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ ఉన్న జట్టుగా నిలిచింది. అలాగే ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్ సెకండన స్టేజ్‌లో వరుస విజయాలతో ప్లే ఆఫ్స్‌లో అడుగు పెట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కూడా తన బ్రాండ్ వ్యాల్యూని తగ్గకుండా కాపాడుకుంది. దీంతో 227 మిలియన్ డాలర్లు (రూ.1,896.58 కోట్లు)తో రెండో స్థానంలో ఉంది. ఇక 2024 విజేత కోల్‌కతా నైట్ రైడర్స్ బ్రాండ్ వ్యాల్యూ ఏకంగా 19.30 శాతం పెరుగుదల నమోదైంది. 216 మిలియన్ డాలర్ల (రూ.1,804.71 కోట్లు)తో కోల్‌కతా మూడో స్థానంలో నిలిచింది. ఐపిఎల్ 2024 సీజన్‌కు ముందు అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ కలిగి ఉన్న ముంబై ఇండియన్స్ ఇప్పుడు దారుణంగా పడిపోయింది.

ఇటీవల జరిగిన ఐపీఎల్ సీజన్‌లో ఏకంగా టోర్నీ నుండి ఎలిమినేట్ అయిన ఫస్ట్ టీమ్‌గా నిలిచింది. ఈ సీజనులో 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో లాస్ట్ పొజిషన్‌లో నిలవడంతో దాని బ్రాండ్ వ్యాల్యూ పడిపోయింది. దీంతో పాటు, రోహిత్ శర్మను కెప్టెన్ నుండి తొలగించి హార్దిక్ పాండ్యను నియమించడం కూడా ప్రభావం చూపింది. ఇటువంటి కారణాలతో ముంబై 204 మిలియన్ డాలర్లు (రూ.1,704.42 కోట్లు)తో ఏకంగా నాలుగో స్థానానికి పడిపోయింది. కాగా మిగిలిన ఫ్రాంచైజీల వ్యాల్యూ చూస్తే ఇటీవల ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించి, ప్లే ఆఫ్స్‌లో విఫలమైన రాజస్థాన్ రాయల్స్ బ్రాండ్ వ్యాల్యూ 133 మిలియన్ డాలర్లు (రూ.1,111.22 కోట్లు)తో 5వ స్థానంలోను, ఫైనల్లో ఓడిపోయిన సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యాల్యూ 132 మిలియన్ డాలర్లు (రూ.1,102.88 కోట్లు)తో 6వ స్థానంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 131మిలియన్ డాలర్లు (రూ.1,094.52 కోట్లు)తో 7వ స్థానంలోను, గుజరాత్ టైటాన్స్ 124 మిలియన్ డాలర్లు (రూ.1,036 కోట్లు)తో 8వ స్థానంలో, పంజాబ్ కింగ్స్ 101 మిలియన్ డాలర్లు (రూ.843.86 కోట్లు)తో 9వ స్థానంలో ఉన్నాయి. చివరిలో బ్రాండ్ వ్యాల్యూ పరంగా లక్నో సూపర్ జెయింట్స్ 91 మిలియన్ డాలర్లు (రూ.760.30 కోట్లు)తో లాస్ట్ స్థానంలో ఉంది.



# వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ అతి పెద్ద విజయం

## 47 పరుగులకే కుప్పకూలిన ఒమన్

**న్యూ ఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ గ్రూప్ దశలో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఒమన్‌ను చిత్తుచేసి సూపర్-8 ఆశలను సజీవం చేసుకుంది. వెస్టిండీస్‌లోని ఆంటీగ్వా వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ చేసింది. బౌలర్లు అదిల్ రషీద్ (4/11), జోఫ్రా అర్చర్ 3/12), మార్క్ వుడ్ (3/12) చెలరేగడంతో ఒమన్ 47 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ బౌలర్ల దెబ్బకు 13.2వ ఓవర్‌లోనే ఆలౌట్ అయింది. స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి కేవలం 19 బంతుల్లోనే పని పూర్తి చేసింది. ఇంగ్లండ్ ఓపెనర్లు ఫిలిఫ్ సాల్ట్ తొలి రెండు బంతుల్ని సిక్సర్లుగా మలిచి ఆ తర్వాత మూడో బంతికే ఔటయ్యాడు. దీంతొ 3 బంతుల్లోన 12 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్ జోస్ బట్లర్ 8 బంతుల్లో 24 పరుగులతో నాటౌట్‌గాను, జానీ బెయిర్ స్టో 2 బంతుల్లో 8 పరుగులతో నాటౌట్‌గా దంచికొట్టారు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ విల్ జాక్స్ 7 బంతుల్లో 5 పరుగులతో పర్వాలేదనిపించగా, కేవలం 3.1 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ 50 పరుగులు చేసింది. 8 వికెట్ల తేడాతో ఒమన్‌ను చిత్తుగా ఓడించింది. 101 బంతులు మిగిలి ఉండగానే, టార్గెట్ ఛేదించి మెన్స్ టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో అతి పెద్ద విజయం నమోదుచేసింది.




## ప్రపంచ ఛాంపియన్‌గా యువ చెస్ తార దివ్య

**న్యూ ఢిల్లీ:** ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత్ యువ చెస్ తార దివ్య దేశ్‌ముఖ్ తన కెరీర్‌లో గొప్ప ఘనత సాధించింది. ప్రపంచ జూనియర్ మహిళల అండర్-20 విభాగం చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా అవతరించింది. ఈ టోర్నీలో నిర్ణీత 11 రౌండ్ల తర్వాత ఈ 18 ఏళ్ల దివ్య 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చివరిదైన 11వ రౌండ్‌లో దివ్య 57 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన క్రస్తివాబెలోస్లావాపై విజయం సాధించింది. నాగపూర్‌కు చెందిన దివ్య ఈ టోర్నీలో తొమ్మిది గేముల్లో నెగ్గి, రెండు గేమ్‌లను డ్రా చేసుకుని అజేయంగా నిలిచింది.

# నేటి నుండి యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ

**● 24 జట్లు, 6 గ్రూపులతో 51 మ్యాచ్‌లు ● జర్మనీ-స్కాట్లాండ్ మధ్య తొలి మ్యాచ్**

**న్యూ ఢిల్లీ:** ప్రస్తుతం ఐసిసి టి20 వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతుండగా, మరోవైపు క్రీడా ప్రపంచాన్ని ఉర్రూతలూగించే మరో మెగా ఫుట్‌బాల్ టోర్నీ సిద్ధమైంది. నాలుగేళ్లకు ఒకసారి జరిగే 17వ ఫుట్‌బాల్ యూరో కప్-2024 పోటీలకు జర్మనీ ఆతిథ్యం ఇస్తోంది. ఈ నెల 15వ తేదీ తెల్లవారు జాము నుండి జూలై 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ మెగా ఫుట్‌బాల్ టోర్నీ భారత్ కాలమాన ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.30 గంటలకు అంటే 15వ తేదీ తెల్లవారు జామున ఆరంభం కానున్నాయి. పిఫా ప్రపంచ కప్ తర్వాత జరిగే అతి పెద్ద టోర్నీ ఇదే కావడం విశేషం. యూరప్ విజేతగా నిలిచి తమను తాము నిరూపించుకోవాలని మొత్తం 24 జట్లు 6 గ్రూపులుగా విడిపోయి ఈ దశలో తలపడ నున్నాయి. ఈ పోటీలో భాగంగా తొలి మ్యాచ్ గ్రూప్ ఏ జట్లు అయిన ఆతిథ్యజర్మనీ, స్కాట్లాండ్‌ల



మధ్య జరుగుతుంది. ఈ మెగా యూరో కప్ ఫుట్ బాల్ పోటీలకు సంబంధించి 10 నగరాల్లో మొత్తం 51 మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. 6 గ్రూపులో ప్రతీ గ్రూప్ నుండి ఒక్కో జట్టు ఇతర దేశాల జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున ఆడాల్సి ఉంటుంది. గ్రూప్ దశ పూర్తయ్యే సరికి టాప్ 2 జట్లన్నీ కలిపి 12 జట్లు, వాటితో పాటు 6 గ్రూపుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన 3వ స్థానంలో నిలిచిన 4 జట్లను కలిపి రౌండ్ 16కు చేరుకుంటాయి. అక్కడ క్వార్టర్స్ నిర్వహించి సెమీస్ ఆ తర్వాత ఫైనల్స్‌లో విజేతను నిర్ణయిస్తారు. గ్రూప్ ఏలో జర్మనీ, స్కాట్లాండ్, హంగేరీ, స్విట్జర్లాండ్, గ్రూప్ బిలో స్పెయిన్, క్రోయేషియా, ఇటలీ, అల్బేనియా, గ్రూప్ సీలో స్లోవేనియా, డెన్మార్క్, సెర్బియా, ఇంగ్లాండ్, గ్రూప్ డీలో పోలాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, గ్రూప్ ఈ లో బెల్జియం, స్లావేకియా, రొమేనియా, ఉక్రెయిన్, గ్రూప్ ఎఫ్‌లో తుర్కియే, జార్జియా, పోర్చుగల్, చెక్ రిపబ్లిక్ ఉన్నాయి. కాగా తొలిసారి రష్యా లేకుండా ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. చివరి సారిగా ఈ టోర్నీని 2021లో నిర్వహించారు. 2020లో జరగాల్సిన ఈ యూరో ఫుట్‌బాట్ టోర్నీ కరోనా కరాణంగా సంవత్సరం ఆలస్యంగా జరిగింది.

# టి20 సూపర్ 8కు అఫ్ఘాన్

## వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్ ఔట్

**న్యూ ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో అంచనాలకు మించి అఫ్ఘాన్ రాణిస్తోంది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. పపువా న్యూగినియాతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో 15.1 ఓవర్లలో 6 పరుగుల తేడాతో గెలుపొందిన అఫ్ఘాన్ సూపర్ 8కు అర్హత సాధించింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిసిన అఫ్ఘాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అఫ్ఘాన్ బౌలర్ ఫజల్‌హక్ ఫారూకీ అద్భుతమైన బౌలింగ్‌తో పపువా బ్యాటర్లు ముప్పుతిప్పలు పెట్టారు. గుల్బదిన్ నయిబ్ 49 పరుగులు స్కోరు చేసి ఆఫ్గన్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు. ఫజల్‌హక్ ఫరూకీ 3/16, నవీన్ ఉల్ హక్ 2/4, నూర్ అహ్మద్ 1/14తో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు కూడా తీసి సత్తా చాటారు. పపువా న్యూగినియా జట్టులో ఒక్క కిప్లిన్ దొర్గా ఒక్కడే 32 బంతుల్లో 26 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేశాడు. మిగిలిన వారంతా పేలవ ప్రదర్శనతో ఘోరంగా వైఫల్యం చెందారు. టోనీ యూరా 18 బంతుల్లో 11 పరుగులు, అషీద్ వాల 2 బంతుల్లో 3 పరుగులు, హిరీహిరీ కేవలం ఒకే ఒక్క పరుగు, చాడ్ సోపర్ 9 పరుగులు, అలీ నా13 పరుగులు, జాన్ కర్కో నాటౌట్‌గా 4 పరుగులు, సీమె కామే 2 పరుగులు చేయగలిగారు. ఈ క్రమంలో 19.5 ఓవర్లలో స్వల్పంగా 95 పరుగులు చేసిన పపువా న్యూగినియా జట్టు ఆలౌట్ అయింది. అయితే లక్ష్య ఛేదనకు దిగిన అఫ్ఘాన్ ముందు అత తేలికగా తలవంచ లేదు. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ డకౌట్ కాగా, మరో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 7 బంతుల్లో 11 పరుగులకే వెనుదిరిగాడు. దీంతో వన్‌డౌన్ బ్యాటర్ గులాబిదిన్ నయిబ్ 39 బంతుల్లో 49 పరుగలతో నాటౌట్‌గా అద్భుతంగా రాణించి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. మిగిలిన వాళ్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ 18 బంతుల్లో 13 పరుగులు, మహ్మద్ నబీ 23 బంతుల్లో 16 పరుగులతో నాటౌట్‌గా ఆచితూచి ఆడారు. ఫలితంగా 15.1 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 101 పరుగులు చేసిన ఆఫ్గన్ జయభేరి మోగించింది.

# భారత్ జిడిపి వృద్ధి 8శాతం: సిఐఐ

**ముంబై, జూన్ 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుతుపవనాలు ఆశాజనకంగా ఉండడం వల్ల వ్యవసాయ రంగం మెరుగైన పనితీరు కనబరుస్తుందని, ప్రైవేట్ పెట్టుబడులు కూడా సానుకూలంగా ఉండడంతో 2024-25లో భారతదేశ జిడిపి వృద్ధి 8శాతంగా నమోదవుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) అధ్యక్షుడు, అలాగే ఐటిసి చైర్మన్‌గా ఉన్న సంజీవ్ పురి అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రతికూల రుతుపవనాల కారణంగా వ్యవసాయ రంగం దెబ్బతింది. కానీ ఈ సారి అంచనాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. దేశం నుంచి ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సిఐఐ అంచనా ప్రకారం, ఎఫ్‌వై24లో 1.4శాతంగా ఉన్న వ్యవసాయ రంగ ఉత్పత్తి ఎఫ్‌వై25లో 3.7 శాతానికి పెరిగే అవకాశం ఉంది. పరిశ్రమ వృద్ధి రేటు 9.3శాతం నుంచి 8.4 శాతంగా ఉంటుందని, మార్చితో ముగిసిన సంవత్సరంలో 7.9శాతంతో పోలిస్తే 9శాతంగా ఉంటుందని అంచనా వేసింది. భారతదేశ వృద్ధిలో ప్రధానంగా ప్రైవేట్ రంగ పెట్టుబడుల భాగస్వామ్యం, భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలలో ప్రభుత్వ పెట్టుబడులు, మంచి పెట్టుబడిదారీ బ్యాంకింగ్ వ్యవస్థ, వృద్ధి చెందుతున్న కేపిటల్ మార్కెట్ వంటివి భారతదేశ వృద్ధిని మరింత పైకి తీసుకెళ్తున్నాయని పూరీ అన్నారు.



రాబోయే రోజుల్లో సిమెంట్, ఉక్కు వంటి మౌలిక సదుపాయాల ఆధారిత రంగాలు, ప్రభుత్వ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల నుంచి లబ్ధి పొందుతున్న ఎలక్ట్రానిక్ ఉత్పతినత, ఫుడ్ ప్రాసెసింగ్, టెలికం వంటి రంగాలు, లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్లు ప్రైవేట్ పెట్టుబడి స్థాయిలలో మెరుగుదలని చూస్తామని తెలిపారు. పెట్టుబడి- వినియోగం జంట ఇంజిన్లు బాగా పనిచేస్తాయి. ప్రస్తుతం భారత్‌లో ఇది చక్కగా పనిచేస్తుంది. వ్యవసాయం రంగం కూడా సానుకూల వృద్ధిని చూసినట్లయితే భారత్ పెట్టుబడులకు మరింత ఆశాజనకంగా నిలుస్తుందని సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి అన్నారు. ఇదిలా ఉండగా, గతవారం భారత్ జిడిపి వృద్ధిరేటును ఆర్‌బిఐ

# సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 14:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవిత బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదించింది. పాలసీని సరెండర్ చేయడం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవడం లేదా రద్దు చేయడం, సరెండర్ చేసిన తర్వాత చెల్లించే సరెండర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనాసరెండర్ చేయవచ్చు. రెండు సంవత్సరాల పూర్తి ప్రీమీయంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుండా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కించబడిన ఎస్ఎస్వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీదారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు- భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై, ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్ఎస్వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఈ లెక్కల కోసం ఉపయోగించే వడ్డీరేటు 10సంవత్సరం జి-సెకన్‌లతో పాటు 50 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌లో ప్రస్తుత రాబడిని మించ కూడదు.




# జొమాటో గిన్నిస్ రికార్డ్..

**ముంబై, జూన్ 14:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇటీవల 'ఒకే వేదిక వద్ద అతిపెద్ద ఫస్ట్ ఎయిడ్ లెసన్' నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ 'దీపిందర్ గోయల్' తన ఎక్స్ ఖాతాలో వెల్లడిస్తూ, ఫోటోలు కూడా షేర్ చేశారు. దీపిందర్ గోయల్ ట్వీట్ మీద హాస్యనటుడు కునాల్ క్రమ్రా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జొమాటో సిఇఒ వారి డెలివరీ భాగస్వాముల సగటు ఆదాయం, వారి పని గంటల గురించి ప్రకటించగలరా? కానీ ఒక రోజులో ఎన్ని కేజీల బిర్యానీ ఆర్డర్ చేశ్శారో చెప్పగలరు. కామెంట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపైన పలువురు నెటిజర్లు తమదైన రీతిలో మిశ్రమంగా స్పందిస్తున్నారు. జొమాటో కంపెనీ ఇటీవల తన 4300 మంది డెలివరీ భాగస్వాములకు ఒకేవేదిక మీద ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించారు. జొమాటో డెలివరీ భాగస్వాములు ఇకైన ప్రథమ చికిత్స సమయంలో కూడా సహాయం చేయగలరు. భారతదేశంలోని ఈ ఎమర్జెన్సీ హీరోలకు సెల్యూట్, పెద్ద థ్యాంక్స్ అంటూ దీపిందర్ గోయల్ ట్వీట్ చేశారు. జొమాటో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లభించింది. ఇది పలువురు నెటిజర్లను ఎంతగానో ఆకర్షించింది. కొందరు దీపిందర్ గోయల్‌ను ప్రశంసించారు. ఇది అద్భుతమైన అచీవ్‌మెంట్ డెలివరీ భాగస్వాములకు హ్యాట్సాఫ్ అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.




# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 181 పాయింట్లు పెరిగి 76,992 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 66 పాయింట్లు పెరిగి 23,465 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎస్‌బిఐఎన్, ఎల్అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోల్టే-పాటిల్ డెవలపర్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ తలేలే రాజీనామా చేశారు. రాహుల్ తలేలే గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జూన్ 13న రాజీనామా చేశారని కోల్టే- పాటిల్ డెవలపర్స్ తెలియచేశారు. గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అతుల్ బోప్రానుకు బోర్డు నియమించింది. నేషనల్ హౌసింగ్ బ్యాంకు జూన్ 18న బాండ్ల ద్వారా రూ.4వేల కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోందని మనీ మార్కెట్ వర్గాలు తెలిపాయి. బాండ్ల రూ.2వేల కోట్ల బేస్ ఇష్యూ పరిమాణం, రూ.2వేల కోట్ల గ్రీన్‌షూ ఎంపికను కలిగి ఉన్నాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫైయర్స్ ఇండియా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి నోమురా, గోల్డ్‌మన్ శాచ్, హెచ్ఎస్‌బిసి, ఇతరుల నుంచి క్యూఐపి ద్వారా రూ.500 కోట్లు సేకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ప్రముఖ రేటింగ్స్, ఆర్థిక పరిశోధన సంస్థ క్రిసిల్ అభిప్రాయపడింది. వినియోగదారుల ధరల సూచి (సిఐఐ) ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2024లో 4.8శాతం నుంచి మేలో 4.75శాతానికి స్వల్పంగా తగ్గిందని రేటింగ్ సంస్థ తెలిపింది.




# ఎటిఎం లావాదేవీలు మరింత భారం

**ముంబై, జూన్ 14:** ఎటిఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. వినియోగదారులు నగదు లావాదేవీలపై త్వరలో అధిక చెల్లింపులు చేయాల్సి రావొచ్చు. దీనికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎటిఎం ఇండస్ట్రీ సెంట్రల్ బ్యాంకుతో పాటు ఎన్‌పిసిఐని సంప్రదించింది. నెలవారీ ఉచితంగా అనుమతించిన వాటిని మించి చేసే నగదు, నగదు రహిత ఏటిఎం లావాదేవీలపై ఛార్జీలు పెంచుకునేందుకు అవకాశమివ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లను సిఏటిఎంఐ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజులు పెరిగిన నేపథ్యంలోనే సాధారణ ఖర్చులకుగానూ ఛార్జీలు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరినట్లు సమాచారం. ప్రతి లావాదేవీకి ఎటిఎం విత్‌డ్రా రుసుమును గరిష్టంగా రూ.23కు పెంచాలని సిఏటిఎంఐ భావిస్తోంది. ఇది వరకు 2021లో ఇంటర్‌ఛేంజ్ ఫీజును రూ.15 నుంచి రూ.17కి పెంచారు. ఈ ఛార్జీలు గరిష్ట పరిమితిని రూ.21గా నిర్ణయించారు. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు మెట్రో నగరాల్లో ప్రతి నెల కనీసం ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తున్నాయి. ఇతర బ్యాంకు ఏటిఎంలలో మూడు లావాదేవీలు ఉచితంగా ఉన్నాయి. ఒక కస్టమర్ ఉచిత లావాదేవీల నెలవారీ పరిమితి దాటితే బ్యాంకులు రుసుమును వసూలు చేస్తాయి. ఇప్పటి వరకు పరిమితి దాటిన తర్వాత చేసే ప్రతి లావాదేవీకి బ్యాంకు అదనంగా రూ.21 ఛార్జీని వసూలు చేస్తోంది.



# అంబుజా చేతికి పెన్నా సిమెంట్స్

**ముంబై, జూన్ 14:** పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పిసిఐఎల్)ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ ప్రకటించింది. పెన్నా విలువ రూ.10,422 కోట్లుగా అంచనా వేశారు. రెండేళ్ల కిందటే అంటే సెప్టెంబర్ 2022లో సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించినప్పటి నుంచి అదానీ గ్రూప్ కంపెనీలను కొనుగోలు చేస్తోంది. పెన్నా సిమెంట్ అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన మూడో కంపెనీ. అంబుజా సిమెంట్స్ దాని ప్రస్తుత ప్రమోటర్ గ్రూప్- పి.ప్రతాప్ రెడ్డి, కుటుంబం నుంచి పిసిఐఎల్ 100 శాతం షేర్లను కొనుగోలు చేస్తుంది. పెన్నా సిమెంట్ కొనుగోలుతో అంబుజా సిమెంట్ సామర్థ్యం సంవత్సరానికి 14 మిలియన్ టన్నులు పెరగనుంది. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారం మొత్తం సామర్థ్యాన్ని 89 ఎంటిపిఎకి 2019లో పబ్లిక్‌గా వెళ్లేందుకు విఫల ప్రయత్నం చేసింది. ఇండియా రేటింగ్స్ కంపెనీకి సంబంధించిన జనవరి నోట్‌లో, పెన్నా సిమెంట్ 2023-24 ప్రథమార్థంలో రూ.11 కోట్ల ఎబిటా నష్టాన్ని నివేదించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ 10 ఎంటిపిఎ సామర్థ్యంతో పనిచేస్తోంది. ఈ కంపెనీకి కృష్ణపట్నం, జోధ్‌పూర్ ప్లాంట్లు ఉన్నాయి. అంబుజా సిమెంట్స్ కొను గోలుకు పూర్తి నిధులను అంతర్గత అక్రూవల్స్ ద్వారా సమకూరుస్తామని తెలిపింది. ఈ కొనుగోలు భారతదేశ సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ మార్కెట్ వాటాను 2శాతం నుండి 16శాతానికి పెంచనుంది. మే ఇన్వెస్టర్ ప్రజెంటేషన్‌లో 2028 నాటికి భారతీయ సిమెంట్ మార్కెట్‌లో 20శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. 2024లో అంబుజా సిమెంట్ గుజరాత్‌లోని సంఘీ ఇండస్ట్రీస్ సిమెంట్‌ను కొనుగోలు చేసింది. ఏప్రిల్ లో తమిళనాడులోని మైహోమ్ ఇండస్ట్రీస్ గ్రైండింగ్ యూనిట్‌ను కొనుగోలు చేసేందుకు అదానీ కంపెనీ అంగీకరించింది. అంబుజాసిమెంట్స్ పెన్నా సిమెంట్స్ లొకేషన్‌ను పెన్నా సిమెంట్స్ ద్వారా దక్షిణ భారతదేశం ప్రవేశించడమే కాకుండా, సముద్ర మార్గం ద్వారా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.